14-12Pg1exHMNWJQE.qxd:14-12Pg1exHMNWJQE.qxd 1/1/02 7:58 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 316 పేజీలు: 16 వెల: 6.50


నిర్మలా సీతారామన్ రోష్నీ నాడార్ కిరణ్ మజుందార్ షా
ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు 5

# 'పుష్ప' అరెస్టు.. బెయిలు


శుక్రవారం హైదరాబాద్‌లో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

## అల్లు అర్జునకు 14 రోజుల రిమాండ విధించిన నాంపల్లి కోర్టు
## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలుతో నేడు విడుదల
## రోజంతా నాటకీయ పరిణామాలతో చంచల్‌గూడ జైలువద్ద కొన్ని గంటలపాటు తీవ్ర ఉత్కంఠ
## హైకోర్టు నుంచి బెయిలు ఉత్తర్వుల కాపీ ఆలస్యం కావడంతో రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్
## అండర్ ట్రయల్‌గా పరిగణించి మంజీరా క్లాస్-1 బ్యారక్‌లో ఉంచిన అధికారులు
## సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో అర్జున్‌ను ఎ11గా పేర్కొన్న పోలీసులు

**హైదరాబాద్, (చిక్కడపల్లి. సైదాబాద్) డిసెంబరు 13, ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు సంబం ధించిన కేసులో శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా ఈ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యం గా అందడంతో చంచల్‌గూడ జైలులో రిమాండు ఖైదీగా వుండిపోయారు. అల్లు అర్జున విడుదలపై రాత్రి 11 గంటల వరకు సస్పెన్స్ కొనసాగినా చివరకు హైకోర్టు ఉత్తర్వులు ఆలస్యమవడంతో ఆయన విడుదల శనివారం ఉదయానికి వాయిదా పడింది. దీనిపై జైలు అధికారులు హోం శాఖకు సమాచారం అందించారు. మరోవైపు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలు అధికారులు అండర్ ట్రయల్ ప్రిసినర్‌గా గుర్తించి మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో విడిది ఏర్పాటు చేశారు. కాగా అల్లు అర్జున్ అరెస్టు, చిక్కడపల్లి పోలీసు స్టేషన్, గాంధీ ఆసుపత్రికి, నాంపల్లి కోర్టుకు, అనంతరం చంచల్‌గూడకు తరలించిన సందర్భంలో ఆయనను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడం తో పోలీసులు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ నెల నాలుగవ తేదీ రాత్రి సంధ్య థియేటర్‌లో పుష్ప ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేణుక అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల మధ్య పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన తరువాత సంధ్య థియేటర్ యజమాని సహా 11 మందిపై చిక్కడపల్లి పోలీసు లు కేసు నమోదు చేయడం విదితమే. ఈ కేసులో ఇప్పటి వరకు ఏడుగురు అరెస్టయ్యారు. వీరంతా జైల్లో వున్నారు. ఇక ఇదే కేసులో ఎ11గా వున్న అల్లు అర్జున్ తనపై నమోదైన కేసుతో పాటు సంధ్య థియేటర్‌పై నమోదైన కేసును కొట్టి వేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్‌లు తమ బృందంతో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లో గల అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో టీ షర్ట్, షాట్ నిక్కర్‌తో అల్లు అర్జున్ టీ తాగుతున్నారు. పోలీసులు తన ఇంటికి రావడంతో అల్లు అర్జున్ షాక్‌కు గురై ఎందుకు వచ్చారని అడిగారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసుకు >>2


శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, సిఎస్ నీరబ్ కుమార్

# 10 సూత్రాలతో స్వర్ణాంధ్రవిజన్-2047

## ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన
## సంపన్న, ఆరోగ్య, సంతోషకరమైన ఆంధ్ర ఆవిష్కరణే ఆశయం
## ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్త తయారయ్యేలా చేస్తాం
## ఆరు నెలల్లోనే ప్రణాళికను రూపొందించి అంకితం చేస్తున్నాం
## డాక్యుమెంట్ విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** సంపన్నమైన,ఆరోగ్యవంతమైన,సంతోషకరమై ఆంధ్రా ఆవిష్కరణే తమ ప్రభుత్వ కీలక ఆశయమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆ లక్ష్యంతోనే స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు రూపొందించామని స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలని, ఆర్థిక అసమానతలు తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని సీఎం చంద్రబాబు విజన్ 2047- పది సూత్రాలులో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్2047 కార్యక్రమానికి విజయవాడ నగరం వేదిక అయింది. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర 2047 -10 సూత్రాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో >>2



# మోహన్‌బాబు ముందస్తు బెయిలు పిటిషన్ డిస్మిస్

## వచ్చే గురువారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తనపై నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు తిరస్కరించింది దీనికి సంబంధించిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీనికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే గురువారానికి హైకోర్టు వాయిదా వేసింది. మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయిన విషయం తెలియడంతో పహాడిషరీఫ్ పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు జల్‌పల్లిలోని ఫాంహౌజ్‌కువెళ్లారు. అక్కడ మోహన్ బాబు కనిపించలేదు. ఆయన పెద్ద కుమారుడు విష్ణుకూడా లేకపోవడంతో >>2

# నా ముక్కుసూటితనం వల్ల రాష్ట్రానికి మంచే జరగాలి

## సిఎం చంద్రబాబు కర్తవ్యదీక్షను ఎంతమెచ్చినా సరిపోదు: డి.సిఎం పవన్


విజన్ 2047 ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న డి.సీఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏ విషయమైన నేను నిక్కచ్చిగా మాట్లాడతాను, నిజాయితీగా మాట్లాడతానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.తనకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలన్నారు.స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ వేదికగా సీఎంపై పవన్ ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం దగ్గర పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ పవన్ కొనియాడారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ నా ముక్కుసూటితనం వల్ల రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు. ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సాదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. 2047 విజన్ అంటే ఇప్పుడు హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ, 2047 నాటికి ఆ ఫలాలను అందుబాటులోకి వచ్చినప్పుడు దాని విలువ అర్థమవుతుందని పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విజన్ 2020 అని ప్రారంభించారు. అప్పట్లో మేమంతా మాదాపూర్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రైనింగ్ కోసం వెళ్లి కొండలు చూడటానికి వెళ్లేవాళ్లం. కానీ, చంద్రబాబు నాయుడు అప్పట్లోనే అక్కడ సైబర్ సిటీని చూశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2020 విజన్ అంటే అప్పట్లో కొందరు అపహాస్యం చేశారు. కానీ, ఇప్పుడు వాళ్లే అక్కడ స్థలాలు కొనుక్కొని, బిల్డింగ్స్ కట్టుకున్నారు. వాళ్లకు ఉపాధి అయిపోయిందని పవన్ అన్నారు. విజన్ 2020నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి పొగడ్తలతో ముంచెత్తారు సిఎం రూపొందించిన డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు.

# 'ఇవి'లపై 5శాతం రాయితీ

## ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను అభివృద్ధిపరిచే ఉద్దేశంతో సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని 4.0ను ప్రభుత్వం రూపొందించింది. 2024-29 సంవత్సరానికి ఈ పాలసీ అమల్లో ఉంటుంది. విద్యుత్తు వాహనాల తయారీ దారులతోపాటు కొనుగోలుదారులకూ రాయితీలను ప్రకటించింది. విద్యుత్తుతో నడిచే ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్లకు ఎక్స్‌షోరూం ధరలో 5 శాతం రాయితీ వర్తిస్తుంది. ఆర్‌వీఎస్ఎస్ ఆపరేటర్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ తీసుకుంటే ధరలో 10శాతం రాయితీ ఇస్తుంది. 2027 మార్చి వరకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు. హైబ్రిడ్ వాహనాలకు ఈ మినహాయింపు వర్తించదని పాలసీలో తెలిపింది. ఎక్స్ షోరూమ్ ధరకు కూడా పరిమితి విధించింది. ద్విచక్రవాహనానికి గరిష్ఠంగా రూ.లక్ష, త్రిచక్రవాహనానికి రూ.2 లక్షలు, సరకు రవాణా వాహనానికి రూ.5 లక్షలు, ట్రాక్టర్‌కు రూ.6 లక్షలు, విద్యుత్ బస్సుకు రూ.2 కోట్ల వరకు పరిమితిగా తీసుకుని రాయితీ వర్తింపజేస్తారు. మొదటి 5 వేల ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే వారికి ఖర్చులో 25 (గరిష్ఠంగా రూ. 3లక్షల) వరకు రాయితీ ఇస్తుంది.

**విధానపరమైన లక్ష్యాలు:** 2029 లోగా 2 లక్షల విద్యుత్ వాహనాలను రిజిస్టర్ చేయడం, 2029 నాటికి కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 2029 నాటికి 20 వేల కొత్త కార్లను తీసుకురావడం, ఆర్టీసీలో నూరు శాతం విద్యుత్ బస్సుల వినియోగం, 30 కి.మీ.లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటు, ఈమొబిలిటీ నగరాల నిర్మాణానికి రూ.500 కోట్లతో కార్పస్ నిధి, ఈమొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 100 ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు

**పరిమితులు:** ఈవీ రంగంతో అనుసంధానమై ఉన్న భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన అభిప్రాయాలపై పాలసీ విధానాలను ప్రభుత్వం రూపొందించింది. ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 5 శాతం చొప్పున మూడేళ్లపాటు గరిష్ఠంగా రూ.10కోట్లు బీసీ/ఎస్సీ/ ఎస్టీ/ మైనారిటీ/ దివ్యాంగులు/ ట్రాన్స్‌జెండర్లకు, ఎఫ్‌సీఐలో 45 శాతం. గరిష్ఠంగా రూ.7 కోట్లు లేదా ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 15 శాతం చొప్పున మూడేళ్లపాటు చెల్లింపు.. గరిష్ఠంగా రూ.10 కోట్లు. యూనిట్‌కు రూపాయి చొప్పున ఆరేళ్లపాటు విద్యుత్ రాయితీ. ఏడాదికి గరిష్ఠంగా రూ.15 లక్షలు, జీఎస్టీ పూర్తిగా తిరిగి చెల్లింపు (ఏసీఐగా చూపిన మొత్తానికి మించనప్పుడు మాత్రమే), ఆరేళ్లపాటు విద్యుత్ సుం కంలో 50 శాతం రాయితీ (ఈవీల్లో వినియోగించే బ్యాటరీ తయారీ యూనిట్లు ఏర్పాటు చేసిన వారికి మాత్రమే), పేటెంట్ హక్కులు పొందేందుకు చేసిన ఖర్చు గరిష్ఠంగా రూ.2లక్షలు, పారిశ్రామిక అవసరాలకై కొనుగోలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పూర్తిగా మినహాయింపు భూముల వినియోగ మార్పిడి ఛార్జీలు పూర్తిగా మినహాయింపు. ఉద్యోగి తరఫున యాజమాన్యం చెల్లించాల్సిన ఈపీఎఫ్ పూర్తిగా మూడేళ్లపాటు తిరిగి చెల్లింపు.. ఒక్కో సంస్థకు గరిష్ఠంగా రూ.లక్ష జీఎస్టీతో కలుపుకుని ప్రోత్సాహకాల కింద ఎంఎస్ఎంఈలకు చెల్లించే మొత్తం ఎఫ్‌సీఐలో 75 శాతానికి దాటకూడదు రవాణా రంగంలో వినూత్నమైన విధానానికి రూ. 250 కోట్ల నిధులు అందుతాయి.

**పీఎల్ఐ స్కీం కింద ప్రోత్సాహకం:** ఈ ప్రోత్సాహకం పెట్టుబడి రాయితీకి అదనంగా ఉంటుంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కింద కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులకు.. రాష్ట్రం ఎప్పటికప్పుడు నోటిఫై చేసే ఏదైనా కేంద్ర పథకం కింద వర్తిస్తుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రోత్సాహకల్లో 10శాతం రాష్ట్రం అందిస్తుంది. రాష్ట్రంలో పెట్టిన ఎఫ్‌సీఐలో గరిష్ఠంగా 5శాతానికి మించకూడదు. డీసీపీ నుంచి 5ఏళ్లపాటు ప్రోత్సాహకమొత్తం సమాన వాయిదాల్లో చెల్లింపు డీకార్బనైజ్డ్ సబ్సిడీ, నికర జీఎస్టీ పూర్తిగా మినహాయింపునిస్తుంది.

# అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఖండించారు.ఆయనపై క్రిమినల్ కేసులు బనాయించడం సరికాదన్నారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ జరిగిన ఘటనపై తన విచారాన్ని వ్యక్తం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు >>2

# పులివెందులలో 'నీటి'యుద్ధాలు


శుక్రవారం వైఎస్సార్సీ నాయకులతో మాట్లాడుతున్న ఎంపి అవినాష్ రెడ్డి

## వేములలో నామినేషన్‌ను అడ్డుకున్న టిడిపి నేతలు
## తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించిన ఎంపి అవినాష్ రెడ్డి
## అరెస్ట్ చేసి ఇంటికి తరలించిన పోలీసులు
## అన్ని మండలాలలో వైఎస్సార్సీకి నో ఛాన్స్ అంటున్న టిడిపి
## ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు13, ప్రభాతవార్త :**పులివెందుల నియోజవర్గంలో నీటి యుద్ధాలు ప్రారంభమయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలు పులివెందుల నియోజవర్గంలో ఘర్షణకు దారితీశాయి. దీనితో పులివెందుల నియోజక వర్గం అంతటా టెన్షన్ వాతావరణం నెలకొంది. వేముల తాసిల్దార్ కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వచ్చిన వైసిపి నాయకులను టిడిపి నేతలు అడ్డుకొని పన్ను చెల్లింపు పత్రాలను చించివేశారు. ఈ సంఘటనను కవరేజీ చేస్తున్న మీడియా ప్రతి నిధులను చితకబాదారు.అంతే కాకుండా వారి కెమెరాలను మొబైల్స్‌లను పగల కొట్టారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ >>2



# దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతన్నలు ఇవాళ రోడ్డెక్కారని వైకాంగ్రెస్‌పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. రైతులకు తోడుగా నిలిచిన వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అందరికీ అభినందనలన్నారు.ప్రభుత్వ రైతాంగ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేసారు.ధాన్యం కొనుగోలు,పంటలకు గిట్టుబాటు ధరల చెల్లింపుపై,పంటలబీమా వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. కలెక్టరెట్లు,ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలను అందించారు.ఈ ఆందోళన సందర్భంగా పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు గృహనిర్బంధం చేసారు.పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఆందోళనను ఉటంకిస్తూ మాజీ సీఎం జగన్ "ఎక్స్" వేదిక ప్రభుత్వంపై విమర్శలు చేసారు. ఆరునెలల కాలంలోనే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు ఇవ్వాళ్టి కార్యక్రమం అద్దంపట్టింది. దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబుగారు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నాయకులపైన, రైతులపైన హౌస్ అరెస్టులకు, బెదిరింపులకు దిగినా ఎక్కడా వెనకడుగు వేయకుండా, వారు తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయం. చంద్ర బాబు గారూ ప్రజలకు మీరు ఇస్తానన్న సూపర్ సిక్స్‌ను గుర్తుచేస్తూ అందులో భాగంగా ప్రతిఏటా పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు ఎందుకు ఇవ్వడంలేదని రైతన్నలు ప్రశ్నించడం తప్పా? ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యంచేసి,ఇక్రాప్‌ను గాలికి వదిలేసి, దళారీ వ్యవస్థను ప్రోత్సహించి, ధాన్యం కొనుగోళ్లను మధ్య వర్తులకు, మిల్లర్లకు అప్పగించడంవల్ల ఇవాళ ప్రతి బస్తాకు రూ.300, >>2

14-12pg2exHMNWJQE.qxd:14-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:57 AM Page 1





రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్‌రావు,సానా సతీష్‌లకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న రిటర్నింగ్ అధికారి

## రాజ్యసభకు ఎన్డీయే అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య, బీదా మస్తాన్‌రావు, సతీశ్ ఎంపిక

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ నుంచి సానా సతీష్,బీదా మస్తాన్‌రావులు నామినేషన్ దాఖలు చేసారు.బీజేపీ తరుపున ఆర్. కృష్ణయ్యలు నామినేషన్ దాఖలు చేసారు.వీరికి పోటీగా ఎవ్వరు నామినేషన్ వేయలేదు.ఎన్నికల ప్రక్రియను అనుసరించి నామినేషన్లకు ఉప సంహరణ ప్రక్రియ ముగియడంతో ఈ ముగ్గురిని ఎంపీలు ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,అసెంబ్లీ వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శి ప్రకటించారు.అంతే కాకుండా వారి ముగ్గురికి శుక్రవారం గెలుపు ధృవీకరణ పత్రాలు అందజేసారు.

## దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

>> 400లు నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? తమకు కనీస మద్దతు ధర ఇవ్వమని అడగడం నేరమా? దేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత పంటల బీమా పథకాన్ని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకు వస్తే, ఆ ఉచిత పంటలబీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేసి తమపై అదనపు భారం వేస్తున్నారని రైతులంతా నిలదీయడం తప్పా? ఈ అంశాలపై కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు అందించకూడదా? తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో రైతులు ఇది కూడా చేయకూడదని ఆదృష్టంలో చంద్రబాబుగారి రాక్షస మనస్తత్వానికి నిదర్శనం.ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల నిర్వహించాలని ఓవైపు డప్పాలు కొట్టుకుంటూ మరోవైపు పోలీసులను దన్నుగా పెట్టుకుని దాడులు చేస్తున్నది నిజం కాదా? అందుకే అప్రజాస్వామికంగా జరుగుతున్న ఈ నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించాలని వైయస్సార్‌సీపీ నిర్ణయం తీసుకుంది. రైతుల తరుపున ఎప్పుడూ వారికి అండగా ఉంటూ వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని జగన్ స్పష్టం చేసారు.

## గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

### మార్చి నెలాఖరు లోగా ప్రారంభం

**విజయవాడ డిసెంబరు 13 ప్రభాతవార్త ప్రతి నిధి:** గ్రామీణప్రాంతాల్లోనూ 63 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.తొలుత మేజర్ పంచాయతీల్లో వీటిని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆలోచనచేస్తోంది. 2025 మార్చి నెలాఖరులోగా వీటిని ప్రారంభించనున్నారు.ఇందుకు సంబంధించిన ప్రతి పాదనలను ఆర్థికశాఖ ఆమోదించింది. క్యాంటీన్ల ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న విషయమై ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచించింది. జనసాంద్రత ఎక్కువ గా ఉండే ప్రాంతాలతో పాటు 40 అడుగుల రోడ్డు సదుపాయం ఉన్న చోట్ల ప్రాధాన్యమివ్వాలని ఆదేశించింది.పుర,నగరపాలక సంస్థల పరిధిలో 203 క్యాంటీన్లు ఏర్పాటుచేయాలన్న లక్ష్యంలో ఇప్పటికే199ప్రారంభమయ్యాయి.మిగతావి నెలాఖరులోగా రానున్నాయి.

## అనుచిత పోస్టుల కేసు: శివశంకర్ రెడ్డికి ముందస్తు బెయిలు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వైకాపా సానుభూతిపరుడు పెనలు శివశంకరరెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. రూ.10 వేల వ్యక్తిగత బాండ్‌తో రెండు పూచీకత్తులు సమర్పించాలని, దర్యాప్తుకు సహకరించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ నెల 10నఉత్తర్వులిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సోషల్ మీడియాలో నెల్లూరు జిల్లావింజమూరుకు చెందిన పెనలు శివధశంకరరెడ్డి అనుచిత పోస్టులు పెట్టారంటూ పులి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా కంకిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయగా ముందస్తు బెయిలు కోసం శివశంకరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

## 10 సూత్రాలతో స్వర్ణాంధ్రవిజన్-2047

>> వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వాఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25వేల ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఓటీ ఉద్యోగి తయారయ్యాడన్న సీఎం, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరువు రహిత ఆంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లుగానే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నదే లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారన్నారు. స్వర్ణాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరిశ్రమలు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

>> బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను " ఎక్స్" సామాజిక వేదికలో అల్లు అర్జున్ అరెస్ట్‌పై జగన్ పోస్టు పెట్టారు.

## పిటిషన్ డిస్మిస్

>> పనివారితో మాట్లాడి వివరాలను సేకరించారు. మోహన్‌బాబు ఆయన పెద్ద కుమారుడు విష్ణుతో మాట్లాడేందుకు పోలీసులు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదని తెలిసింది. మోహన్ బాబు కోసం పహాడీషరీఫ్ పోలీసులు జల్‌పల్లి నివాసం వద్దకు కూడా వెళ్లి వాకబు చేశారని, అక్కడ కూడా సమాచారం లేదని తెలిసింది. మోహన్‌బాబు దీనిపై పహాడీషరీఫ్ పోలీసులు మీడియాతో మాట్లాడుతూ మోహన్‌బాబు ముందస్తు బెయిల్ డిస్మిస్ అయిన మాట వాస్తవమే అయినా ఆయన పరారీలో లేరని తెలిపారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను వారు ఖండించారు. మోహన్‌బాబు తమతో మాట్లాడారని తుపాకిని రెండు మూడు రోజుల్లో తమకు అప్పగిస్తానని చెప్పారని పోలీసులు వెల్లడించారు.

## గౌతమ్‌రెడ్డి నివాసంలో పోలీసుల సోదాలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత గౌతంరెడ్డి నివాసంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడకు చెందిన గండూరి ఉమామహేశ్వర శాస్త్రిపై హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టేసిన నేపథ్యంలో పోలీసులు ఆయన నివాసంలో తనిఖీలు చేశారు.హైకోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయడంతో అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో ఆయన ఇప్పటికే పరారీలో ఉన్నారు. తమ భూమిని కబ్జా చేసి భవనాన్ని నిర్మించారని గండూరి ఉమామహేశ్వర శాస్త్రి గతంలో గౌతంరెడ్డిపై కేసు పెట్టారు. కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైకాపా నేత మరికొందరితో కలిసి తనపై కిరామి హత్యకు ప్రణాళిక వేశారని ఆరోపిస్తూ విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఉమామహేశ్వర శాస్త్రి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పలుమార్లు పోలీసులు నోటీసులిచ్చి విచారణకు పిలువగా ఆయన కోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్‌ను దాఖలు చేశారు. బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523201
2nd Prize Rs.7000/- 18114
3rd Prize Rs.3500/-
11685 13087 18264 28197 28956
36387 60439 69365 77164 99989
4th Prize Rs.200/-
0253 3232 3303 3529 7510
7558 7857 8341 9565 9616
5th Prize Rs.100/-
0594 1266 1465 1836 2694
3831 3934 5878 6402 9906
6th Prize Rs.50/-
0051 1648 3963 6055 7429 8769
0147 1967 4034 6182 7572 8944
0705 2074 4378 6212 7658 9006
0826 2221 4380 6322 7714 9027
0835 2818 4469 6362 7795 9029
0902 2882 4528 6384 7871 9085
0904 2933 4777 6432 7991 9711
0915 3130 4810 6610 8051 9721
0949 3353 4940 6624 8054 9784
1053 3374 5006 6884 8104 9822
1206 3457 5211 7037 8138 9844
1401 3614 5225 7048 8226 9869
1414 3663 5375 7096 8304 9901
1421 3688 5517 7275 8309 9969
1493 3775 5643 7375 8333 9995
1584 3843 5669 7390 8454
1636 3951 5956 7413 8734

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 867989
2nd Prize Rs.7000/- 58114
3rd Prize Rs.3500/-
09649 15072 21290 29030 31323
43414 45021 48790 55730 71854
4th Prize Rs.200/-
0280 2083 2323 3575 6101
6478 6839 7379 9143 9362
5th Prize Rs.100/-
3143 3896 4365 4505 5633
6827 6834 8164 8616 9551
6th Prize Rs.50/-
0018 2050 3961 5724 6973 8450
0085 2142 4041 5748 7081 8460
0171 2182 4113 5834 7185 8735
0424 2383 4126 5853 7339 8765
0766 2425 4136 5967 7578 8778
0797 2707 4635 6058 7631 8817
0893 2849 4663 6260 7635 9169
0899 2851 4768 6266 7727 9260
0957 2964 4854 6504 7740 9342
1023 3126 4895 6530 7759 9531
1204 3131 5068 6644 7866 9622
1280 3133 5319 6718 7946 9623
1390 3153 5497 6753 8019 9634
1427 3579 5514 6761 8140 9708
1544 3664 5573 6783 8210 9714
1727 3849 5590 6854 8322
1801 3869 5641 6880 8437

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 211379
2nd Prize Rs.7000/- 91097
3rd Prize Rs.3500/-
01991 20455 23923 34330 35439
55698 64736 86783 89522 98942
4th Prize Rs.200/-
0799 1533 5207 6385 6916
7582 8759 9277 9924 9946
5th Prize Rs.100/-
0563 0697 1352 1904 2463
3325 3992 7486 9637 9751
6th Prize Rs.50/-
0045 2268 3454 4772 6390 8324
0065 2277 3618 4912 6401 8553
0090 2391 3780 4925 6446 8749
0199 2460 3795 5177 6694 8862
0548 2595 3888 5199 6975 8869
0594 2601 3904 5304 7068 8906
0849 2603 4025 5319 7184 8940
0920 2791 4095 5328 7398 9119
1072 2803 4269 5412 7502 9260
1128 2876 4284 5764 7518 9337
1223 2957 4367 5912 7521 9393
1225 3008 4402 5997 7717 9414
1487 3242 4409 6072 7722 9738
1624 3269 4421 6098 7733 9749
1872 3331 4464 6148 8222 9945
1958 3390 4583 6279 8268
2174 3410 4627 6309 8294

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 293453
2nd Prize Rs.7000/- 19653
3rd Prize Rs.3500/-
16209 21763 45019 46124 46239
66790 69878 78740 82359 88994
4th Prize Rs.200/-
1434 1936 2628 3017 3890
5256 6331 6893 8044 9615
5th Prize Rs.100/-
0031 1589 2058 2629 2674
3474 3756 4114 6606 9786
6th Prize Rs.50/-
0019 2042 3742 5007 7076 8393
0076 2289 3814 5187 7241 8396
0116 2325 3835 5224 7405 8510
0289 2507 4040 5242 7443 8684
0306 2679 4075 5295 7464 8693
0317 2841 4238 5488 7569 8855
0391 2954 4296 5507 7596 8965
0438 2968 4306 5529 7693 9031
0525 3093 4374 5568 7719 9141
0542 3095 4377 5610 7748 9550
0716 3205 4482 5829 7809 9597
0792 3334 4575 5856 7836 9708
1075 3571 4582 5988 7930 9731
1484 3601 4613 6017 8073 9768
1539 3628 4736 6413 8183 9899
1639 3641 4884 6944 8193
1714 3663 4914 7039 8333

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 817229
2nd Prize Rs.7000/- 31712
3rd Prize Rs.3500/-
06370 16689 25693 29401 36607
47869 61288 66528 94111 98693
4th Prize Rs.200/-
1318 1412 2229 3363 5201
5767 8134 8375 8921 9797
5th Prize Rs.100/-
0520 0716 1307 1377 2253
2702 2757 4066 7076 7095
6th Prize Rs.50/-
0037 2520 4561 6009 7331 8759
0562 2725 4564 6088 7468 8953
0577 2780 4619 6108 7478 9093
0827 2786 4743 6136 7591 9133
0832 2876 4788 6182 7831 9165
1282 2924 4858 6318 7853 9316
1376 3194 5048 6544 7895 9349
1432 3198 5118 6577 8038 9353
1492 3272 5165 6734 8147 9538
1601 3362 5327 6889 8230 9599
1604 3448 5403 6940 8278 9744
1765 3564 5551 6942 8323 9755
1896 3584 5568 6998 8342 9764
2050 3591 5797 7025 8363 9891
2055 3637 5893 7133 8542 9979
2482 4196 5947 7287 8647
2497 4518 5964 7298 8703

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 334337
2nd Prize Rs.7000/- 55988
3rd Prize Rs.3500/-
13000 17684 18299 22894 36031
43363 53500 56858 64237 73341
4th Prize Rs.200/-
1330 3586 3831 4365 5197
5404 6213 6414 6545 7628
5th Prize Rs.100/-
0340 3018 4215 7233 8129
8627 8683 8993 8999 9023
6th Prize Rs.50/-
0122 1978 3529 5289 6871 8522
0143 2036 3758 5326 6882 8534
0203 2231 3830 5335 6949 8572
0253 2370 3932 5341 7184 8589
0569 2402 4048 5827 7331 8878
0618 2444 4180 5861 7369 8937
0650 2659 4267 5944 7637 9130
0715 2726 4315 6145 7738 9204
1162 2758 4338 6364 8067 9226
1245 2772 4451 6381 8114 9238
1415 2823 4487 6442 8187 9286
1507 2939 4573 6463 8235 9407
1509 3007 4862 6556 8327 9586
1550 3129 4895 6565 8362 9758
1604 3311 5110 6653 8454 9892
1716 3354 5196 6740 8463
1848 3381 5264 6798 8517

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 469398
2nd Prize Rs.7000/- 65410
3rd Prize Rs.3500/-
07702 28889 35453 36536 40878
51401 80776 87140 94046 99417
4th Prize Rs.200/-
0570 0580 1427 1527 2179
2363 2464 7373 7917 8177
5th Prize Rs.100/-
0011 1581 2259 3437 3455
3654 3988 4544 7846 8613
6th Prize Rs.50/-
0015 1778 2815 4603 6780 8782
0128 1860 2838 4725 6885 8784
0218 1908 2931 4975 7099 8944
0440 1925 2952 5071 7412 9090
0589 1964 3093 5082 7708 9144
0731 2193 3110 5171 7772 9229
0779 2201 3149 5360 7828 9232
0801 2257 3197 5427 7870 9400
1125 2277 3506 5578 7950 9487
1161 2286 3541 5779 7962 9511
1232 2387 3706 5839 8086 9609
1241 2486 3821 6097 8094 9711
1437 2499 3981 6163 8262 9719
1438 2593 4298 6458 8430 9801
1492 2643 4358 6501 8480 9814
1547 2650 4415 6537 8639
1719 2769 4486 6547 8722

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 163349
2nd Prize Rs.7000/- 85892
3rd Prize Rs.3500/-
13855 51447 58410 60742 61632
66132 70381 75428 93629 98336
4th Prize Rs.200/-
0439 0865 2157 2402 2419
7040 7595 7809 8440 9597
5th Prize Rs.100/-
0599 3941 4984 7481 7803
8218 8747 8985 9274 9374
6th Prize Rs.50/-
0062 1250 2764 3726 5805 6771
0116 1418 2769 3907 6073 6878
0354 1425 2844 4053 6129 6972
0578 1476 2848 4271 6238 7044
0660 1554 2894 4327 6263 7140
0700 1617 2896 4377 6274 7258
0783 1636 2906 4461 6292 7494
0796 1691 3069 4476 6330 8174
0803 1703 3071 4569 6363 8310
0818 1853 3093 4588 6400 8377
0838 2349 3102 4646 6530 8522
0848 2399 3151 5164 6574 9368
1194 2460 3214 5489 6581 9428
1204 2493 3560 5661 6601 9843
1211 2528 3625 5677 6671 9943
1213 2577 3656 5745 6698
1215 2582 3657 5762 6739

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 922222
2nd Prize Rs.7000/- 56138
3rd Prize Rs.3500/-
02394 06625 14662 40185 41573
43156 46942 78121 86319 96079
4th Prize Rs.200/-
2106 2112 3337 4879 5979
6149 6417 6432 6857 7480
5th Prize Rs.100/-
1589 1891 2441 2581 3485
4819 5683 8060 8338 9072
6th Prize Rs.50/-
0098 2770 4171 5720 6864 8208
1032 2780 4202 5768 6897 8315
1106 2786 4209 5778 6925 8463
1196 2798 4492 5780 6934 8534
1228 2853 4560 6014 7022 8916
1409 2875 4780 6071 7115 8918
1504 2985 4890 6104 7241 8994
1531 3192 4936 6145 7273 9146
1594 3227 5058 6184 7423 9197
1772 3427 5095 6223 7650 9218
2010 3708 5214 6299 7713 9241
2031 3764 5310 6388 7862 9410
2065 3774 5325 6511 7899 9520
2195 3947 5532 6518 7966 9532
2406 4052 5610 6767 8057 9712
2675 4149 5647 6788 8085
2733 4155 5699 6838 8104

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 536523
2nd Prize Rs.7000/- 62533
3rd Prize Rs.3500/-
12610 28453 43936 54122 56418
70522 72774 88453 90560 91825
4th Prize Rs.200/-
3060 3742 4374 4526 4625
5709 6278 6755 8188 9345
5th Prize Rs.100/-
1506 2816 2875 3124 4008
4235 6573 6667 7397 9286
6th Prize Rs.50/-
0152 2154 3328 4822 7234 8801
0271 2263 3484 4936 7242 8875
0326 2266 3750 5034 7370 9043
0345 2279 3765 5069 7417 9079
0389 2281 3888 5110 7426 9324
0523 2311 3966 5208 7431 9392
0680 2317 4023 5752 7501 9442
0861 2381 4072 5759 7521 9489
0862 2382 4094 5901 7529 9593
0998 2703 4372 6081 7860 9714
1349 2853 4460 6193 7863 9720
1519 2964 4468 6631 7992 9764
1633 3030 4609 6686 8003 9911
1647 3039 4695 6719 8177 9933
1682 3097 4698 6784 8320 9946
1700 3138 4799 7092 8467
2140 3238 4820 7222 8729

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 697681
2nd Prize Rs.7000/- 86792
3rd Prize Rs.3500/-
18570 29549 31413 42128 53333
53652 64280 75214 86407 97540
4th Prize Rs.200/-
0979 1794 3478 4135 4637
4849 5468 8175 8346 9448
5th Prize Rs.100/-
1784 2616 3196 3691 5220
7495 7842 9051 9118 9854
6th Prize Rs.50/-
0034 1985 3234 4591 6578 8532
0091 1989 3320 4622 6600 8713
0106 2081 3439 4656 6673 8909
0161 2082 3623 4966 6682 8915
0166 2117 3648 5156 6919 9005
0342 2133 3694 5352 6940 9020
0472 2145 3779 5402 7201 9052
0532 2162 3804 5458 7310 9102
0687 2220 3887 5521 7500 9143
0735 2479 3909 5577 7567 9185
0774 2484 3937 5625 7590 9252
0780 2899 3952 5792 7625 9524
0864 2930 3997 5987 7848 9699
0894 3035 4058 6094 8043 9812
1363 3087 4240 6218 8286 9863
1585 3089 4385 6219 8418
1914 3217 4526 6489 8520

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 139962
2nd Prize Rs.7000/- 96913
3rd Prize Rs.3500/-
17565 17910 28843 39170 41635
52444 63195 63852 74637 85547
4th Prize Rs.200/-
1439 2243 2401 3803 4440
4528 4965 5896 9239 9349
5th Prize Rs.100/-
1564 2408 4796 5170 6392
8381 8464 8792 8839 9438
6th Prize Rs.50/-
0146 2410 3705 5602 7586 8534
0153 2476 3737 5612 7736 8585
0308 2489 3822 6007 7750 8725
0524 2493 4012 6024 7789 8795
0610 2538 4163 6046 7856 9016
0625 2616 4290 6233 7879 9024
0679 2626 4496 6384 7885 9041
1262 2702 4524 6576 7940 9104
1379 2768 4565 6769 8113 9355
1552 2859 4750 7048 8131 9409
1721 2881 4932 7071 8168 9460
1746 2989 5013 7107 8182 9493
1790 2990 5105 7152 8399 9744
1940 3020 5144 7299 8452 9760
1952 3194 5280 7362 8479 9799
2201 3400 5300 7417 8499
2323 3487 5522 7468 8511

## 'నీటి' యుద్ధాలు

>> స్టేషన్ వద్దకు వెళ్లి సంఘటన పై ఫిర్యాదు చేసిన అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెల్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి తరలించారు.అక్కడ హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌లు పహారా కాశారు.శుక్రవారం పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని గొల్లల గూడూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు ఈసీ మహేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసేందుకు వేముల తాహసిల్దార్ కార్యాలయంలో నీటి పన్ను కట్టేందుకు వెళ్లగా టీడీపీ నేతలు దౌర్జన్యంచేశారు. పన్ను కట్టేందుకు వెళ్లిన మహేశ్వర్ రెడ్డిని టీడీపీ మద్దతు దారులు అడ్డుకుని బయటకు పంపించారు. మహేశ్వర్ రెడ్డి చేతిలోని కాగితాల ను కూడా లాక్కొని చించేశారు. మీడియాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**సంఘటనల పై వైసిపి జిల్లా నాయకులు ఆరా :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో జరిగిన సంఘటనపై వైసిపి జిల్లా నాయకులు ఆరా తీశారు. కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు తదితర నాయకులతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి చేరుకుని కడప ఎంపీ అవినాష్ రెడ్డితో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. అలాగే వైసిపి రైతు ధర్నా పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలువురి వైసిపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేయడం జరిగింది. ఈ ఘటనపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. **ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన అధినేత జగన్:** నీటి సంఘాలు ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి వారు వైఎస్సార్సీని వారిని అడ్డుకొని ఘర్షణలకు పాల్పడుతుండంతో వైకాపా కార్యకర్తల సంక్షేమం కొరకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగలేదని అటువంటి ఎన్నికలను వైకాపా ప్రోత్సహించదని అందుకే ఎన్నికల నుంచి బహిష్కరిస్తున్నట్లు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఎవరు కూడా వైకాపా వారు పాల్గొన వద్దని పార్టీ అధిష్టానం సందేశం పంపించింది.



శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు డాక్యుమెంట్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

## పుష్ప అరెస్టు.. బెయిలు

>> సంబంధించి నమోదైన కేసులో అరెస్టు చేస్తున్నట్లు చెప్పి, ఇందుకు సహకరించాలని కోరారు. దీని తరువాత దస్తులు మార్చుకుని వస్తానని అల్లు అర్జున్ బెడ్ రూంకు వెళ్లగా పోలీసులు ఆయన వెంట వెళ్లడంతో ఇదేంటి మీరు ఇంట్లోకి వస్తున్నారని అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. దీని తరువాత అల్లు అర్జున్‌ను మధ్యాహ్నాం రెండు గంటల సమయంలో చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించి అరెస్టు ప్రక్రియను చేబట్టారు. అనంతరం 2.50 గంటల సమయంలో అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యుల చేత పరీక్షలు నిర్వహించి ఆ తరువాత నేరుగా మధ్యాహ్నాం 3.20 గంటల సమయంలో నాంపల్లి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అల్లు అర్జున్‌ను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై రెండు గంటలకు పైగా వాడిగా వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105, 118 (1) సెక్షన్లు అన్యాయమని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, ఇందుకు వారు సరేనని సమాచారం ఇచ్చారని అల్లు అర్జున్ తరపు న్యాయవాది తెలిపారు. అయితే దీనిని ప్రభుత్వ తరపు న్యాయవాది ఖండించారు. ప్రీమియర్ షోకు అనుమతి ఇచ్చినప్పటికీ అల్లు అర్జున్ సహా ప్రముఖులు వస్తున్న విషయమై సమాచారం ఇస్తే వారెవరూ రావద్దని పోలీసులు నిర్వాహకులను పోలీసులు ముందుగానే చెప్పారని ఆయన తెలిపారు. పోలీసుల సూచనలను నిర్వాహకులు పెడచెవిన పెట్టి ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా మరి కొందరు వచ్చారని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని, ఇందుకు నిర్వాహకులతో పాటు అల్లు అర్జున్ కూడా కారణమని పోలీసుల విచారణలో తేలిందని ఆయన వాదించారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురు అరెస్టయ్యారని ఆయన తెలిపారు. ఇరువర్గాల వాదన లు వాడి వేడిగా రెండు గంటల పాటు సాగాయి. ఓవైపు అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌తో పాటు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరుగుతుండగానే నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రెండు వారాల రిమాండు విధించింది. దీని తరువాత అల్లు అర్జున్‌ను పోలీసులు భారీ బందోబస్తు మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలులోపలికి వెళ్లిన తరువాత ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105 118 (1) సెక్షన్లు ఎంతవరకు సబబని హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. ఈ సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు పేర్కొంది. అల్లు అర్జున్ సినిమా హీరో అయినప్పటికీ ఆయనకు కూడా జీవించే హక్కు వుందని, సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనలో ఆయన పాత్ర వుందని ఎలా అంటారు...? అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా జరిగిన పలు ఘటనలకు సంబంధించిన కేసుల వివరాలను హైకోర్టు ఉదహరించింది. ఈ కేసులో ఆయన పోలీసుల విచారణకు సహకరించలేదా..? ఇంకేమైనా కారణాలు వున్నాయా.... అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో ఇదే సెక్షన్లపై అరెస్టయిన మిగతా ముగురిని కూడా విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మరణించి రేణుక విషయంలో అల్లు అర్జున్ సానుభూతి వ్యక్తం చేశారని, అటువంటి సమయంలో మొత్తం కేసును అల్లు అర్జున్‌పై మోపడం సరైంది కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రభుత్వ తరపు న్యాయవాది తన వాదనలను వినిపించగా హైకోర్టు వాటిని పట్టించుకోలేదు. అల్లు అర్జున్‌కు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. 50 వేల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని చంచల్‌గూడ జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ నాంపల్లి కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు మధ్యంతర బెయిల్‌కు సంబంధించిన ఉత్తర్వులు అందిన వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల



పోలీసులతో వెళ్లే ముందు భార్యను చుంబిస్తున్న అర్జున్

చేసేందుకు వీలుగా చంచల్‌గూడ జైలు అధికారులు ఆయనను జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలోనే కూర్చునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అయితే ఇంటికి తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు, ఫ్యాన్స్ బయట వేచిచూడసాగారు. అయితే రాత్రి పదిన్నర గంటల సమయంలో మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల కాపీ జైలు అధికారులకు అందడంతో ఆలస్యం అయిన కారణంగా అల్లు అర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయలేదు. శనివారం ఉదయం ఆయన ను విడుదల చేయనున్నట్లు జైలు అధికారులు తెలిపారు. అనంతరం అల్లు అర్జున్ కోసం జైల్లో మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో ప్రత్యేకమైన గదిని సిద్ధం చేసి అందులో వస తి కల్పించారు. ఇదే సమయంలో ఆయనకు అండర్ ట్రయల్ ప్రిసినర్ నంబర్‌ను కే టాయించారు. రాత్రి బాగా ఆలస్యం కావడంతో జైలు అధికారులు అల్లు అర్జున్‌కు మొదట టీ, స్నాక్స్ అందించారు. రాత్రి భోజనంలో చపాతి, పప్పు అందించారని సమాచారం. మరోవైపు అల్లు అర్జున్ తండ్రి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రాత్రి 10 గంటల వరకు చంచల్‌గూడ జైలు బయట ఎదురుచూసి చివరకు క్యాబ్ బుక్ చేసుకుని ఇంటికి వెళ్లిపోయారు. ఆయనతో పాటు జైలు బయట వున్న మరికొందరు సినీ ప్రముఖులు కూడా 11 గంటల సమయంలో వెనుదిరిగారు.

## మరో అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియచేసింది. డిసెంబరు 15 నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్లు ఐఎండీ అంచనా వేస్తోంది. ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందాని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు,రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు తెలియచేసింది. మంగళవారం కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 14-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.4.59
రోహిణి రా.3.54
వర్జ్యం : రా.8.32-10.00
దు.ఉ.6.37-8.09
శుభసమయం : ఉ.8.05-8.40
సా.5.40-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ఆస్తి, ధన వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** పారిశ్రామిక రంగాల వారికి సన్మానయోగం ఉంటుంది. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం :** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**సింహం:** కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉప కరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య:** ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యత నిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్న తరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించు కోగలుగుతారు. ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** స్త్రీ సంతానపట్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**మీనం:** చిరకాల కోరిక నెరవేరుతుంది. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-12Pg3exHMNWJQERP.qxd:14-12Pg3exHMNWJQERP.qxd 1/1/02 6:42 AM Page 1



## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్రపతి అవార్డు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ పంచాయతీకి రాష్ట్రపతి అవార్డు లభించింది. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులు మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకుని ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు గ్రామపెద్దలు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సర్పంచ్ కుసుమ రాజు వీరమ్మ, ఉప సర్పంచ్ నల్లాని రవి, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో ముప్పాళ్ళ గ్రామాన్ని సామాజిక న్యాయం సోషల్ సెక్యూరిటీ పంచాయతీ విభాగంలో అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే అనకాపల్లి జిల్లా న్యాయంపూడి, అనకాపల్లి జిల్లా తగరం పూడి పంచాయతీలు కూడా జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను అందుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ మాట్లాడుతూ గ్రామానికి రాష్ట్రపతి చేతుల మీదుగా వార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముప్పాళ్ళ గ్రామపంచాయతీని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 11 తారీకునే కోటి రూపాయలు పంచాయతీ అకౌంట్‌లో జమయ్యాయి. ఈ నగదుతో గ్రామ పంచాయతీకి అవసరమైన వసతులు సమకూర్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అన్నారు.

# ఆత్మస్థైర్యం.. విజయానికి చిహ్నం




## స్వర్ణాంధ్ర 2047 ఆవిష్కరణలో నున్న హైస్కూల్ విద్యార్థులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాటామంతి

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** "ఏమ్మా బాగున్నారా.. ఏం చదువుతున్నారు.. ఎక్కడ నుంచి వచ్చారు.". అంటూ విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా పది సూత్రాలు ఒక విజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తదితరులు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ విడుదలకు ముందు స్టాళ్లను సందర్శించిన వారు అక్కడ పది సూత్రాలు ఒక విజన్ స్టాల్‌లో నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి స్టాళ్లలో నున్న హైస్కూల్ పదో తరగతి విద్యార్థినులు గాజుల సంధ్య, పానకాల భవ్యశ్రీతోపాటు పటమట జీడీఈటీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జ్ఞానప్రసూనతో కొద్దిసేపు వారు మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఏం చదువుతున్నారని ప్రశ్నించగా, తాము నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సంధ్య, భవ్యశ్రీ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలపై చంద్రబాబు వారిని ఆరా తీశారు. పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నామని, పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అందుకు ప్రతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరీక్షలంటే భయం వేయడం లేదా అని ప్రశ్నించగా, ఏమాత్రం భయంలేదని విద్యార్థినులు సమాధానం ఇవ్వడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల గురించి అక్కడే ఉన్న విద్యాశాఖ ఉన్నతాధికారులను కూడా చంద్రబాబు ఆరా తీశారు. అనంతరం ఆ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమానికి వెళ్లారు. ఇదిలావుండగా, తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా చూడటంపై నున్న హైస్కూల్ విద్యార్థినులు సంధ్య, భవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల నున్న జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థుల ప్రతిభను గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ సహకారం వల్లే తాము గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించిన విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించడం భవిష్యత్‌లో తమకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు., ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు భవ్యశ్రీ వెంట పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పి.నాగేశ్వర రావు, సుబ్బారావు ఉన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం శుభవార్త

### 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వంలో నిలిచిన పోలీసు కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ చేపడుతున్నట్లు పోలీసు రిక్రూట్ మెంట్ చైర్మన్ రవి ప్రకాశ్ తెలిపారు. గతంలో కానిస్టేబుల్ రాత పరీక్షలో 95,208 మంది అభ్యర్థులు అర్హత పొందారు. అయితే, వీరంతా ఫిజికల్ టెస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం నిర్ణయంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాత పరీక్షలో అర్హత పొందిన వారికి ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు రవి ప్రకాశ్ పేర్కొన్నారు. అర్హత పొందిన అభ్యర్థుల్లో ఫిజికల్ టెస్టు కు హాజరయ్యే వారు ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత వెబ్ సైట్ నుంచి కాల్ లెటర్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. 2022లో వైసీపీ ప్రభుత్వం హయాంలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 2023 జనవరి 22న ప్రాథమిక పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 4,59,182 మంది హాజరయ్యారు. వీరిలో 95,208 మంది అర్హత సాధించారు. వీరిలో 77,876 మంది పురుషులు కాగా.. 17,322 మంది మహిళలు ఉన్నారు. వీరందరికీ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. కానీ, గతేడాది మార్చి 13 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని మొదట షెడ్యూల్ విడుదల చేసి హాల్ టికెట్లు జారీ చేశారు.

## తిరుమలలో నిండుగా జలాశయాలు

### - గోగర్భం, పాపవినాశనం డ్యామ్ గేట్లు ఎత్తివేత

**తిరుమల, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** శేషాచలంకొండల నడుమ వెలసిన సప్తగిరులపై నెలవైన ప్రధాన జలాశయాలకు జలకళ సంతరించుకుంది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు గోగర్భం, పాపవినాశనమ్, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అన్నీ జలాశయాలు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే నీటిసామర్థ్యం పూర్తిగా నిండిపోయి ప్రవహిస్తుండటంతో అత్యవసరంగా గురువారం ఉదయం గోగర్భం,పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచారు. కొన్ని లక్షలగ్యాలన్ల నీటిని దిగువప్రాంతాలకు విడుదల చేశారు. ఇప్పటికే గత వారంక్రిందట ఫెంగల్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు



పూర్తిస్థాయిలో జలాశయాలకు నీరు చేరగా మళ్ళీ మూడురోజులు కురిసిన కుండపోత వానలకు అన్నీ డ్యామ్‌లు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే ఉన్న నీరు 365రోజులకు సరిపడేలా చేరింది. తిరుమలలోని ఐదు జలాశయాలైన గోగర్భమ్‌డ్యామ్ 2,894 అడుగులు కాగా నీటి నిల్వసామర్థ్యం 2,833లక్షల గ్యాలన్లు నీరు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీరునిల్వఉంది. పొంగిపొర్లుతున్నాయి. పాపవినాశనమ్ డ్యామ్ పూర్తిస్థాయి 697మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 5,20లక్షల గ్యాలన్లు. శుక్రవారం సాయంత్రానికి నిండిపోయి పొంగిపొర్లుతోంది. ఆకాశగంగ డ్యామ్ పూర్తిస్థాయి 865మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 685లక్షల గ్యాలన్లు, కుమారధార ప్రాజెక్టు 898.15మీటర్లు పూర్తిస్థాయి లోతుకాగా నీటినిల్వసామర్థ్యం 4,258.98లక్షల గ్యాలన్లు ఇదీ కూడా పూర్తిగా నిండి పొంగిపొర్లుతోంది. పసుపుధార ప్రాజెక్టు 898.15మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 1,287.51లక్షల గ్యాలన్లు.శుక్రవారం సాయంత్రానికి 1,267.48లక్షల గ్యాలన్లు నీరు నిల్వఉంది.

## అవగాహనతో పరిశ్రమల్లో భద్రత

### -సిఐఐ సమావేశంలో పారిశ్రామికవేత్తలు

**తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రమైన వాతావరణంలో కొన్ని మెళకువలు పాటిస్తూ పరిశ్రమల్లో పనిచేస్తే భద్రత ఉంటుందని సిఐఐ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా రసాయనాల తయారీ, రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉద్యోగులు, సిబ్బంది జాగ్రత్తలతో పనిచేసుకోవాలని సూచించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కార్మికుల భద్రత, పనిచేసే విధానంపై మెళకువలను తిరుపతిలో రెండవవిడత అవగాహన సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన ఈ సమావేశంలో పుష్పిత్‌స్టీల్స్ లిమిటెడ్ అధ్యక్షుడు (ఆపరేషన్స్ )హారీష్‌చంద్ర పట్నాయక్, చెన్నైకి చెందిన ఫ్లావర్ ప్రాగ్రన్స్ కార్పొరేట్ సంస్థ ఇహెచ్‌ఎస్ మేనేజర్ ఎం.ఓంకార్ విద్యుత్ పరికరాల వినియోగం సమయంలో, అగర బత్తీలు, సువాసనలు ఫర్‌ప్యూమ్స్ తయారీ ఫ్యాక్టరీల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కృష్ణా జిల్లాలో ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని వైద్య, ఆరోగ కార్యాలయంలో జిల్లా ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు జిల్లా ఆరోగ్య సంస్థ పోస్టులకు డిసెంబర్ 16న, ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు డిసెంబర్ 17న ఆఖరు తేదీగా నిర్ణయించారు. జిల్లా వైద్య, ఆరోగ, కుటుంబ సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 27 ఉద్యోగాలకు.. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ పోస్టులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తున్నారు. మొత్తం 27 పోస్టులను భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లో 18 పోస్టులు, ఎన్‌హెచ్‌ఎం 9 పోస్టులు భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లోని 18 పోస్టుల్లో ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్॥ 4 పోస్టులు (కాంట్రాక్ట్), మహిళా నర్సింగ్ ఆర్డర్లీ 8 పోస్టులు (ఔట్ సోర్సింగ్), శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ 6 పోస్టులు (ఔట్ సోర్సింగ్) భర్తీ చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎం కింద ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ 1 పోస్టు (ఫిజిషియన్ లేకపోతే మెడికల్ ఆఫీసర్‌ను భర్తీ చేస్తారు), స్టాఫ్ నర్స్ 5 పోస్టులు, డీఈఐసీ మేనేజర్ 2 పోస్టులు, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు 1 పోస్టును భర్తీ చేస్తున్నారు. ఈ పోస్టులన్నీ కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తారు.జిల్లా ఆరోగ్య సంస్థల్లో పోస్టులకు ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్॥ రూ.32,670, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ రూ.15,000, శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ రూ.15,000 ఉంటుంది.

ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ రూ.1,10,000 (ఫిజిషియన్), రూ.61,960 (మెడికల్ ఆఫీసర్), స్టాఫ్ నర్స్ రూ.27,675, డీఈఐసీ మేనేజర్ 36,465, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు రూ.30,000 ఉంటుంది.

## రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఆయన కార్యాలయం నుంచి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో భారతదేశంలో 52.2 మంది గర్భిణీ స్త్రీలు రక్త హీనతతో బాధపడుతున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈశాతం 33.4కు తగ్గింది.కేరళలో ఈ శాతం 31.4 గా ఉందన్నారు.క్షయ వ్యాధిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 210 మంది క్షయతో బాధపడు తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 174కి తగ్గింది.కేరళలో ఈ రేటు 68కి తగ్గిందన్నారు...క్యాన్సర్ విషయంలోను పలు నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా 70,000 కంటే ఎక్కువ కొత్త క్యాన్సర్ కేసులు నమోదవు తున్నాయి.40,000 మంది మరణిస్తున్నారు. నివారణ చర్యలు ముమ్మరం చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాధుల నివారణ కోసం రూ. 45 000 విలువ చేసే టెనెక్టెప్లాస్ వంటి ప్రాణ రక్షకాలను ఉచితంగా అందుబాటులో వుంచడం వంటి నివారణ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను అభియాన్‌కు అనుసంధానించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది .డిజిటల్ ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసు కుంటున్నామన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్సార్సీ నిరసన

### అనంతపురం, పుట్టపర్తిలో భారీగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు



**అనంతపురం, డిసెంబర్ 13, (ప్రభాతవార్త బ్యూరో)** రైతు సమస్యలపై వైసిపి రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాల పిలుపుమేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనంతపురం, పుట్టపర్తిలో గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. పలు నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం చూసి నియోజకవర్గ నేతలు తబ్బిబ్బి అయిపోయారు. ధర్మవరం వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, లాంటి ఒకరు ఇద్దరు మినహా రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరు కావడం విశేషం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెట్టుబడి సాయం అందించాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారానే రైతులు పంటను కొనాలి తదితర డిమాండ్లతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతలకు అండగా వైఎస్‌ఆర్‌సీపీ నినాదంతో శుక్రవారం అనంతపురం నగరంలో భారీ నిర్వహించారు. ముందుగా జెడ్పీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మేయర్ వసీం, గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ నైబుతిరెడ్డి,ఇతర వైసీపీ నేతలు ఉమామహేశ్వర్ నాయుడు, చాకలి రంగన్న, వెన్నపూస రవీంద్రారెడ్డి, వీరాంజనేయులు, నార్పల సత్యనారాయణ రెడ్డి, కోవటం విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డిపల్లి పుల్లారెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చారు. కలెక్టరేట్ వద్ద నేతలు ప్రసంగించాక జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు , మాజీమంత్రి ఉషశ్రీ చరన్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నిర్వహించిన ర్యాలీ లో వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వరిగడ్డి, కంది చెట్లు, మిరప చెట్లు తదితర వాటిని చేతుల్లో పట్టుకొని గిట్టుబాటు ధర కలిగించాలని ఉషశ్రీ , తదితర నేతలు నినదించడం విశేషం. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రైతుల కోసం వరినాట్లను చేటపట్టి కాడెద్దులపై కలెక్టరేట్ కు వైసీపీ నేతలు వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కే.వి.ఉషాశ్రీచరణ్ , రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం సమన్వ యకర్త దీపిక ,కదిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాభాస్కర్ రెడ్డి ,రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర రాష్ట్ర దినిది సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు కొండపై కార్తీకదీపం

### - పౌర్ణమి గరుడసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ (రేపు)ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళ వాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహాద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. గరుడసేవ కూడా రద్దుచేశారు.



## మొదటిఘాట్‌లో అక్కగార్లకు కార్తీకపూజలు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో అవ్వాచారికోన ప్రాంతం లో కొలువైన అక్కగార్లకు శుక్రవారం ఉదయం కార్తీకమాస పూజలు నిర్వహించారు. కనుమరహదారిలో రోడ్డుకు ఆనుకునే ఉన్న ఏడుగురు అక్కగార్లకు టిటిడి రవాణా విభాగం ఆద్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాస సారె సమర్పించడంత, విశేష అభిషేకాలు, పూజలు చేసి అలంకరించడం ఆనవాయితీ. టిటిడి రవాణా విభాగం డ్రైవర్లు, స్థానికులు కలసి ఈ పూజలు అక్కగార్లకు ఘనంగా జరిపిస్తారు. కనుమరోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించాలని, భక్తులను కాపాడాలని వేడుకుంటారు. అక్కగార్ల అనుగ్రహం కలిగి భక్తులు ప్రశాంతంగా సాఫీగా ప్రయాణిస్తారు. ఈ వేడుకల్లో టిటిడి లా అధికారి వరప్రసాదరావు, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, ఆశాజ్యోతి,రవాణా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి : ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఎంతో మేధోమదనంతో స్వర్ణాంధ్ర డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ రూపకల్పన వెనక సీఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి ఉందన్నారు. దేశంలో విజన్ డాక్యుమెంట్‌కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని విజన్ 2020 ఫలాలు నేడు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమేసి ప్రజావేదికలు కూల్చటం కాదని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని హితవు పలికారు. విశ్వనగరంగా మారిన హైదరాబాద్ నాడు విజన్ 2020ఆలోచనల నుంచి పుట్టిందేనని పయ్యావుల గుర్తుచేశారు. అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, ఏపీని మళ్లీ నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకే ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు. ఐటీ , డ్రిప్ ఇరిగేషన్ గురించి 30 ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన ఆలోచనలు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపాయని మంత్రి పయ్యావుల ఆనందం వ్యక్తం చేశారు. రేపటి ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడు కాదు, రేపటితరం గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని చంద్రబాబు అని మంత్రి కొనియాడారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను పది సూత్రాలతో సీఎం ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర 2047 జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితం అంటూ ఉన్న విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ స్థానిక ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ , బోండా ఉమా, ఉన్నతాధికారులు సంతకాలు చేశారు.



## దొంగ నోట్ల వ్యవహారంలో ఆరుగురికి జైలుశిక్ష

### రూ.57.25 లక్షల నకిలీ నోట్లు తయారీలో దొరికిన ముద్దాయిలు

**మెళియాపుట్టి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టిలో నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం డీఎస్పీ డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలాస మండలానికి చెందిన తమ్మిరెడ్డి రవి (36), కూసిరెడ్డి దుర్వాసులు (44), మెళియాపుట్టి మండలం సంతలక్ష్మీపురం గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి ఢిల్లీరావు (39), దాసరి కుమారస్వామి (34), కరజాడ గ్రామానికి చెందిన దాసరి రవికుమార్ (28), వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన దుమ్ము దామోదరరావు (28)లు ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్నట్లు తెలియజేశారు. గురువారం సాయంత్రం తమ్మిరెడ్డి రవి పట్టుపురం గ్రామ సమీపంలో నకిలీ నోట్లు వేరే వ్యక్తికి ఇవ్వడానికి సంచరిస్తున్న సమయంలో పోలీసులు అందుకున్న సమాచారం మేరకు మెళియాపుట్టి ఎస్సై రమేష్‌బాబు సిబ్బందితో కలిసి అతనిని అదుపులోకి తీసకుని నకిలీ నోట్లును స్వాధీనం చేసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు మరికొంత మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే వీరంతా ఓ వ్యక్తి దగ్గర 5లక్షల రూపాయలు నిజమైన కరెన్సీ నోట్లుకి బదులుగా 25 లక్షలు రూపాయలు నకిలీ కరెన్సీ ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో నోట్లు తయారీ చేశారు. తమ్మిరెడ్డి రవి, కుసిరెడ్డి దుర్వాసులు గతంలో కాయిన్ బిజినెస్, బ్లాక్ కరెన్సీ పేరుతో రాజమండ్రి, విజయనగరంలో పలువురిని మోసగించారు. ఇప్పుడు తమ్మిరెడ్డి ఢిల్లీరావు, దాసరి కుమారస్వామి, దాసరి రవికుమార్, దుమ్ము ధర్మారావులతో కలిసి ముఠాగా ఏర్పడి నకిలీ 500 రూపాయల నోట్లును పెద్ద ఎత్తున తయారు చేసి చలామణి చేద్దామని పథకం వేశారు. ఆ పథకంలో భాగంగా యూట్యూబ్ వీడియోస్ చూసి నకిలీ నోట్లును తయారు చేసే విధానం నేర్చుకుని నకిలీ నోట్లును పెద్దఎత్తున తయారు చేశారు. వీటిని పెద్ద మొత్తంలో చెలమణి చేయడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేయడం జరిగింది.

200 రూపాయల నకిలీ నోట్లును కూడా తయారు చేసి చెలామణిలోకి తేవాలని వీరు పథకం వేసుకున్నారు. జిలా ్ల ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఉత్తర్వుల మేరకు టెక్కలి సబ్ డివిజనల్ డీఎస్పీ డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో సీఐ రామారావు, ఎస్సై పి.రమేష్‌బాబు,

సిబ్బంది వైకుంఠరావు, జగన్, బి.రమేష్, సఫయల్లా, బి.సూర్యనారాయణ, రమేష్‌లు ముద్దాయిలను పట్టుకోవడంలో క్రియాశీలకంగా వ్యవ హరించినందుకు గాను వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీపీ

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారుసాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా, ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారు. కాన్ఫరెన్స్‌లో నేతలు ఏం చెప్పారంటే సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిది. కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్ట్‌లు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా, దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారు. వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోంది.



# విధ్వంసం నుంచి వికాసం వైపు

## ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త :** ఆరు నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సు ముగిసిన సందర్భంగా ఆయన "ఎక్స్" వేదికగా స్పందించారు. ప్రభుత్వ పరిపాలనా లక్ష్యాలకు అనుగుణంగా నడిపే దిశలో అధికారులు మరింత పట్టుదలతో వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం పునర్నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. స్పీడ్ అప్ డూయింగ్ గవర్నర్సె పెరగాలి. మార్పు అనేది స్పష్టంగా కనపడాలి. మొదటి నుంచి హంగు ఆర్భాటాలు లేవు. రెడ్, గ్రీన్ కార్పెట్లు లేవు. ఎంత సింపుల్‌గా ఉంటే ప్రజలు అంత అభినందిస్తారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందన ఉండాలి. సమస్యల పరిష్కారమే ముఖ్యం. సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలి. ప్రజలు సమస్యలతో మీ దగ్గరకు వస్తున్నారంటే ఎక్కడో మన పరిపాలనలో లోపాలు ఉన్నాయి. నాన్ ఫైనాన్షియల్ సమస్యల్ని పరిష్కారం అవ్వాలి. ఒక వేళ పరిష్కారం కాకపోతే ఎందుకు అవ్వలేదో రికార్డులో పెట్టాలి. నిజమైన అర్హులకు ఫైనాన్షియల్ సమస్యలు పరిష్కారం అవ్వాలి. అన్ని కార్యక్రమాలకు నిధులు అవసరం లేదు...సంకల్పం ముఖ్యం ప్రభుత్వంలో ఇంకా గుక్క తిప్పుకోలేని ఇబ్బందులు ఉన్నాయి. కాని మనకు ఆత్మస్థైర్యం ఉంది. సూపర్ సిక్స్ లో కొన్ని అమలు చేశాం. ఇంకా కొన్ని అమలు చేయాల్సి ఉంది. విధుల్లో వినూత్నంగా ఆలోచన చెయ్యాలి...ఇన్నోవేషన్ కనిపించాలి. అన్న క్యాంటీన్, పెన్షన్లు, దీపం, డీఎస్సీలు అమలు చేశాం. పనులు చేయడం ఒక ఎత్తు అయితే దానిని ప్రజల్లోకి తీసుకోవాలి. మీ దగ్గరకు ఎవరు వచ్చినా కలిసిలే రిసెప్షన్ సెంటర్ పెట్టాలి. మనం ప్రజా సేవకులమే గాని పెత్తందారులు కాదు. ప్రతి నెల మొదటి తారీఖుకున ప్రజల సేవలో కార్యక్రమం పెట్టాం. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. 25 పాలసీలు ఇప్పటికే ఇచ్చాం. అవసరమైతే మరో 5 పాలసీలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. వాట్సప్ గవర్నెన్స్ పటిష్టంగా అమలు చేద్దాం. సాంకేతికతను ఉపయోగించుకొని మెరుగైన ఆలోచనలు చేయాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. తప్పు చేసిన వాళ్ల మళ్లీ తప్పు చేయాలంటే భయపడేలా చేసి రెవిన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించాలి. లా అండ్ ఆర్డర్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎవ్వరిని వదిలి పెట్టకూడదు. మద్యం, శాండ్ పాలసీలో చాలా స్పష్టత ఇచ్చాం. గంజాయిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వైద్య రంగంలో రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నాం. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎట్టిపరిస్థితుల్లో చెక్ పెట్టాలి. స్మగ్లర్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా ప్రక్షాళన జరగాలి. అగ్రికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు ఏ ఒక్క సమస్య రానివ్వకుండా చూడాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్నింటిని పూర్తి చేస్తాం. వంశధార పోలవరానికి కనెక్టవిటీ ఇస్తే గేమ్ చేంజర్ అవుతుంది. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకువెళతామని తెలిపారన్నారు.

# నాకు అలాంటి మిత్రుడు ఉండటం సంతోషం : సీఎం చంద్రబాబు

## - పవన్ మాటలను జీవితంలో మర్చిపోలేను..



**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త :** .:డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను జీవితంలో ఎన్నటికి మరిచిపోలేనన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. అటువంటి మిత్రుడు తనకు ఉండటం అత్యంత సంతోషం కలిగించే విషయం అన్నారు. విజయవాడలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించిన సందర్భంలో ఆయన పవన్ గురించి ప్రత్యేకంగా ప్రసంశించారు. నాకేం వస్తుంది అని కాకుండా రాష్ట్రానికి ఏం మేలు జరుగుతుంది అని ఆలోచించి పవన్‌కళ్యాణ్ నాకు మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా సహకరించారు. ఇలాంటి ఒక మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషదాయకం. నేను చాలా ఎన్నికలు చూశాను కాని...2024 ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. 1978 నుండి నేను ప్రత్యక్షంగా ఎన్నికల్లో భాగస్వామినయ్యాను. అనేక ఎన్నికల్లో పోటీ చేశాను. కాని 2024లో 93 శాతం సక్సెస్ రేటుతో, 57 శాతం ఓట్లు పడిన ఏకైక ఎన్నికలు నా జీవితంలో మొదటిసారి చూసాను. ప్రజల్లో ఆనాడు ఉన్న వాస్తవ పరిస్థితులను పవన్ కళ్యాణ్ అప్పుడే గమనించి ఒక మాటన్నారు. ఆ మాట నేనెప్పుడూ కూడ మర్చిపోలేను. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఓట్లు చీలడానికి వీల్లేదు. కలిసి ఉంటే బలముంటుంది. కలిసి పనిచేద్దాం అని స్పష్టమైన వైఖరి ప్రదర్శించి, ఆ మేరకు కలిసి నడిచిన వ్యక్తి పవన్ కళ్యాణ్. 2014 లోనూ, 2024 లోనూ చూశాను. రాజకీయాల్లో నాకు ఎంతో అనుభవం ఉంది. నాలుగోసారి ముఖ్యమంత్రిని. చేస్తున్నాను, అయినప్పటికి గత ప్రభుత్వ హయాంలో ఎందుకంత విధ్వంసం జరిగిందో నాకు అర్థం కాలేదు. అన్ని ఇబ్బందులు ఎదుర్కొని, ఒక్కొక్క అడుగు వేస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన వెంటనే...విజన్ 2047 డాక్యుమెంట్నుఉ తీసుకువచ్చి తెలుగుజాతిని భారతదేశానికి అంకితం చేశామంటే అది మా అకుంఠిత దీక్షకు నిదర్శనం. ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా తయారవుతోంది. 2047లో మనం 100 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జరుపుకుంటుంది. అప్పటికల్లా మన దేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వికసిత భారత్-2047 కార్యాచరణను ప్రధాని మోడీ రూపొందించారు. ఆ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే మనం ఈ రోజు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట తీసుకువచ్చాం. మోడీ, మనందరి ఆలోచన భారత్ ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా ఉండాలి.

# కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైఎస్సార్సీనేతలపై చర్యలు తీసుకోవాలి

## - మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** పెన్షన్ మంజూరు చేయాలని, ఉదో య్గ, ఉపాధి అవకాశం కల్పించాలని, వైద్య సాయం అందించాలని, కబ్జాదారుల నుండి తమ భూములను కాపాడాలంటూ విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 51వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వేధింపులతో తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైసిపి నాయకులపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నానికి చెందిన ఎం.ఓబులమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. వైసీపీ నాయకుడు ఈదరపల్లి రామ్మోహన్ వేదింపుల కారణంగా తన కుమారుడు మేకల గౌతమ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిందితుడిపై బుక్కపట న్ం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాం, అయితే కేసు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో కుటుంబ సభ్యులను అంతమొందిస్తామంటూ రామ్మోహన్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పోలీసుల దృష్టికి తీస్కెళ్ళగా...నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.5లక్షల వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం గోపాలపురానికి చెందిన ఓర్సు జగదీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సోకిన తన తండ్రికి వైద్యఖరు చ్ంలకోసం ఉన్న భూమిని విక్రయించి ఆయనను బతికించుకున్నామని, ఏ ఆధారంల లేని తనకు తిరువూరు మండలం చౌటుపల్లికి చెందిన కొంగల ప్రసాద్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించడంతో అప్పుచేసి రూ.5లక్షల చెల్లించానని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు పరిధిలోని జగనన్నకాలనీకి బైపాస్ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణంతో పాటు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కాలనీవాసులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. కాలనీకి సరైన రహదారి లేక ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారని, సకాలంలో వైద్యం కూడా అందక ఇటీవల ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సరఫరాతో పాటు కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి కాలనీలో తగిన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రైతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

## విధానమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగడంలేదని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు విధిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందుపరచాలని, ఈ సర్టిఫికెట్లను వైసీపీ అభ్యర్థులకు ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన అన్నారు . ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నాయని బొత్స ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలను కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తున్ననందు వలన ఈ ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నామని బొత్స వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అయినప్పటికీ రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. రైతులకు ఇప్పటివరకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని, రైతులకు ఎటువంటి భరోసా కూడా ఇవ్వలేకపోయిందని ఆయన అన్నారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బొత్స విమర్శించారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు తక్కువ ధరకుకు కొంటున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించమని, ఈ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించేదని, కూటమి ప్రభుత్వం మాత్రం క్రాప్ ఇన్సూరెన్స్ రైతులే భరించుకోవాలని చెప్పటం శోచనీయమని బొత్స అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. రైతు సమస్యలపై శుక్రవారం తమ పార్టీ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యాయని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని బొత్స డిమాండ్ చేశారు. ఖిఅవంతికిఖి ఏ అవసరం ఉందో పార్టీ మారారు!మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీ మారిన అంశాన్ని విలేకరులు ఈ సందర్భంగా ప్రస్తావించగా ఆయన తన అవసరాల కోసం పార్టీ మారి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు.

వైసిపి పార్టీలో కార్యకర్తలకు స్వేచ్ఛ లేదని అవంతి చేసిన వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ మూడు రోజుల కిందట వరకు పార్టీలో ఉన్న స్వేచ్ఛ, పార్టీ మారగానే స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించటం సరికాదని బొత్స సత్యనారాయణ హితవు పలికారు. అల్లు అర్జున్ అరెస్టు తొందరపాటు చ!్యఅల్లు అర్జున్ అరెస్టుపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఆయన అరెస్టుపై తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు చర్యలు తీసుకుందని, ఈ విషయంలో ప్రభుత్వం పెద్దలు సంయమనం పాటించాల్సిందని అన్నారు. ఏదైనాప్పటికీ అల్లు అర్జున్ అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నామని బొత్స పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ధర్మ శ్రీ పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు వినోద్‌కుమార్ మృతి

**గుడ్లూరు, (నెల్లూరు)డిసెంబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని చేవూరు గ్రామంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి నిర్లక్ష్యం కారణంగా తమ భర్త మృతి చెందారని మృతుని భార్య మౌనిక ఆరోపించారు. వివరాలు ప్రకారం రామాయపట్నం పోర్టు అనుసంధానంగా పరిశ్రమల అభివృద్ధి కోసం చేవూరు రైతుల వద్ద నుండి భూములు ప్రభుత్వం 3 సంవత్సరాల నుండి సేకరించింది. ఇందులో భాగంగా చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ కుమార్(35) తన భూమిని 5.47 సెంట్లు



ప్రభుత్వానికి ఇవ్వడానికి ఒప్పుకున్నారు. 2.22 సెంట్లు భూమికి నష్టపరిహారం చెల్లించారు. ఈ పక్రియ జరిగేటప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చారు. దీనిలో చేవూరు గ్రామంలోని లోకల్ నాయకుల వ్యతిరేకత వలన నక్కల వినోద్ కుమార్ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా కప్పుకున్నారు. దీంతో అప్పుడు ప్రజాప్రతినిధులు తమ భూములుకి సంబంధించిన నష్టపరిహారం ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి మీ ఒత్తిడి తేవడంతో ఆమె వినోద్ కుమార్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని వినోద్ కుమార్ వాట్సప్ ప్రగూపుల్లో తన చావుకి జాయింట్ కలెక్టర్ పద్మావతి కారణమని వాట్సప్ గ్రూపుల్లో గత 15 రోజుల నుండి వైరల్ అవుతూనే ఉంది. అయితే ఏ అధికారి గానీ, ఏ ప్రజా ప్రతినిధులు కాని ఈ విషయంపై పట్టించుకోలేదు. దీంతో వినోద్ కుమార్ మనస్థాపానికి గురై తన పరిస్థితి ఇంతేనేమోనని శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని మృతి చెందారు. ఇతనికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేవూరు వినోద్ కుమార్ గృహానికి చేరుకుని వినోద్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. పరిశ్రమల కోసం భూములు ఇస్తే పరిహారం ఇవ్వలేదంటూ మనస్థాపంతో మృతి చెందిన నక్కల వినోద్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వినోద్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుమార్తె లాస్య, కుమారుడు మోహన్ కృష్ణలను ఎన్టీఆర్ స్కూల్లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. అధికారులు తప్పిదం ఉంటే చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు లోకేష్ దృష్టికి తెలియజేశామని అంతే కాకుండా పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక ఉత్సవాలు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి. గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది.

# శ్రీకాళహస్తిలో శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలను నిర్వహించారు. ఆలయ ఇఓ వి ఆదేశాలతో ఎఇఓ లోకేష్‌రెడ్డి హాజరు కాగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి ప్రసాద్ పూజలు నిర్వహించారు. ప్రతిఏటా ఆలయంలో కృత్తిక నక్షత్రం సందర్భంగా జ్వాలా తోరణం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శుక్రవారం ఆలయంలో ఉదయం నుంచి నిరంతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో శాస్త్రోక్తంగా, స్థానిక సంప్రదాయ ఆచారాల మేరకు అమ్మవారి గర్భగుడి ఎదురుగా బాల దీపాలు నిర్వహించారు. హోమాలు జరిపి ఆలయంలో ఊరేగింపు జరిపి దీపాలను అమ్మవారి ఆలయంలో భద్రపరచారు. ఆ దీపాలతో రాత్రి ఆలయంలో జ్వాలా తోరణాన్ని వెలిగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే జ్వాలాతోరణానికి సంబందించిన పూజలు శుక్రవారం ఉదయం ఆలయంలోని నంది మండపం ఎదురుగా నిర్వహించారు. ఓ వైపు అధికారులు, అభిషేక గురుకుల్ వరదా గురుకుల్, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ సారథ్యంలో పూజలు నిర్వహించారు. తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని సంప్రదాయాలు ఆచారాలు అమలు చేస్తుంటారు. శివయ్యను జ్వాలాతోరణంగా ఏర్పాటు చేసి అగ్గితో ఆరాధించే ఒక సంప్రదాయం ఉంది.

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేద్ర అటవి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. నేంద్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీ సులకు సమాచారం అందించారు. దీంతో పోలీ సు అధికారులు సిఆర్ పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు. కూబింగ్ ఆపరే షన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావో యిస్టులు తారస పడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ప్రాంతంలో



అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సొమద కల్ములపై బాసగూడ పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. సొమదా కల్ముపై ఆవుపల్లి పోలీసుస్టేషన్‌లో శాశ్వత వారెంట్ పెండింగ్‌లో ఉండగా అతనిపై లక్ష రివా ర్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్‌వాడీ కార్య కర్త హత్య ఘటనలో ప్రవేయం ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతర ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు 12 బోర్ సింగిల్ షాట్‌గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్‌లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# వలస కార్మికుల ఆస్తిపై కేటుగాళ్ల కన్ను

## చనిపోయినట్టు నకిలీ ధ్రువపత్రం సృష్టి

## దర్జాగా ఫోర్జరీ డాక్యుమెంట్లు

## హైదరాబాద్ ముఠాను అరెస్టుచేసి రిమాండుకు తరలించిన పోలీసులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబరు 13 :** వలస కార్మికుల ఆస్తిపై కన్నేసిన ఆ కేటుగాళ్లు ఎలాగైనా దానిని స్వాధీనం చేసుకోవాలనుకున్నారు. ఆన్‌లైన్‌లో రికార్డులు చూసి ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారిపని సులువుగా జరిగిపోతుందని భావించారు. ఇంకేముంది పథకం ప్రకారం తమ ప్లాన్‌ను అమలుచేసి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నంలో సఫలీకృతమయ్యారు. ఇందుకు బ్రతికున్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ ధృవపత్రం తయారు చేశారు. అంతేకాదు వారసత్వపు ధృవపత్రాన్ని తయారుచేసి దర్జాగా రిజిష్టరు చేసుకున్నారు. ఏళ్ళ తరువాత అసలు యజమానికి విషయం తెలిసి పోలీసులను ఆశ్రయించడంతో నిందితులు కటకటాల పాలైన సంఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం షాద్‌నగర్ పట్టణ సి.ఐ విజయ్ కుమార్ ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి అనే మహిళ తన భర్త, కుమారునితో కలసి ఫ్యాక్టరీలలో పనిచేస్తూ పట్టణంలోని ఆర్.టి.సి కాలనీలో నివాసం ఉంటుంది. కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్ముతో 2013 సంవత్సరంలో ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనంలో గల బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్‌లో 133 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. అయితే ఆన్‌లైన్‌లో రికార్డులు తనిఖీ చేసిన కాళీకమాన్, చార్మినార్ ప్రాంతానికి చెందిన నిరుధ గోపాల్ ఎలాగైనా ఆ ఆస్తిని కాజేయాలనుకున్నాడు. వెంటనే కిరణ్ తివారి మరణించినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేయించాడు. అంతే కాకుండా కిరణ్ తివారి అనే మహిళకు వారసులు లేరని వారసత్వపు హక్కు తన భర్త దీపక్ కుమార్ తివారి చెందుతాయని లీగల్ హేర్ సర్టిఫికెట్‌ను సంపాదించాడు. ఇక ప్లాట్‌కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని మీసేవలో ధరఖాస్తు చేసిన రశీదును చూపిస్తూ 2021లో అశోక్ అలియాస్ టిల్లు అనేవ్యక్తిని దీపక్ కుమార్ తివారిగా చూపిస్తూ అతను అమ్మినట్లుగా నిరుధ గోపాల్ తన పేరు పై ప్లాట్‌ను సేల్‌డీడ్ చేసు కున్నారు. ఆ తరువాత 2022లో నిరుధ గోపాల్ తన అనుచరుడైన చార్మి నార్ ప్రాంతానికి చెందిన దర్గా గోపేశ్వర్ పేరుపై మరోసారి ప్లాటు రిజిష్టరు చేశాడు.

కుటుంబ అవసరాల నిమిత్తం ప్లాటు అమ్మకం చేయాలని బావించిన బాధితురాలు కిరణ్ తివారి విషయాన్ని ఆలస్యంగా తెలుకుని 2023 సెప్టెంబర్ నెలలో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. ఈ నెల 5వ తేదిన నిరుధ గోపాల్‌ను అరెస్టు చేయడం జరిగిందని, అతడు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన గోపేశ్వర్‌ను గురువారం అరెస్టు చేయగా టిల్లు ఆచూకీ లభించలేదన్నారు.

14-12Pg5.qxdo-pp:14-12Pg5.qxd 1/1/02 7:12 AM Page 1



# 18వేల మంది భారతీయులకు డిపోర్టేషన్ ముప్పు?

## అక్రమ వలసదారుల జాబితా రూపొందిస్తున్న అధికారులు



**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై చర్యలుచేపడతానని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే అధికారిక ఆదేశాలు ఇచ్చేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా అటువంటి వారి జాబితారూపొందించే పనిలో నిమగ్నం అయ్యారు. ఈక్రమంలో 18 వేల మంది ప్రవాస భారతీయులు అమెరికా డీపోర్టేషన్ ముప్పు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారికి సంబంధించి యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇటీవల గణాంకాలు విడుదల చేసింది. మొత్తంగా 14.45 లక్షలమంది ఈజాబితాలో ఉండగా 2,61,651 మందితో హోండురాస్ మొదటిస్థానంలో ఉంది. గ్వాటెమాలా నుంచి రెండున్నరలక్షలమంది మెక్సికో, ఎల్ సాల్వెడార్‌దేశాలకు చెందినవారు మరింత ఎక్కువ ఉన్నారు. ఈ జాబితాలో 17,940 మంది భారతీయులు కూడా ఉన్నట్లు ఇఐసి నివేదికలో వెల్లడించింది. సుమారు 37 వేలమంది చైనీయులు కూడా ఈ ముప్పుతో ఉన్నారు. అమెరికాలో లక్షలాదిమంది భారతీయులు అనధికారికంగా ఉంటున్నట్లు అంచనా. సరైన పత్రాలు లేని వీరంతా చట్టబద్ధతకోసం ప్రయత్నిస్తున్నారు. ఐసియినుంచి క్లియరెన్స్ వచ్చేందుకు ఏళ్ల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో గత మూడేళ్లలో అక్రమ మార్గాల్లో అగ్రరాజ్యంలో అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తూ వేలమంది భారతీయులు పట్టుబడటం ఆందోళనకర విషయం. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమవుతున్న ట్రంప్ బాధ్యతలుచేపట్టిన వెంటనే భారీ స్థాయిలో డిపోర్టేషన్ ఆపరేషన్‌చేపడతానని స్పష్టంచేస్తున్నారు.

ఈక్రమంలో భారత్‌వైపు నుంచి సహకారం అందడంలేదని అమెరికా అధి కారులు చెపుతున్నారు. ఈప్రక్రియను పరిష్కరించేందుకు భారత్, అమెరికా రెండూ కూడా దౌత్యపరంగా కృషిచేస్తున్నాయి. చట్టబద్ధంగా వలసవచ్చేవారికి మార్గం సులువుచేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాకు అక్రమంగా వసల వచ్చిన తల్లితండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టిపెరిగారని వారిలో అనేకమంది గొప్ప ఉద్యోగాలు వృత్తుల్లో ఉన్నారని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. వారి సమస్యను పట్టించుకుంటానని ట్రంప్ చెప్పడం భారతీయులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది.



## రాజ్యాంగం అంటే సంఘ్ రూల్‌బుక్ కాదు..

### పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని దేశప్రజలకు దిశానిర్దేశంచేసే పవిత్ర గ్రంథం అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటులో జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లపై విమర్శలుచేసారు. రాజ్యాంగం అంటే సంఘ్‌బుక్ కాదన్నారు. బిజెపి నిరంతరం గతం గురించే మాట్లాడుతుందని, దేశప్రగతికోసం ఇపుడేంచేస్తున్నారో మాట్లాడాలని దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమా, నెహ్రూపేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాలనుంచి తొలగించగలరేమోకానీ స్వాతంత్ర్య పోరాటంలో జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరని ప్రియాంక గాంధీ అన్నారు. 2017లో జరిగిన ఉన్నవ్ అత్యాచార ఘటనను ఆమెప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆదాని వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపి పరోక్షంగా విమర్శలు చేసారు. ఒక్కరిని కాపాడటంకోసం 142 కోట్లమంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని, సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల తరపున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేసి విపక్షనేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రపంచంలోని మరే దేశంలోను లేనివిధంగా మన స్వాతంత్ర్య పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందని సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడామని మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్యగళం అని దానినుంచి ఉద్భవించిందే రాజ్యాంగమని ఇది కేవలం డాక్యుమెంట్‌కాదని, అంబేడ్కర్; మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్లపాటు తమ జీవితాలను అంకితంచేసి దీన్ని రూపొందించారని అన్నారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు.

ఇది దేశ ప్రజలను కాపాడే సురక్షా కవచంలా ఉందని అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందన్నారు. గడచిన పదేళ్లలో ఈరక్షణ కవచాన్ని బలహీనపరిచిందని, లేటరల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చరనయలతో రిజర్వేషన్లను బలహీనపరిచేందుకు కేంద్రం యత్నిస్తోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉరంటే రాజానయంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించిందని, అది జరక్కపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గిందన్నారు. ఇది సంవిధాన్, సంఘ్ రూల్‌బుక్ కాదని కాంగ్రెస్ ఎంపి దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు.



మహిళా డాక్టర్‌పై హత్యాచార కేసు..

## ఆర్జీకర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్

**కోల్‌కతా, డిసెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆగస్టు 9న నైట్‌డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సిబిఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీసు అధికారి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందుకు కోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు వారి తరుపు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో సిబిఐ విచారణను మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బెయిల్ లభించినప్పటికీ ఆయన జైలులో ఉండనున్నారు.

## ఉక్రెయిన్‌పై భారీ వైమానిక డ్రోన్లతో రష్యా దాడి



**కీవ్, డిసెంబరు 13:** ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై రష్యా విరుచుకుపడింది. తాజాగా డజన్లకొద్దీ క్రూయిజ్ క్షిపణలు, వైమానిక డ్రోన్లతో కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తోంది. శీతాకాలం కావడంతో ఉక్రెయిన్ వాసులను చలికి బలి చేయడానికే ఇక్కడి పవం గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. 'ఉక్రెయిన్‌పై శత్రువులు బీభత్సాన్ని కొనసాగిస్తున్నారు' అని ఆ దేశ ఇంధన మంత్రి హెర్మన్ హాలుష్చెంకో పేర్కొన్నారు. అర్ధరాత్రి దేశంలో పశ్చిమ ప్రాంతాలపై రష్యా వాయు ప్రయోగ బాలిస్టిక్ కింజాల్ క్షిపణులను కూడా ఉపయోగించిందని తెలిపారు. కాగా ఇటీవల వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన సంగతి తెలిసిందే. 800 కెవిబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువు ఉన్న బాంబులతో దాడులు చేసినట్లు తెలిపారు.

ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లను ప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉందని రష్యా నుంచి పారిపోయిన ఓ సైనికుడు వెల్లడించాడు.

## టైమ్స్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా 'ట్రంప్'



**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను టైమ్ మ్యాగజైన్‌పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2024లో వార్తల్లో వ్యక్తిగా ఆయన నిలిచారని ఆ పత్రికి వివరించింది. 2016లో ఒకసారి ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. ఆ తర్వాత 2019 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన జోబైడెన్; ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌లకు ఆగౌరవం లభించింది. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్ స్విఫ్ట్ అందుకున్నారు. ముందురోజు న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో ఓపెనింగ్ బెల్‌ను ట్రంప్‌మోగించారు. ఉదయం 9.30 గంటలకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యకలాపాలు ప్రారంభించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు స్వీకరిం చనున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రమాణ స్వీకారనిధికి భారీగా విరాళాలు అందుతు న్నాయి. తాజాగా ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్‌ల యాజమాన్య కంపెనీ మెటా ఈ నిధికి ఎనిమిది కోట్లు విరాళంగా అందించనున్నట్లు వెల్లడించింది.

## రాజ్యాంగ నిర్మాణ కృషిని ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు

### రాజ్యాంగంపై చర్చను ప్రారంభిస్తూ రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంటులో జరుగుతున్న ప్రత్యేక చర్చను కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌షింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మంత్రి వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్రపోషించిన కొందరి పాత్ర విస్మరణకు గురయిందని, స్వాతంత్ర్య ఉద్యమ పోరాటస్ఫూర్తినుంచి ఈ రాజ్యాంగం ఉద్భవించిందని మంత్రి వెల్లడించారు. అపుడు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఏర్పాటయిన కమిటీలో భాగం కాక పోయినా ఈప్రక్రియలో కీలకపాత్ర పోషించారంటూ మదన్‌మోహన్ మాలవీయ, లాలాలజ్‌పాత్‌రాయ్, భగత్‌సింగ్; వీర్ సావర్కర్ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నించిందని కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు చేసారు. ఈ ప్రకటనతో దిగువసభలో తీవ్ర గం దరగోళం ఏర్పడింది. మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. శనివారం వరకూ కొనసాగే ఈచర్చకు ముగింపుగా ప్రధానిమోడీ లోక్‌సభలో వివరణ ఇస్తారు.

## ఢిల్లీలో మరో నాలుగు స్కూళ్లకు బాంబు బెదరింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. పశ్చిమవిహార్ లోని ఢిల్లీ పబ్లిక్‌స్కూలు, కేంబ్రిడ్జ్ పాఠశాల సహా పలు విద్యాసంస్థలకు శుక్రవారం తెల్లవారుజామున బెదరింపు ఈమెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే ఢిల్లీపోలీసులకు ఫిర్యాదులు చేసింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈమెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. మెయిల్ ఐపి అడ్రస్ ఎక్కడిదనే కోణంలోదర్యాప్తుచేస్తున్నారు. ఢిల్లీలో పాఠశాలలకు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండోసారి. నాలుగురోజుల క్రితమే 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డార్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరిం చారు. అయితే అది నకిలీదని తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది ఆరంభంనుంచి ఢిల్లీఇతరప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబరులో రోహిణి ప్రాంంలోని ఒక సిఆర్‌పిఎఫ్ స్కూలు బయట బాంబుపేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

## గగన్‌యాన్ కోసం మరో కీలక ఘట్టం

### సాలిడ్ మోటార్ సెగ్మెంట్ రూపకల్పన

### శ్రీహరికోటలో వేగంగా మానవ రహిత గగన్‌యాన్ ఏర్పాట్లు



అనుసంధాన భవనానికి గగన్‌యాన్ సాలిడ్ మోటారును తరలించిన దృశ్యం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 13 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ పనుల్లో మరింత వేగం పెంచింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గగన్‌యాన్ కోసం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తాజాగా గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం రూపొందిస్తున్న భారీ రాకెట్ ప్రయాణానికి సంబంధించి మొదటి సాలిడ్ మోటారును లాంచ్ కాంప్లెక్స్‌కు తరలించారు. గతంలో ఎల్‌విఎం3గా నిర్మాణం జరుపుకున్న మన మార్క్3 రాకెట్లను గగన్‌యాన్ కోసం హెచ్‌ఎల్‌విఎం3 జి1గా రూపొందిస్తున్నారు. హెచ్ అంటే హ్యూమన్ జి1లో గగన్‌యాన్1 చేర్చి ఈ రాకెట్‌ను చకచకా రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా జనవరిలోనే మనుషులు లేకుండా గగన్‌యాన్‌ను ప్రయోగించడానికి శ్రీహరికోటలో రాకెట్ నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ రాకెట్‌కు మొదటి దశ అనుబంధంగా ఉండే సాలిడ్ మోటార్ సెగ్మెంట్‌ను హెచ్‌ఎంపిసి ప్రొడక్షన్ ప్లాంట్ నుంచి ఎఫ్‌ఇఎబి అనుసంధాన భవనానికి తరలించినట్లు ఇస్రో శుక్రవారం ప్రకటించింది. శ్రీహరికోటలోని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ సెగ్మెంట్‌ను అనుసంధాన భవనానికి వెళ్లేందుకు అధికారికంగా ప్రారంభించారు.



## లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగంపై రాహుల్ ప్రశంస

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** వయనాడ్ ఎంపిగా గెలిచి లోక్‌సభలో తొలిసారి అడుగుపెట్టారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. దీనిపై ఆమె సోదరుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక స్పీచ్ బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారని అన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేకచర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అధికార బిజెపి, ఆరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నించిందని, కానీ లోక్‌సభ ఫలితాలతో ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని మండిపడ్డారు.

## ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు

### ఫోర్బ్స్ జాబితాలో వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన వంద మంది మహిళల జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు చేరారు. కేంద్ర ఆర్థికమంత్రి బిజెపి సీనియర్ నాయకురాలు నిర్మలా సీతారామన్ ఈజాబితాలో 28వ స్థానంలో నిలిచారు. వాణిజ్యం, వినోదరంగం, రాజకీయాలు, విధాన రూపకల్పన, భూరి విరాళాలపరంగా వీరిని ఎంపికచేసింది. ఈ ముగ్గురు మహిళలు వారివారి రంగాల్లో అనితర సాధ్యమైన సేవలందించినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఇక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పరంగా కీలకమైన పోర్టుఫోలియోలను చేపట్టారు. నాలుగు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న భారత్‌కు ఆర్థికమంత్రిగా ఆమె మళ్లీ సారథ్యం వహిస్తున్నారు. జపాన్, జర్మనీలను కూడా దాటేసేవిధంగా జిడిపిని తీర్చిదిద్దే కృషిలో ఆమె కీలకంగా పనిచేసారు. 2027నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ ఉంటుందని ఫోర్బ్స్ అంచనా వేసింది. మహిళా సాధికారతపరంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, రుణపరపతి, ఆర్థిక అక్షరాస్యతను మహిళల్లో పెంపొందించే దిశగా ఆమె కృషిచేసింది. రాజకీయాల్లోకి రాకముందు సీతారామన్ యుకె, బిబిసి ప్రపంచ సేవల విభాగంలోను, బ్రిటన్‌లోని వ్యవసాయ ఇంజనీర్ల సంఘంలో కూడా సేవలందించారు. జాతీయ మహిళా కమిషన్‌కు సభ్యురాలిగా కూడా పనిచేసారు. ఇక ఫోర్బ్స్ జాబితాలో 81వ స్థానంలో రోష్ని నాడార్ మల్హోత్ర నిలిచారు. ఆమె ప్రస్తుతం హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఐటి సేవల సంస్థకు హెచ్‌సిఎల్ కార్పొరేషన్‌కు సిఇఓగా వ్యవహరిస్తున్నారు. 12బిలియన్ డాలర్ల సంస్థను ఆమె తండ్రి శివ్‌నాడార్ స్థాపించారు. కార్పొరేట్ లక్ష్యాలతోపాటు మల్హోత్రా శివనాడార్ ఫౌండేషన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. హ్యాబిటాట్స్ ట్రస్ట్ స్థాపించారు. జర్నలిజంలో కూడా ఆమెకు ప్రవేశం ఉంది. కెల్లాగ్‌స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ డిగ్రీ తీసుకున్నారు. ఇక కిరణ్ మజుందార్ షా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. బయోటెక్నాలజీ రంగంలో ఆమె తనదైన ముద్ర వేసుకున్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలుగాను, బయో ఫార్మాస్యూటికల్ కంపెనీని 1978లో స్థాపించారు. అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించారు. ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ ఉత్పత్తి సంస్థగా ఎదిగిన బయోకాన్ మలేసియాలో కూడా ఉత్పత్తి కేంద్రాలున్నాయి. భారత్‌లో అత్యంత విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆమె భర్త జాన్‌షా గ్లాస్గో యూనివర్సిటీకి 7.5 మిలియన్ డాలర్లను విరాళం ఇచ్చారు. కరోనా వైరస్‌కు యాంటీబాడీ థెరఫీలపైనా కృషి జరుగుతోంది.

## దక్షిణ మధ్య రైల్వేకు రెండు ప్రతిభా పురస్కారాలు

### రైల్వే 69వ వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 13,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 69వ జాతీయస్థాయి వారోత్సవ వేడుకలను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన విభాగాలను గుర్తించి,ఎంపికైన విభాగాలకు ఈ నెల 21న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు.

**జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపికైన రైల్వేజోన్ విభాగాలు :** ఆరోగ్య సంరక్షణ సమగ్ర పురస్కారాన్ని సదరన్,నార్త్ వె స్టన్ రైల్వే కైవసం చేసుకోగా సెక్యూరిటీ పురస్కారాన్ని సదరన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను దక్షిణ మధ్య రైల్వే,పశ్చిమ,సదరన్ రైల్వే జోన్‌లు సంయుక్తంగా,రోలింగ్ స్టాక్ షీల్డ్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే,విద్యుత్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను సెంట్రల్,తూరు ్ప కోస్తా రైల్వే జోన్‌లు సంయుక్తంగా, సిగ్నల్,టెలికాం షీల్డ్‌ను నార్ధన్,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా, స్టోర్స్,ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ షీల్డ్‌లను సెంట్రల్ రైల్వేలు,అకౌంట్స్,ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను వెస్ట్ సెంట్రల్ రైల్వే,కమర్షియల్ షీల్డ్‌ను ఈస్టన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలు విభాగం షీల్డ్‌ను సెంట్రల్,దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్‌లు సంయుక్తంగాను, పర్సనల్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను పశ్చిమ మధ్య రైల్వే,ఉత్తమ ఉత్పత్తి పురస్కారాన్ని ఆర్‌సిఎఫ్, సిఎల్‌డబ్ల్యూలు సంయుక్తంగా,పర్యావరణ,పరిశు భ్రత పరిరక్షణ షీల్డ్‌ను సెంట్రల్ రైల్వే, ఉత్తమ వర్క్‌షాప్ షీల్డ్‌ను సదరన్ రైల్వేలోని గోల్డెన్ రాక్ వర్క్‌షాప్,ఉత్తమ రన్నింగ్ రూమ్ పురస్కారాన్ని నార్త్ సెంట్రల్ రైల్వేలోని అలహాబాద్ రన్నింగ్ రూమ్‌కు,విక్రయ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను ఈస్టన్ రైల్వే,భద్రతాకు సంబంధించి లెవెల్ క్రాసింగ్,ఆర్‌ఓబి,ఆర్‌యుబి షీల్డ్‌ను పశ్చిమ రైల్వే,భద్రతా షీల్డ్‌ను ఈశాన్య రైల్వే, గోవింద్ వల్లభ్ పంత్ పురస్కారాన్ని ఈశాన్య ,సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా రైల్ మదత్ పురస్కారాన్ని ఈశాన్య రైల్వే,ఎన్‌ఎఫ్‌ఆర్ పురస్కారాన్ని పశ్చిమ రైల్వే జోన్‌లు దక్కించుకున్నాయి. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాలను ఈ నెల 21న న్యూఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆయా రైల్వే జనరల్ మేనేజర్‌లకు, ఆయా విభాగాల సంబంధిత ప్రిన్సిపల్ ప్రధానాధికారులకు ప్రధానం చేస్తారు.

## టేస్ట్ అట్లాస్ వంటకాల్లో బట్టర్ చికెన్‌కు 12వ ర్యాంక్, హైదరాబాద్ బిర్యానీకి 31వ స్థానం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచ వ్యాప్తంగా టేస్ట్ అట్లాస్ అనే ఆహార రుచులు సర్వేచేసే సంస్థ ఎంపికచేసిన టాప్ 100 వంటకాల జాబితాలో భారత్ వంటకానికి 12వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా నోరూరించే హైదరాబాద్ బిర్యానీ ఈ జాబితాలో 31వ ర్యాంకును మాత్రమే సాధించింది. ప్రపంచంలో అత్యధిక కశాతం ఎక్కువగా బట్టర్ చికెన్ ఇష్టపడతారు. టేస్ట్ అట్లాస్ అనే ట్రావల్‌గైడ్;ఫుడ్ టేస్టింగ్ సంస్థ 2024-25కుగాను టాప్ 100 వంటకాలను విడుదలచేసింది. ప్రపంచంలోని వంద వంటకాల్లో కొన్ని భారతీయ రుచులు కూడా ఈసారి చేరాయి. ముర్గ్ మఖాని 29వ ర్యాంకులోను, హైదరాబాద్ బిర్యాని 31వ ర్యాంకులోను, చికెన్ 65, కీమా వంటివి 97వ స్థానం, వందవ స్థానంలో నిలిచాయి. భారత్ వంటకాన్ని 12వ స్థానంలో ఉంచినా టేస్ట్ అట్లాస్ విభిన్న భారతీయ రుచులను కూడా ప్రస్తావించింది. అమృత్‌సంకుల్చా , బట్టర్ గార్లిక్ నాన్, ముర్గ్ మఖని, హైదరాబాద్ బిర్యానిలను ప్రత్యేకించి ప్రస్తావించింది. కొలంబియా డిష్ లెచోనాకు ఫస్ట్‌ర్యాంకు లభించింది. వందివామాంసంతోపాటు పచ్చబీన్స్, ఆకుపచ్చ ఆనియన్లు, మసాలాలు వేసి ఇటుకలు అమర్చిన పొయ్యిలో ఈ వంటకం చేస్తారు. కొన్ని గంటలపాటుచేసే ఈ వంటకానికి మొదటిస్థానం వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.202 to 206/2024-25 తేది: 12.12.2024
(R&B) డివిజన్‌లో రూ.8.62 లక్షల మొత్తానికి 5 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 17.12.2024 మ.3.00గం. నుండి 20.12.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, అనకాపల్లి.
DIPR.NO. 14873/CL/ADVT/1/1/2022-23 తేది: 13.12.2024

## ఆరిలోవలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని తెలిపారు. సుమారు 58 లక్షల వ్యయంతో పెదగదిలి, సాలిపేట కొండవాల ప్రాంతంలో రిటర్నింగ్ వాల్ కు, అదేవిధంగా ధోబి ఖానా వద్ద సామాజిక భవనానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువక సన్యాసి రావు, ఒమ్మి పోలరావు, గాడి సత్యం, బూత్ కన్వీనర్ దువ్వి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో ఎమ్మెల్యే వెలగపూడి పర్యటన :

**జగదాంబ, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

ఈరోజు ఉదయం 7 గంటల నుండి బైరెడ్డి పోతన్న రెడ్డిగారి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబుగారు మరియు ప్రభుత్వ అధికారులు 20 వ వార్డు లో కాగితాల వారి వీధి, మునసబు వారి వీధి లాసెన్సు బే కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి వార్డు లో గల సమస్యలను గురించి తెలుసుకుని అధికారుల ద్వారా కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మరడ సీతన్న, కంబాపు శివారెడ్డి, బైరెడ్డి గోవింద రెడ్డి, జ్యోతి, వాసు, మురళి, మూర్తి, అఖిల్, నరేంద్ర, శ్రీను, రంగ మరియు కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన ప్రియుల కోసం స్కోడా

**విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

వ్యక్తి హుందాతనం మరింత పెంపొందించేందుకు స్కోడా సిద్ధమయింది. కైలాక్ 6 స్పీడ్ మాన్యువల్ ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్లతో నాలుగు వేరెంట్లలో ఏడు రంగులు తో ఇప్పుడు వాహన ప్రజల వద్దకు వచ్చింది. వీరు బుకింగ్ కూడా ప్రారంభించారు జనవరి 7 నుండి వాహనాలు అందించమన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ కైలాక్ భారతదేశంలో కొత్త యుగాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు . 2024 వరకు 33.333 మంది ఉన్నారని చెప్పారు.

## పొట్నూరు గ్రామ కాలనీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలి.





**పద్మనాభం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

మండలంలో పొట్నూరు గ్రామ కాలనీల నిర్మాణాలపై జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలని డ్వామా పి.డి.ఆర్. పూర్ణిమాదేవి గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం మండలంలో పలు గ్రామాలలో సుమారు 14 కోట్ల రూపాయలతో జరిగిన ఉపాది హామీ పనులపై ఇటీవల గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం తనిఖీ నిర్వహించారు. దీనిపై మండల కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం ఎండిఒ విజయకుమార్, ఎస్.అసర్.పి.రాజేందర్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఆర్.పి.మాట్లాడుతూ గ్రామంలో తొమ్మిది మంది ఇల్లులు కట్టకుండా వేరే ఇల్లులను చూపించిడంతో అధికారులు బిల్లులు చేసారని ఆయన వివరించారు. అలాగే గోకులం షెడ్లు నిదులతో ఇల్లులు నిర్మించుకున్నారని ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో ఉపాది పనులపైన, కాలనీల నిర్మాణాలపైన జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలని గ్రామ పెద్దలు మజ్జి శ్రీనివాసరావు, నారాయణమూర్తి కోరారు. దీంతో పి.డి.పూర్ణిమదేవి స్పందించి దర్యాప్తునకు ఆదేశించారు. అలాగే కూలీలకు పనికి తగ్గ వేతనం వచ్చేలా చూడాలని ఆమె కోరారు.ప్రతి ఒక్కరికి వంద రోజులు పనికల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.వి.ఒ.సి.హెచ్.నిర్మాలాదేవి,ఎ.పి.డి.ఆంజనేయులు, డి.ఆర్.పి.లు, సర్పంచులు పాల్గొన్నారు.

## అయినాడ గ్రామంలో శ్మశానానికి స్ధలంను కేటాయించిన తహాశీల్దారు ఆనందరావు





**పద్మనాభం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

మండలలో అయినాడ గ్రామంలో ఎట్టకేలకు శ్మశానాకి అవసరమైన స్ధలంను మండల తహాశీల్దారు కె.ఆనందరావు కేటాయించారు. శుక్రవారం గ్రామ సచివాలయంలో రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల నుండి 27 ధరఖాస్తలను స్వీకరించారని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలు కోరిన మేరకు గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్ధలంను పరిశీలించి కేటాయించారు. అనంతరం సిబ్బందితో పాటు ఆయన పంటపొలాలలో ఉన్న రైతుల వద్దకు వెళ్లి భూసమస్యలను తెలుసుకున్నారు. అక్కడే రైతులకు అవసరమైన ధృవపత్రాలను అందజేసారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కౌన్సిల్‌లో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్న

### -జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

**గాజువాక, డిసెంబర్, 13, ప్రభాతవార్త**




జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సచివాలయం సిబ్బంది మధ్య వివాదం రాజుకుంది. గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన కౌన్సిల్ మీటింగులో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి సచివాలయం వ్యవస్థ పై మాట్లాడారు. అవసరాన్ని మించి సచివాలయాలు ఏర్పాటు చేశారని, ఒక్కరు చేసే పని ఏడుగురు సిబ్బంది నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని అనవసరంగా జీతాలు ఇచ్చి డబ్బులు వృధా అవుతున్నాయని, సచివాలయం సిబ్బంది ఖాళీగా ఉండకుండా ప్రభుత్వమే వారికి పని కల్పించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు పై సచివాలయం సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి క్షమాపణ చెప్పాలని,ఒక్కరోజు సచివాలయంలో కూర్చోవాలని సవాలు చేశారు. సవాల్ స్వీకరించిన కాకి గోవిందరెడ్డి శుక్రవారం షీలానగర్ సచివాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చున్నారు. సచివాలయం సిబ్బంది ఇచ్చిన సవాలను తాను స్వీకరిస్తూ ఈరోజు ఈ సచివాలయంలో ఉన్నానని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 11 మంది సచివాలయాలకు వచ్చారని, వారు కూడా చిన్న చిన్న కారణాలతో వచ్చారని అన్నారు. సచివాలయం సిబ్బందికి నేను వ్యతిరేకం కానని, సచివాలయం సిబ్బందికి పని కల్పించాలని కౌన్సిల్ లో సూచించానని అన్నారు. దీనిని తప్పు గా సచివాలయం సిబ్బంది అభిప్రాయం పడడం దురదృష్టం కరం అని కాకి గోవిందరెడ్డి అన్నారు.

## నగరంలో భారీ నిర్మాణం.. పచ్చదనానికి తూట్లు.

నిర్మాణాలు జరుపుతున్నారు, నిర్మాణాలు కి అనుకూలంగా 60 అడుగులు రోడ్డు నిర్మించుకుంటున్నారు, రోడ్డు నిర్మాణానికి అడ్డు అదుపు లేకుండా గ్రీన్ బెల్ట్ కు సంబంధించి చెట్లు కొట్టేసి సర్వీస్ రోడ్ వరకు అడ్డంగా ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్నారు, కూటమి ప్రభుత్వ పెద్దలకు సంబంధించి కటౌట్లు పెట్టి మరీ నిర్మాణాలు జరుగుతున్నాయి ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు కాసులకు కక్కుర్తి పడి కళ్ళు మూసుకున్న జీవీఎంసీ అధికారులు మామూలు మత్తులో అటువైపు కూడా కన్నెత్తి చూడటం లేదు నిర్మాణదారులకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు ఇదే విషయమై చాలా ఫిర్యాదులు అధికారులు అందిన పట్టించుకోవడం లేదు

## జమిలి ఎన్నికలపై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### భీమిలి ఎమ్మెల్యే గంటా

**మధురవాడ, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

జమిలి ఎన్నికలకు అనుకూలంగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పక్షంగా స్వాగతిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ శిల్పారామంలో చేనేత మేళాను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటులో చట్టం చెయ్యడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమన్నారు. ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట ఎన్నికల నిర్వహణ వల్ల పరిపాలన నెమ్మదిస్తుందని, ఒక దేశం – ఒక ఎన్నిక విధానం వల్ల ఆ ఇబ్బందిని అధిగమించవచ్చని చెప్పారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇప్పటికే నివేదిక అందించిందని, పార్లమెంట్ లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

**పాలన బాగుంది కాబట్టి బాగుందని చెప్పుంటారు: అవంతి వ్యాఖ్యలపై గంటా**

వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు కూటమి పనితీరు బాగుందని వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించగా, పాలన బాగుంది కాబట్టి బాగుందని చెప్పి ఉంటారన్నారు. వైసీపీకి అధికారం కోల్పోయినందున అవంతి రాజీనామా చేసి ఉండవచ్చన్నారు. అవంతి ఏ పార్టీలోకి చేరుతారనే విషయమై మాట్లాడుతూ, "ఆయన ఆప్షన్స్ ఆయనకు ఉంటాయి కదా" అని వ్యాఖ్యానించారు.

## దుబాయ్‌లో పెట్టుబడులు, వ్యాపార అవకాశాలపై వివరణాత్మక ప్రదర్శన

**విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

ఇండస్ట్రీ-స్టూడెంట్ కనెక్ట్‌లో భాగంగా, ఆంధ్రా యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (డీసీఎంఎస్)తో కలిసి ఏపీ ఛాంబర్స్ ఈరోజు పీటర్ ఎఫ్ డ్రక్కర్ స్మార్ట్ సెమినార్ హాల్‌లో ఇండెక్స్ ఎమిరేట్స్ గ్రూప్, దుబాయ్ సీఎండీ శ్రీ గణేష్ రాయపూడితో ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. , శ్రీ గణేష్ రాయపూడి దుబాయ్‌లో పెట్టుబడులు మరియు వ్యాపార అవకాశాలపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. అతను UAE-భారత్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (CEPA), పన్ను విధానం, చట్టపరమైన మరియు నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ యొక్క అవలోకనాన్ని అందించాడు మరియు దుబాయ్‌లో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), 3D ప్రింటింగ్, టూరిజం మరియు హాస్పిటాలిటీ అగ్ర రంగాల గురించి మాట్లాడారు. విశాఖపట్నం జోన్ వైస్ చైర్మన్ శ్రీ పి.శోభన్ ప్రకాష్ స్వాగతోపన్యాసం చేస్తూ 'విశిష్ట' ఆలోచనలతో ముందుకు సాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అనేక వ్యాపార అవకాశాలున్నాయన్నారు. శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, మాజీ అధ్యక్షుడు, ఏపీ ఛాంబర్స్ మరియు ప్రొఫెసర్ బి మోహన్ వెంకట రామ్, కోఆర్డినేటర్, DCMS-ఇండస్ట్రీ కనెక్ట్ & గౌరవ ప్రొఫెసర్, AU, EC సభ్యులు ఏపీ ఛాంబర్స్ శ్రీ KRB ప్రకాష్ Dr.K.కుమార్ రాజా మరియు వాణిజ్య విభాగం నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులు మొక్కుబడి తంతు కానివ్వద్దు

### అధికారులకు ఎమ్మెల్యే గంటా ఆదేశం

**విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను మొక్కుబడి తంతు కానివ్వద్దని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి రెవిన్యూ అధికారులందరూ అందుబాటులో ఉండే ఈ సదస్సులను ప్రజలు



వినియోగించుకుని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కాపులుప్పాడలో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రస్తావించే ప్రతీ సమస్యకూ 45 రోజుల్లో పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని, ఎలాంటి సర్వీస్ చార్జీలను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆత్మ గౌరవానికి ప్రతీకగా చూసుకునే భూమిపై పెత్తనం చేయడానికి వైసీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల మీద, సర్వే రాళ్ల మీద జగన్మోహన్ రెడ్డి చిత్రాన్ని ముద్రించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైందని తెలిపారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చి ఉంటే భూములపై సమస్త అధికారాలు ప్రభుత్వం నామినేట్ చేసే అధికారి చేతుల్లోకి వెళ్లిపోయి ఉండేవని పేర్కొన్నారు. వైసీపీ హయంలో ఎన్నడూ లేనంత భూ దోపిడీ జరిగిందని, అప్పట్లో అన్యాయానికి గురైన వారికి ఈ సదస్సుల్లో తగిన న్యాయం జరుగుతుందన్నారు. సదస్సుల్లో రెవిన్యూ సహా దేవాదాయ, అటవీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, వక్ఫ్ బోర్డు తదితర శాఖలకు సంబంధించిన అధికారులు కూడా అందుబాటులో ఉంటారని వివరించారు. ఈనెల 18 న భీమిలి నియోజకవర్గంలో జరిగే రెవిన్యూ సదస్సులో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టడానికి ప్రభుత్వం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తోందని వెల్లడించారు.

**చంద్రబాబుకు 95 ఏళ్ల వృద్ధురాలి ఆశీర్వాదం**

భూ సమస్యలపై ప్రజల వద్దకే అధికారులు వచ్చేలా చేసిన రెవిన్యూ సదస్సుల పట్ల 95 ఏళ్ల మహిళ హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఎంతో నిబద్ధత చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె ఆశీర్వదించారు. సదస్సు ప్రారంభంలో ఎమ్మెల్యే గంటా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుకు మా నాయకులు మిమ్మల్ని తీసుకువచ్చారా లేదా మీ అంతట మీరు వచ్చారా అని ప్రశ్నించారు. అసలు ఇక్కడకు ఎందుకు వచ్చారో మీకు తెలుసా అని అడగగా, అధికారుల ఉదయ భాస్కరిణి దేవీ అనే 95 ఏళ్ల మహిళ లేచి రెవిన్యూ సదస్సులు ఎందుకు నిర్వహిస్తున్నారో చెప్పారు. కాపులుప్పాడలో ప్రాంతంలో తన భూముల సమస్య చెప్పి పరిష్కరించాలని కోరారు. సదస్సుకు హాజరైన అనేకమంది భూ సమస్యలు ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ సంగీత్ మాధుర్, ఎమ్మార్వో రామారావు, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, కూటమి నాయకులు పాసి నరసింగరావు, త్రినాధ్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నాం!

(మొదటి పేజీ నుంచి)

తక్కువ ధరకుకు కొంటున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించమని, ఈ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించేదని, కూటమి ప్రభుత్వం మాత్రం క్రాప్ ఇన్సూరెన్స్ రైతులే భరించుకోవాలని చెప్పటం శోచనీయమని బొత్స అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. రైతు సమస్యలపై శుక్రవారం తమ పార్టీ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యాయని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని బొత్స డిమాండ్ చేశారు.

**'అవంతికి' ఏ అవసరం ఉందో పార్టీ మారారు!**

మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీ మారిన అంశాన్ని విలేకరులు ఈ సందర్భంగా ప్రస్తావించగా ఆయన తన అవసరాల కోసం పార్టీ మారి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు. వైసిపి పార్టీలో కార్యకర్తలకు స్వేచ్ఛ లేదని అవంతి చేసిన వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ మూడు రోజుల కిందట వరకు పార్టీలో ఉన్న స్వేచ్ఛ, పార్టీ మారగానే స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించటం సరికాదని బొత్స సత్యనారాయణ హితవు పలికారు.

**అల్లు అర్జున్ అరెస్టు తొందరపాటు చర్య!**

అల్లు అర్జున్ అరెస్టుపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఆయన అరెస్టుపై తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు చర్యలు తీసుకుందని, ఈ విషయంలో ప్రభుత్వం పెద్దలు సంయమనం పాటించాల్సిందని అన్నారు. ఏదైనాప్పటికీ అల్లు అర్జున్ అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నామని బొత్స పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ధర్మ శ్రీ పాల్గొన్నారు

## రైతు కంట కన్నీరు.. ప్రభుత్వంకి మంచిది కాదు

(మొదటి పేజీ నుంచి)

అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పట్టణంలో మోటార్ సైకిళ్ళు పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గత వైసీపీ పాలన రైతులకు స్వర్ణయుగమని, నేడు రైతులను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి సరైన మద్దతు ధర చెల్లించి ఆదుకున్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది తప్ప గిట్టుబాటు ధర చెల్లించలేదని, మొలకెత్తిన ధాన్యాలను తీసుకోవడం లేదని అన్నారు. వైసీపీ హయాంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉన్నామని ఇపుడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు గమనించి అన్ని జిల్లాలలో నిరశన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని జగన్ పిలుపు మేరకు కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు 13500 రూపాయలను వైసీపీ ప్రభుత్వం అందించిందని, తాము అధికారంలోకి వస్తే 20 వేల రూపాయలు ఇస్తామని మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ సాయం అందక రైతులు మళ్ళీ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు సమస్యలను పరిష్కరించకుంటే క్షేత్రస్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ జాహ్నవి కి వినతిపత్రం అందజేశారు.

## విద్యుత్ పొదుపు గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరణ

(మొదటి పేజీ నుంచి)

ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత పై పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతుల ప్రధానం చేయబడుతుందని పర్యవేక్షక ఇంజనీరు జి శ్యాంబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , బి సింహాచలం నాయుడు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకెసి కోలనీ గాంధీజీ వీధి పట్టణ ఆరోగ్య కేంద్రాలు సందర్శన

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు



**మధురవాడ, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పిజగదీశ్వరరావు ఏకె సి కోలనీ గాందీజీ వీధి పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఫ్రైడే డ్రూ డే కార్యక్రమంలో పాల్గొని చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలతో వారి ఇంటి వద్ద డమెస్టిక్ బ్రీడిరగ్ ఏరియాలు లేకుండా చూసుకోవాలని నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని5 వీటి వలన దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని తెలియజేశారు. మిగతా వైద్య ఆరోగ్యక్షేత్ర సిబ్బంది అందరూ కూడా తమ తమ ప్రాంతాలో ఫ్రై డే డే పాటించాలని ఆదేశిస్తూ తమన సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కలుగజేశారు. తదుపరి ఇహెచ్ఆర్ ఇ ఔషవి ఎన్‌సిడి 3.0 సర్వే రిపోర్టు ను సమీక్షించి వైద్యాధికారి వారిని ఆరోగ్య సిబ్బంది హాజరు పరిశీలించి ముఖ హాజరు విధిగా వేయాలని సమయపాలన పాటించాలని తెలియజేశారు. ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో జిల్లా మలేరియా సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ఎన్నిక

**విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త**

ఈరోజు అనగా 13 డిసెంబర్ 2024 తేదీ ఉత్తరాంధ్ర హేచరీస్ ( రొయ్య పిల్లల ఉత్పత్తిదారుల )సర్వసభ్య సమావేశం విశాఖపట్నం నందు గల ఫిలిం నగర్ క్లబ్ నందు జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం ఒక మూడు సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది.ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా శ్రీ పి ఎన్ వి ప్రసాద్ గారు ( మహాలక్ష్మి హే చరీస్ అధినేత ), వైస్ ప్రెసిడెంట్ గా శ్రీకళ్యాణ్ చక్రవర్తి గారు ( రమా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత ), సెక్రటరీగా శ్రీచిన్నం శ్రీనివాసరావు గారు ఏ సారథి గారు, ( దీపక్ నెక్స్ట్ జెన్ హేచరీస్ ). జాయింట్ సెక్రటరీగా శ్రీ డాక్టర్ పి ఎన్ వి నాగేశ్వరరావు ( బ్లూ లైఫ్ మెరైన్ టెక్నాలజీస్ ), ట్రెజరర్ గా శ్రీ గోగుల రామారావు గారు(పవన్ హేచరీస్ ) లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం ప్రస్తుత చైర్మన్ అయినటువంటి శ్రీ దాసరి శ్రీనివాస్ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో ప్రస్తుతం యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల గురించి, రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి నివారణ మార్గాల కోసం చర్చించడం జరిగింది.



## ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ఎన్నిక

వివరాలు 6లో..



రెవిన్యూ సదస్సులు

## మొక్కుబడి తంతు కానివ్వద్దు

అధికారులకు ఎమ్మెల్యే గంటా ఆదేశం

వివరాలు 6లో..

# నగరంలో భారీ నిర్మాణం..

## పచ్చదనానికి తూట్లు.

వివరాలు 6లో..



విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

బిర్లా జంక్షన్ సమీపంలో ఏఎన్ఎస్ మెగా మాల్ నిర్మాణం జరుగుతుంది ఇందులో షాపింగ్ గేమింగ్ ఎంటర్టైన్మెంట్ మల్టీప్లెక్స్ ఫంక్షన్ హాల్ రెస్టారెంట్ రెస్టారెంట్ మొదలుకొని ఏర్పాటు చేయుచున్నారు అయితే ఈ మాల్ నిర్మాణదారులు పచ్చదనానికి తూట్లు పొడిచి అడ్డదిడ్డంగా

- మిగతా 6 లో..

# విష్ణు కుమార్ రాజు లేఖపై స్పందించిన జీవీఎంసీ

## ఏఎస్ఎన్ మెగా మాల్ గ్రీన్ బెల్ట్ అక్రమణను కొట్టేసిన జీవీఎంసీ



మాధవదార, డిసెంబర్, 13, ప్రభాతవార్త

విశాఖలో బిర్లా జంక్షన్ హైవే వద్ద గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న ఏఎస్ఎన్ మెగా మాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఇచ్చిన లేఖపై జీవీఎంసీ కమిషనర్ స్పందించారు.ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆ ప్రాంతాన్ని సందర్శించారు.గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని ఆక్రమించి గత ప్రభుత్వ హయాంలో ఏఎస్ఎన్ మెగా మాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ విషయంపై జీవీఎంసీ కు పిర్యాదు చేసామని ఎమ్మెల్యే తెలిపారు.అయితే ఎమ్మెల్యే పిర్యాదు మేరకు శుక్రవారం తెల్లవారి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి మాల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రీన్ బెల్ట్‌ను ఆక్రమించి వేసిన కాంక్రీట్,ఫెన్సింగ్ తొలగించారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ పసుపులేటి ఉషా కిరణ్,54వ టిడిపి అధ్యక్షులు కార్తీక్ కుట్ట,50వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,సంగు వాసు,కాళ్ల ఆదిబాబు, దివాకర్, అరుణ్, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు ఉన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నాం!

- రైతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం
- ధాన్యం సేకరణపై అలసత్వం తగదు
- విధానమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడి

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగడంలేదని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు విధిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందుపరచాలని, ఈ సర్టిఫికెట్లను వైసీపీ అభ్యర్థులకు ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన అన్నారు . ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నాయని బొత్స ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలను కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తున్ననందు వలన ఈ ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నామని బొత్స వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అయినప్పటికీ రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. రైతులకు ఇప్పటివరకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని, రైతులకు ఎటువంటి భరోసా కూడా ఇవ్వలేకపోయిందని ఆయన అన్నారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బొత్స విమర్శించారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు

6లో..





# రైతు కంట కన్నీరు.. ప్రభుత్వంకి మంచిది కాదు

## వైసీపీ జిల్లా అధ్యక్షులు బూడి

## నిరశన గళంకు భారీగా కదిలిన వైసీపీ శ్రేణులు



అనకాపల్లి, డిసెంబర్, 13, ప్రభాతవార్త

రైతు కంట కన్నీరు కూటమి ప్రభుత్వంకు మంచిది కాదని వైసీపీ జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన నిరశన గళం కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లా నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. మాజీ ఎంపీ బీవీ సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్,

వివరాలు 6లో..

# జమిలి ఎన్నికలపై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా



6 లో

# విద్యుత్ పొదుపు గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరణ

## ఎంఎన్ హరేంధీర ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



విశాఖలో ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం ఎన్ హరేంధీరప్రసాద్ ఒకప్రనకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ పొదుపు గోడ పత్రికలు కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భాన్ని పురస్కరించుకొని పర్యవేక్షక ఇంజనీర్ జి శ్యాంబాబు విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రం డివిజన్ కేంద్రంలో ఈ ఎల 20వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్ధినీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంతే కాకుండా స్వాయం సహాయక మహిళా బృందాలకు ఇంధన సంరక్షణ పద్ధతులు స్టార్ రేటింగ్ గృహోపకరణాలు ప్రయెఆజనాలపై అవగాహన కల్పించుట జరుగుతుందన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత , నూతన సాంకేతిక విజ్ఞానం అనే అంశంపై నిష్ణాతులచే ఇంజనీరింగ్‌కాలేజీల్లో వర్క్ షాపులు ఆవశ్యకత గురించి వినియెఆగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయాల నందు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని విద్యుత్ పొదుపు పై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతములలో జానపద కళాకారులు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో

వివరాలు 6లో..

# స్వర్ణాంధ్ర @ 2047 వేడుకలో భాగస్వామ్యమైన అధికారులు


## విజన్ డాక్యుమెంటు ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టరేట్లో ప్రత్యక్ష ప్రసారం

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంటు ఆవిష్కరణ వేడుకలో జిల్లా నుంచి వివిధ విభాగాల అధికారులు భాగస్వామ్యమయ్యారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. సంబంధిత కార్యక్రమాన్ని విశాఖపట్టణం కలెక్టరేట్ వీసీ హాలులో ప్రత్యక్ష ప్రసారం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఎస్.డి.సి. శేష శైలజ, డీపీవో శ్రీనివాసరావు, డీఎస్వో భాస్కర్ రావు, విభిన్న ప్రతిభావంతుల విభాగం ఏడీ మాధవి, మైనారిటీ వెల్ఫేర్ అధికారిణి జ్యోతి మాధవి, సర్వే విభాగం ఏడీ సూర్యారావు, ఇతర అధికారులు తదితరులు వీసీ హాలు నుంచి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుబాయ్‌లో పెట్టుబడులు, వ్యాపార అవకాశాలపై వివరణాత్మక ప్రదర్శన



వివరాలు 6లో..

# శ్రీ కనకమాలక్ష్మి ఆలయంలో పోలీసు బందోబస్తు వరకే

## హార్బర్ ఏసిపి ఎన్ .కాళిదాసు

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

బూజురు పేటలో వేంచేసి ఉన్న శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు మాత్రమే నిర్వహిస్తున్నారని హార్బర్ సబ్ డివిజన్ ఏసిపి ఎన్ .కాళిదాసు ఒక ప్రకటనలో తెలిపారు. మార్గశిర మార్గం రెండవ గురువారం భక్తులు రద్దీ ఎక్కువగా ఉండడంతో పోలీసులు తమ వంతు బందోబస్తు తోపాటు సేవలు అందజేశారని ఆయన తెలిపారు. తమ ఆధిపత్యం ఏమీ లేదని సాధారణ భక్తుల నుండి విఐపి ల వరకు ఎవరికి ఎటువంటి అడ్డంకులు లేకుండా దర్శనాలు చేసేందుకు వీలు కలిగించారన్నారు. అమ్మవారి దేవస్థానం తాళాలు ఆలయ అధికారుల వద్ద ఉన్నాయని తెలియజేశారు.

## బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా సాలాపు నూకరాజు

గాజువాక, డిసెంబర్, 13, ప్రభాతవార్త



నియోజకవర్గం చినగంట్యాడ మండలం 72వ వార్డు పోలింగ్ బూత్ నెంబర్ 117 లో బూత్ అధ్యక్షులుగా సాలాపు నూకరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం పాతకర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు సాలాపు నూకరాజుకి సాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ రాష్ట్ర పార్టీ నాయకుల పిలుపు మేరకు నియోజకవర్గంలో గల 309 పోలింగ్ బూత్ లలో ప్రతి బూత్ కి 12 మందితో కమిటీ వేసి ప్రతి బూత్ అధ్యక్షులను ఆయా బూత్ పరిధిలో ఊరేగించి ఘణంగా సత్కరించడం జరుగుతుందని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతంతో కూడిన పార్టీ బిజెపి అని అన్నారు. బూత్ స్థాయి నుండి నాయకులను గుర్తించే ఏకైక జాతీయ పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. డిశంబరు 15 వ తేదీ లోగా బూత్ కమిటీలను పూర్తి చేయాలని అన్నారు. 16 వ తేదీ నుండి మండల కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల అధ్యక్షులను కూడా ఆయా మండలాల పరిధిలో ఊరేగించి ఘణంగా సత్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ సోంబాబు సీనియర్ నాయకులు శశిధర్ పిల్లై,మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ,తాతారావు ,ముసలయ్య ,పేర్ల సత్యారావు ,బొత్స దిలీప్ ,రంగనాయకులు ,మనోహర్ ,జగదీష్ ,రంజిత్ ,సంజీవరావు , ఈశ్వరరావు , కృష్ణారెడ్డి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మేలు చేస్తాం

### మంత్రి పార్థసారథి

గాజువాక, డిసెంబర్, 13, ప్రభాతవార్త



గాజువాక , జర్నలిస్టులకు మేలు చేసే పలు అంశాలపై ప్రభుత్వం సానుకూలగా ఉందని రాష్ట్ర పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలువు పార్థసారథి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు ధవళేశ్వరపు రవికుమార్, గొడబ రాంబాబు మంత్రిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేశారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల పేరుతో గత ప్రభుత్వం అనేకమంది వర్కింగ్ జర్నలిస్టులను అక్రిడిటేషన్లకు దూరం చేసిందని వివరించారు. సీనియర్ వర్కింగ్ జర్నలిస్టులకు ఫ్రీలాన్సర్స్ విభాగంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు దశాబ్దాల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పాత్రికేయులపై దాడుల నియంత్రణకు జిల్లాల్లో అటాక్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందించారని జర్నలిస్టులకు మేలు చేసే విధంగానే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారని తెలిపారు.

### నరసాపురం టు విజయవాడ కనకదుర్గ ఆలయానికి

# భవానీ భక్తులు పాదయాత్ర.

పద్మనాభం, డిసెంబర్, 13, ప్రభాతవార్త



మండలంలో నర్సాపురం గ్రామానికి చెందిన భవానీ భక్తులు శుక్రవారం పాదయాత్రగా బయలుదేరి విజయవాడ కనకదుర్గ ఆలయానికి తరలి వెళ్లారు. నలభై రోజుల పాటు ఇదే గ్రామానికి చెందిన పదిమంది యువకులు భవానీ మాలలు ధరించి కఠోరమైన దీక్ష ఆచరించారు. ఈ రోజు ఇరిముడి కార్యక్రమంను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అయితే గత 18 సార్లు అమ్మవారి మాలలు ధరించి గతంలో వాహనలపై అమ్మవారి ఆలయానికి వెళ్లేవారు. అలాకాకుండా ఈ సంవత్సరం పాదయాత్రగా అదేభవానీ భక్తులు అమ్మవారి ఆలయానికి వెళ్లారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన డిఈవో

ఆనందపురం, డిసెంబర్, 13, ప్రభాతవార్త



జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ శుక్రవారం ఆనందపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన 100 రోజులు ప్రణాళికను అమలు చేసి శత శాతం ఫలితాలను సాదించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. మరుగు దొడ్ల నిర్వహణపై ఆరా తీసి పాఠశాల రికార్డులను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాదించేటట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అయన వెంట ఏంఈఓ-2 కె .గంగ రాజు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## 2 కోట్ల కార్డుల మైలురాయిని చేరుకున్న ఎస్‌బీఐ కార్డ్

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద ప్రత్యేక క్రెడిట్ కార్డు జారీదారు అయిన ఎస్‌బీఐ కార్డ్ 2 కోట్ల కార్డుల మైలురాయిని దాటింది. దేశవ్యాప్తంగా వినూత్న పరిష్కారాలను అందించడం మరియు కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడంపై తమ నిబద్ధతను ఈ మైలురాయి హైలైట్ చేస్తుంది. ఈ ఘనత భారతదేశంలోని క్రెడిట్ కార్డు రంగంలో ఎస్‌బీఐ కార్డ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు మరియు 'డిజిటల్ ఇండియా యొక్క కరెన్సీ' అనే వాగ్దానాన్ని నిలబెడుతున్నట్లు తెలుపుతుంది. ఎస్‌బీఐ కార్డ్ 1998లో ప్రారంభమైననాటి నుండి విభిన్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేయబడిన విస్తృతమైన ఉత్పత్తులను ప్రవేశపెట్టడంలో ముందంజలో ఉంది. కోర్ కార్డుల నుండి ప్రీమియం బ్రాండ్‌లతో కో-బ్రాండెడ్ భాగస్వామ్యాలు, రివార్డ్ ఆధారిత మరియు లైఫ్‌స్టైల్-కేంద్రీకృత ఆఫర్‌ల వరకు, కస్టమర్-ఫోకస్డ్ ఇన్నోవేషన్‌లో ఎస్‌బీఐ కార్డ్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ రంగానికి కొత్త ప్రమాణాలను స్థాపించింది. 2019 నుండి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య, 25 శాతం కాగ్ర (సి ఎ జి ఆర్) కార్డుల సంఖ్య పెరుగుదల మరియు 26 శాతం కాగ్ర వ్యయాల్లో పెరుగుదలను సాధించింది.

## యువతీ యువకులకు సినీగీతాలు పోటీలు

జగదాంబ, డిసెంబర్, 13, ప్రభాతవార్త

సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ మెలోడీ క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో డిసెంబర్ 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు యువతీ యువకులకు మాత్రమే సెమీ క్లాసికల్ సినీ గీతాల పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఎం వి రాజశేఖర్ పత్రికా ప్రకటనలో తెలిపారు . యువతీ యువకులను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు . సినీ గీతాల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రము విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ప్రథమ , ద్వితీయ , తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సినీ గీతాల పోటీలలో పాల్గొన దలచిన వారు ఈనెల 18వ తేదీ లోపుగా మీ పేర్లను సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ సెల్ నెంబర్ 92466 22563 నందు నమోదు చేసుకోవాలని కోరారు .

## ప్రజల సంక్షేమం నిమిత్తం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

### డిప్యూటీ కలెక్టర్ ఏ మధుసూదనరావు.



అగనంపూడి, డిసెంబర్, 13, ప్రభాతవార్త

కొండయ్యవలస రెవెన్యూ సదస్సు స్థానిక సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు గాజువాక మండల రెవెన్యూ సదస్సుల స్పెషలాఫీసర్ గా విశాఖ జిల్లా ల్యాండ్స్ డిప్యూటీ కలెక్టర్ ఏ మధుసూదన్ రావు కి కూటమి నాయకులు బొకేతో స్వాగతం చెప్పితిరిగి అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలందరికీ మీ భూమి మీ హక్కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను చదివి వినిపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ప్రజల యొక్క భూ సమస్యలు పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టల్ లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండోరంద ఆన్లైన్లో నమోదు చేస్తారు అడంగల్ వన్ బి రిజిస్టర్ 22%ఖు% జాబితాలో ఉన్న వి పరిష్కారం చేయడం జరుగుతుంది కావున భూ సొంతదారులు తమ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కారం జరుగుతుందని అన్నారు. మండల డిప్యూటీ తాసిల్దార్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక గా రైతు బజారుకు పౌర సరఫరా శాఖ వారు పెట్టే పెట్రోల్ బంకు స్థలము కేటాయించడం జరిగిందని త్వరలో వారికి ఎండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు శనివాడ డిసెంబరు 21వ తేదీన అగనంపూడి ప్రభుత్వ కాలేజీలో తలారువానిపాలెం 24వ తేదీన గ్రామ రామాలయంలో అగనంపూడి 2025 వ సంవత్సరం జనవరి 7వ తేదీన పెదమడక మల్టీపర్పస్ హాల్ వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్యనారాయణ డొక్కా రమేష్ వడ్డాది శ్రీను గోపిశెట్టి పద్మ జనసేన పార్టీ నాయకులు పట్టా పైడి రత్నం పిల్లా కేశవ రామకృష్ణ ప్రసాద్ దాసరి వరహాలు స్టీల్ ప్లాంట్ భూసేకరణ ఆర్ ఐ అప్పారావు దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఎల్వి కృష్ణారావు గాజువాక మండల ఆర్ ఐ ఎన్ మోహన్ కొండయ్య వలస సచివాలయం అడ్మిన్ మళ్ళ కోమల స్థానిక వివిధ సచివాలయాల రెవెన్యూ కార్యదర్శిలు ఆర్ నవ్య టి ధనలక్ష్మి కె నవీన్ నాయక్ శ్రావణి స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం లో ఘనంగా హనుమత్ వ్రతం

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త



శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం మెయిన్‌రోడ్డు విశాఖపట్నం నందు శుక్రవారం ఉదయం 6గంటలకు హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలైన సహస్ర నామార్చన పూజలు సిందూరార్చన పూజలు అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం ఉచిత ప్రసాదం వితరణ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , 30వ వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం, విశాఖ జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ విచ్చేసి పూజలో పాల్గొన్నారు. సాయంత్రం నిరాజన నక్షత్ర హారతులు జరుగింది. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అల్లు జగన్నాధరావు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను ఆవిష్కరించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

టొయెఆటా కిర్లోస్కర్‌మెఆటర్ సెడాన్ టు ది కోర్ గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని శుక్రవారుం ఆవిష్కరించింది. ఈసందర్భంగా టొయెఆటా కిర్లోస్కర్ మెఆటర్ ప్రాంతీయ ప్రతినిది శబరి మనోహర్ మాట్లాడుతూ కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాదించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ పూర్తి సరికొత్త క్యామీ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ వాహనం ఆధునాతన 5వ తరం హైబ్రీడ్ టెక్నాలజీ ని కలిగి ఉందన్నారు. ఈ కొత్త మెఆడల్ అత్యాదునికమైన సేఫ్టీ ఫీచర్లు మెరుగైన ఎక్సటీరియర్స్ ఇంటిరియర్‌లు సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో తెస్తుందన్నారు. తద్వారా ఆల్ న్యూ క్యామ్రీ హైబ్రిడ్ విద్యుత్ వాహనంలో సమర్ధవంతమైన 2.5లీటర్ డ్కెనమిక్ ఫోర్స్ ఇంజిన్ వుందని ఇది 3200ఆర్‌పియుం వద్ద 221 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ గా నియంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్ మిషన్ తో జత చేయబడిన ఈ వాహనం మృధువైన డ్కెనమింక్ డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు.

## చేనేత పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### కార్మికులుగా కాదు, కళాకారులుగా గౌరవించుకోవాలి

### మేళా ప్రారంభోత్సవంలో గంటా

మధురవాడ, డిసెంబర్, 13, ప్రభాతవార్త

చేనేత వస్త్రాలకు తమ కళా నైపుణ్యంతో వన్నె తెస్తున్న వారిని కార్మికులుగా కాకుండా కళాకారులుగా గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. చేనేత రంగనాఇకి పూర్వ వైభవం తసీఉకురావడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాయని ఆయన తెలిపారు. నా చేనేత నా ఆత్మ గౌరవం పేరుతో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ సంయుక్త




ఆధ్వర్యంలో మదురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేనేత మేళాను శుక్రవారం ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చేనేత కుటుంబమంతా కనీసం రెండు వారాలు కష్టబడితేనే ఒకచీర తయారువుతుందని చెప్పారు. అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసిన ఖ్యాతి తెలుగు రాష్ట్రాల నేత కళాకారులదని వారానికి ఒకసారి చేనేత ఖాదీ వస్త్రాలను ధరించి ఆ రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో యూనిఫారాల సరఫరా ఆప్కో కు ఇవ్వడం ద్వారా అనేకమంది నేతన్నలకు ఉపాది కలుగుతుందన్నారు. విద్యుత్తు రుణ రాయితీలతో మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఉత్పత్తులనకు మంచి ధర వచ్చేట్టు చేస్తున్నామని తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిద ప్రాంతాల పాల్గొంటున్న చేనేత హస్త కళాలో ఉచితంగా 64స్టాల్స్ ఏర్పాటు చేసి టిఎ డి ఎ లుకూడా మంరతి కందుల దుర్గేష్‌తో చర్చించి శిల్పారాయాన్ని పిపిపి మెఆడల్‌లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్పొరేటర్ లోడగల అప్పారావు, కూటమి నాయకులు దాసరి శ్రీనివాస్ శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్లవలస శ్రీగణేష జూట్ మిల్లును బేషరతుగా తెరవాలి

పద్మనాభం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

మండలంలో నేరెళ్లవలస గ్రామ పరిధిలో చిన్నాపురం జంక్షను వద్ద ఉన్న శ్రీగణేష జూట్ మిల్లును బేషరతుగా తెరవాలని కార్మికులు డిమాండ్ చేశారు. మూసివేసిన మిల్లును తెరవాలని విజయనగరం జిల్లా సి.ఐ.టి. యు.కార్యదర్శి ఎ.జగన్మోహనరావు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు యాజమాన్యానికి వినతిపత్రంను అందజేయడానికి వెళ్లారు. అయితే యూనియనతో వస్తే తాము వినతిపత్రం తీసుకోలేమని యాజమాన్యం నిరాకరించింది.దీంతో కార్మికులు ఆగ్రహించి మిల్లుగేటుకి వినతిపత్రంను అంటంచి గేటు వద్ద నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించకుండా మిల్లును మూసివేసిందని, బదిలీ కార్మికులగా రాజీనామ చేసి ఎన్.ఎం.ఆర్.లగా రావాలనేది కార్మికుల హక్కులను కాలరాయడమేనని ఆయన దుయ్యబట్టారు.





మిల్లును తెరవాలని కార్మికులు నినాదాలు చేసారు.

## లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు జన్మదిన వేడుకలు





విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొత్తవలస చైతన్య మానిసిక, అంగవైకల్య పిల్లలకు నిత్యవసర వస్తువులు పండ్లు , ఫలహారాలు స్వీట్లు (ఒంటి సబ్బులు, బట్టలు, సబ్బులు కొబ్బరి నూనె , పేస్టులు బ్రస్‌లు, పౌడర్లు షాపంపూ లు) ఇటువంటివి అన్నీ ఒక నెలకు సరిపడేవి ఇచ్చారు. అనంతరం సర్పంచ్ దొరబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 35శాతం వృద్ధి చెందిన మీషో

ఆరిలోవ, డిసెంబర్, 13, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో 2024ని ఆకట్టుకునే వృద్ధితో ముగిస్తోందని అందరికీ ఇంటర్నెట్ కామర్స్‌ను ప్రజాస్వామ్యం చేయాలనే దాని మిషన్‌ను మరింత సుస్థిరం చేస్తోందని . ఆర్డర్‌లలో సంవత్సరానికి 35 శాతం పెరుగుదలతో, ప్లాట్‌ఫారమ్ బలమైన వినియోగదారు సెంటిమెంట్‌కు స్పష్టమైన ప్రతిబింబం, దేశవ్యాప్తంగా ఇ-కామర్స్‌ను వేగంగా విస్తరిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఫ్యాషన్, అందం, వ్యక్తిగత సంరక్షణ, గృహావసరాల వంటి విచక్షణ వర్గాలలో సరసమైన ధరలకు ప్రాధాన్యతనిచ్చే భారతదేశపు విలువను కోరుకునే దుకాణదారులు ఈ వృద్ధిని నడిపిస్తున్నారని . ఇ-కామర్స్ ల్యాండ్‌స్కేప్ విస్తరిస్తోందని ప్రాధాన్యతలను మార్చడం, సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులకు ఎక్కువ ప్రాప్యత ద్వారా ఆజ్యం పోసిందన్నారు. మార్కెట్ పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ, మీషో తన వృద్ధి పథాన్ని కొనసాగించిందని , 2024లో దాదాపు 175 మిలియన్ల వార్షిక లావాదేవీల వినియోగదారులను చేరుకుందని ముఖ్యంగా, ఈ యూజర్ బేస్‌లో 50 శాతం నాయుడుపేట (ఆంధ్రప్రదేశ్), షెర్ఘటి (బీహార్), హరపనహల్లి వంటి 4 పైగా పట్టణాల నుండి వచ్చిందని . (కర్ణాటక). ప్లాట్‌ఫారమ్ 210 మిలియన్ డౌన్‌లోడ్‌లను అధిగమించి వరుసగా నాల్గవ సంవత్సరం కూడా అత్యధికంగా డౌన్‌లోడ్ చేయబడిన షాపింగ్ అప్లికేషన్‌గా తన స్థానాన్ని నిలుపుకుందన్నారు.

# డిటి రిపేర్, నిర్వహణపై సెమినార్

ఆరిలోవ, డిసెంబర్, 13, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇండియా ఇండియన్ ట్రాన్స్‌ఫార్మర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐటియంఏ) సంయుక్తంగా 2024 శుక్రవారం విశాఖలోని ఏపిఈపిడిసియల్ కార్పొరేట్ ఆఫీసులో సెమినార్- -వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ), భారతీయ ప్రమాణాల బ్యూరో (బిఐయస్), ఆంధ్రప్రదేశ్ స్థానిక డిస్కామ్‌ల మద్దతుగా నిలిచాయి.దీనిలో ఎస్ సి కొల్లా (షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ గ్రూప్ సిఈవో, ఐటియంఏ సభ్యుడు), మనస్ కుందు (ఐసిఏఐ ఎనర్జీ రెగ్యులేటరీ వ్యవహారాల సలహాదారు), వి. విజయలలిత (ఏపిఈపిడిసియల్ డైరెక్టర్ ఆపరేషన్స్ మరియు చీఫ్ జనరల్ మేనేజర్) తదితరులు పాల్గొన్నారు. వ్యవస్థ విశ్వసనీయతను నిర్ధారించడానికి ప్రతి మంగళవారం లైన్ తనిఖీలు నిర్వహించబడతాయి, శుక్రవారం రిపేర్లు నిర్వహించబడతాయి. ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు, మరమ్మతుల ఖర్చులు పెరగడం వంటి సవాళ్లపై కూడా చర్చ జరిగింది. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిర్ధారించడానికి, విశ్వసనీయతను పెంచడానికి ఇలాంటి నాలెడ్జ్ షేరింగ్ సమావేశాల ప్రాముఖ్యతను పాల్గొన్నవారు ప్రధానంగా వెల్లడించారు. ఈ వర్క్‌షాప్‌కు విశాఖపట్నం, విజయవాడ,ఇతర ప్రాంతాల నిర్వహణ ఇంజినీర్లు, యుటిలిటీ ప్రతినిధులు, స్థానిక డిటి తయారీదారులు, రిపేర్ యూనిట్లు, అకాడమిక్ సంస్థలు, ఇతర పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ ప్రారంభించిన కార్పొరేటర్ రోహిణి రామన్

ఆరిలోవ, డిసెంబర్, 13, ప్రభాతవార్త




ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో విశాఖ ఏ సి మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతోష్ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 2 క్రికెట్ టోర్నీని శుక్రవారం ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రావన్ హాజరయ్యారు. అనంతరం సంతోష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనలో ఒకరిగా ఉంటూ సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు మరణించిన బోండా సంతోష్ ను గుర్తు చేసుకుని, నేడు మన మధ్యలో తాను లేకపోయినా తన అవయవ దానంతో పది మందికి జీవితాన్ని ప్రసాదించి వారి ప్రాణాలు కాపాడి గొప్ప మనసున్న మనిషిగా పేరుతెచ్చుకున్న సంతోష్ పేరు మీద ఈ టోర్నమెంట్ ఏర్పాటు చెయ్యటం చాల గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు బోని శ్రీను, బోండా ఉమా మహేశ్వర రావు తో పాటు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ పబ్లిక్ ఆఫర్‌కి ప్రతిపాదన

ఆరిలోవ, డిసెంబర్, 13, ప్రభాతవార్త

ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ ఈక్విటీ షేర్‌ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను ప్రారంభించాలని ప్రతిపాదించింది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ డేట్/ఫ్రైడ్ ఆఫ్ వర్కింగ్ డే తేదీ, బుధవారం, డిసెంబర్ 11, 2024బిడ్/ఆఫర్ ముగింపు తేదీ సోమవారం, డిసెంబర్ 16, 2024. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు రూ. 1,265 నుండి ఈక్విటీ షేరుకు రూ. 1,329కి నిర్ణయించబడింది. ఆ తర్వాత కనీసం 11 ఈక్విటీ షేర్లు మరియు 11 ఈక్విటీ షేర్ల గుణిజాలకు బిడ్లు వేయవచ్చు. ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ లిమిటెడ్‌లో ఒక్కొక్కటి రూ. 1 ముఖ విలువ కలిగిన 18,795,510 ఈక్విటీ షేర్‌ల విక్రయానికి ఆఫర్‌ను కలిగి ఉంటుంది. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు బి ఎస్ ఈ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎన్ఎస్ఇ లో జాబితా చేయబడాలని ప్రతిపాదించబడింది.

## విశాఖపట్నం పోర్ట్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం

విశాఖపట్నం, డిసెంబర్, 13, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుండపు ఉమామహేశ్వరరావు, బి. నాగేశ్వర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. అధికారుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం లోని ఇతర పదవులకు సభ్యులను ఎన్నుకున్నారు.కోశాధికారిగా అల్లం చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధికారుల సంఘం కార్యవర్గానికి పోర్ట్ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి. నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ పోర్టు అధికారుల మధ్య సమన్వయం, సంక్షేమం కోసం తమ అసోసియేషన్ పనిచేస్తుందని వారికి అన్ని విధాలా తమ సేవలందిస్తామని తెలిపారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి సారె ఊరేగింపు..



ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోని ధర్మవారంలో వేచి ఉన్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవంలో భాగంగా రెండవ శుక్రవారం అమ్మవారి శారీ ఊరేగింపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వస్తావా కమిటీ చైర్మన్ కొట్టారు సాంబశివ రావు ఆధ్వర్యంలో సారె ఊరేగింపు మోసం నిర్వహించారు. పట్టణములోని వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నామస్మరణతో మారుమోగాయి. అమ్మవారి శాల ఊరేగింపు కార్యక్రమానికి మహిళలు తరలివచ్చారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తూ మహిళలు తమ ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలు అమ్మవారి శాల ఊరేగింపునకు తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణం చేసుకుంటూ పల్లకిలో పట్టణ వీధులలో ఊరేగించారు. పోలి శెట్టి వెంకటరమణ కుమారుడు సన్యాసి రాజు తాతాజీ దంపతులు కోలాటం ఆడే వారికి వస్త్రములను పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొటారు వెంకటేశ్వరరావు, మడుగుల సత్యనారాయణ, టీఎస్ నాగేశ్వరరావు, ఏబిఎల్ రాజు, పిల్లా రాము, భారీ ఎత్తున ఊరేగింపులో మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే సాగునీటి కాలువల అభివృద్ధి సాధ్యం..

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సాగునీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలని, సాగునీటి సంఘాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర వహించాలని, తెలుగు దేశం పార్టీ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులకు నిధులు అందుతాయని, గత ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రక్కన పెట్టి, వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం మొట్టమొదటగా సాగునీరు త్రాగునీరుపై దృష్టి పెట్టిందని, రైతులకు అండదండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ కలిసిమెలిసిగా పనిచేయాలని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే విధంగా మన ప్రభుత్వం ముందు ఉందని, గత ప్రభుత్వంలో చేయని కార్యక్ర మాలు ఈ ప్రభుత్వంలోన జరుగుతున్నాయని, ఇది చేతల ప్రభుత్వం అని, వ్యవసాయ రంగాన్ని లాభసాటి గా మార్చడమే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని, ఈ ఎన్నికలలో విజయ డాంఖా మోగించాలని కోరారు. మండల అధ్యక్షులు ఐత్తం శెట్టి రాజు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జులు మొల్లేటి సత్యనారాయణ, ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, పిల్ల అదిబాబు, పందూరి శ్రీనివాసరావు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, మజ్జి రామకృష్ణ, పెయ్యల రామకృష్ణ, పతివాడ చిన్నయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాత మల్లంపేటలో రెవెన్యూ సదస్సు..



గొలుగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు అందించాలని తహశీల్దార్ శ్రీనివాసరావు కోరారు. పాత మల్లంపేట రెవెన్యూ లో నిర్వహించిన సదస్సులో రైతుల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగమని ఎప్పటినుంచో పరిష్కారం కానీ భూ సమస్యలకు వేదికగా రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో గత నెలలో నిర్వహించామని, ప్రస్తుతం మండలం లో ఉన్న అన్ని రెవెన్యూ గ్రామాల్లోని జనవరి 8 వరకు సదస్సులు కొనసాగుతాయి అన్నారు. ఈ సదస్సు లకు తహశీల్దార్ నుండి దిగువ స్థాయి సిబ్బంది మొత్తం హాజరవుతారని రైతులు గమనించి పూర్తిస్థాయిలో సదస్సులకు హాజరై ధన తమ దరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, ఆనంద్, డిప్యూటీ తహశీల్దార్ చైన్లు, మండల సర్వే సత్యనారాయణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, గెద్దం నానాజీ, విఆర్ఓ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి అచ్యుత సూర్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ హీరో వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

అనకాపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణ వెంకటేష్ ఫ్యాన్స్ సమక్షంలో గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ ముఖ్య ప్రోత్సాహకులు శ్రీకాకుళం రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నేడు ఆంధ్రప్రదేశ్లో 13 జిల్లాల్లో టీం సభ్యులు పుట్టినరోజు వేడుకలు జరుపుతూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సంస్థ వ్యవస్థాపకులు పి.చందు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా టీం సభ్యుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న అభిమానులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ వచ్చే సంక్రాంతికి రాబోతున్న వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా అఖండ విజయం సాధించాలని కోరుకుంటూ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పీ.వి.జగన్ మోహన్‌రావు, గాజువాక రాజు, లాయర్ శ్రీను, కొంగా నాగేశ్వరావు, రోషన్ కుమార్, రాయి వెంకటరమన, సోమేష్, రాము, కిరణ్, లక్ష్మణ, నాగవరంశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగులాపల్లి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం..



అనకాపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నాగులాపల్లి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని శనివారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. గౌరీ పరమేశ్వరుల ఆలయాన్ని, పురవీధులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రధాన కూడళ్ల వద్ద భారీ విద్యుత్ సెట్టింగ్లు ఏర్పాటు చేశారు. ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలతోపాటు మధ్యాహ్నం 3గంటల నుంచి సారె ఊరేగింపు, సాయంత్రం 6గంటల నుంచి నేల వేషాలతో గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు నిర్వహిస్తామన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ



అనకాపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ జన్మదిన సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు ఆధ్వర్యంలో ఒంపోలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ ముఖ్య ప్రోత్సాహకులు శ్రీకాకుళం రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నేడు ఆంధ్రప్రదేశ్లో 13 జిల్లాల్లో ఘనంగా టీం సభ్యులు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటు న్నారని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు పి. చందు మాట్లాడుతూ మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని నమ్మి ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సంస్థను నెలకొల్పామని, గత ఐదు సంవత్సరాలుగా టీం సభ్యుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న అభిమానులకు ఆర్థిక సాయం అందిస్తూ అందరికీ మంచి చేయాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్నామని చెప్పారు. అనంతరం పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి పట్టణ వెంకటేష్ ఫ్యాన్స్ పి.చందు, గాజువాక రాజు, లాయర్ శ్రీను, కొంగా నాగేశ్వరావు, రోషన్ కుమార్, రాయి వెంకటరమణ, సోమేష్, రాము, కిరణ్, లక్ష్మణ,నాగవరంశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడను కలిసిన ఎలమంచిలి డివిజన్ ఆర్ అండ్ బి అధికారులు

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ను ఎలమంచిలి డివిజన్ రోడ్ల భవనాల శాఖ అధికారులు ప్రగడ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి డివిజన్ ఆర్ఎంబి డిఈ పి రాధాకృష్ణ, ఎలమంచిలి ఏఈ సత్య వాణి, పరవాడ ఏఈ లలిత, నక్కపల్లి పాయకరావుపేట ఏఈ జ్ఞానేశ్వర్ రావ్, అచ్యుతాపురం ఏఈ ఎస్ పద్మిని తదితరులు కలిసి అభినందనలు తెలియజేశారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి..




ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలు శుక్ర వారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పట్ట ణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి యూని యన్ బ్యాంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు రోజుల సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడు తూ డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి మహాసభలో చర్చ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గత ప్రభుత్వాలు మాదిరిగానే ఈ ప్రభుత్వంలో వ్యవహరిస్తున్నాయని గత ప్రభుత్వాలయంలో నిలిచిపోయి ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 3480 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్లో అమలు చేయాలని కాలేజ్ హాస్టల్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తు ఉద్యమానికి ఈ మహాసభ వేదిక మారుతుందని హెచ్చరిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.రమణ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగంలో అనేక సమస్యలు ఉన్నాయని అనకాపల్లి కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం అత్యంత దారుణమని, ఎలమంచిలి ప్రాంతంలో బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్కు సొంత భవన్ లేకపోవడం దారుణమని, హాస్టల్స్‌లో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లాలో అనేక ప్రాంతాలకు బడి బస్సు లేక విద్యార్థులకు కళాశాలకు సొంత డబ్బులతో రావాల్సిన పరిస్థితి వస్తుందని డబ్బులు ఖర్చు పెట్టలేక విద్యార్థులు చదివిన మధ్యలో ఆపేసే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పై సమస్యలు పరిష్కరించిన యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అది మహాసభల్లో తీర్మానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ, ఉపాధ్యక్షులు, ఎం. బాలాజీ, వెంకటి మండల కార్యదర్శి మణికంఠ రవి కృపా ఆనంద్ శ్రీను విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ..

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని పురపాలక సంఘం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి వారం నిర్వహించే స్వచ్ఛతాహి సేవ కొనసాగింపు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం చైర్పర్సన్ పిల్ల రమాకుమారి, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక సెంట్ జ్యూడ్స్ స్కూలు సమీపంలో గల చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద మాస్ క్లీన్ నెస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, నిరుపయోగంగా ఉన్న వాకింగ్ ట్రాక్‌ని శుభ్రం చేయడం ద్వారా వినియోగంలోకి తీసుకువచ్చినట్లు, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రజల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఖాళీ స్థలంలో వేయకుండా ఇంటికి వచ్చిన మున్సిపల్ వర్కర్ కు అందజేయాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో తుప్పలను చెత్తను శుభ్రం చేసి వాకింగ్ ట్రాక్ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. దీనిని పట్టణ ప్రజలందరూ వినియోగించవలసిందిగా మున్సిపల్ సిబ్బంది కోరారు. ఈ కార్య క్రమం కో ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్సిటీకి ఎంపికైన హాకీ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే సుందరపు..



ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

అచ్చుతాపురం ఎస్‌టిబిఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన హాకీ క్రీడాకారులు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే హాకీ క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ యూనివర్సిటీకి ఎలమంచిలి నుండి పదిమంది క్రీడాకారులు ఎంపిక ఇవ్వడం పట్ల క్రీడా కారులను అభినందించారు. యూనివర్సిటీ చరిత్ర లోనే మొట్టమొదటిసారిగా పదిమంది క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనమని అన్నారు. జిల్లా హాకీ కార్యదర్శి కే.నరేష్, దాసరి మహేష్, రాంబాబు నేవీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం..



నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం 48 సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఇరిగే షన్ అధికారులు ఎన్నికలను నిర్వహించేం దుకు సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉద యం 8గంటలకు పాయకరావుపేట నియోజ కవర్గంలో ఉన్న నక్కపల్లి మండలం (15), ఎస్.రాయవరం మండలం (19), కోటవుట్ల మండలం (ఏడు), పాయకరావుపేట(ఏడు) సంఘాలకు ఎన్నికలు



నిర్వహించనున్నారు. ఎందుకు సంబంధించిన నామినేషన్ పత్రాలతో పాటు మిగతా సామాగ్రి మండల పరిషత్ కార్యాల యానికి చేరుకుంది ఆయన నీటి సంఘాలకు ఎంపిక చేసిన అధికా రులు ఈ సామాగ్రిని తీసుకుని వెళ్తారు. ఈ మేరకు ఇరిగేషన్ డిఈ జగదీశ్వర్ రావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్ని కలు జరిగేటట్లు రైతులు సహకరించాలని శని వారం ఉదయం 8గంటలకే పోటీ చేసే అభ్య ర్థులు నామినేషన్లు స్వీకరిస్తామని, అనంతరం ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రతి సంఘంలో ఆరు డైరెక్టర్ ఉంటారని దాంతోపాటు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నుకుంటారని, అది ఏకగ్రీవం అయితే పర్వాలేదని లేకపోతే చేతులెత్తి ఎన్నుకోవడం జరుగుతుందని, అది జరగకపోతే అప్పుడు బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఆయనతోపాటు ఏఈ శ్రీను ఉన్నారు.

## 33/11 కేవీ ఫీడర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



అచ్చుతాపురం మండలం ఇరువాడ జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ ఫీడర్ను ప్రారం భించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడింపల్లి, ఇరువాడ, దొప్పెర్ల, దోసూరు, చిట్టి బోయినపాలెం, నాలుగు గ్రామాల ప్రజలకు లోవోల్టేజ్ కరెంటుతో ఇబ్బంది పడుతున్నారని వారి సమస్యను పరిష్కరిం చడం కోసం నూతనంగా విద్యుత్ ఫీడర్ను చీపురుపల్లి సబ్స్టేషన్ నుండి వేరుచేసి మూడున్నర కిలోమీటర్ల వరకు ఉన్న కొత్త ఫీడర్ను ప్రారంభించినట్లు తెలిపారు. దీనివలన ఆయా గ్రామాల ప్రజలకు లోవాల్టేజీ సమస్య నుంచి ఇబ్బందులు తొలిగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి..



కశింకోట,డిసెంబర్13, ప్రభాతవార్త

సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు అన్నారు. శుక్రవారం సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో కసిం కోట గ్రామంలో బైక్‌పై హెల్మెట్ పెట్టుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ స్వామి నాయుడు మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు మనోజ్, లక్ష్మణరావు, పోలీసు సిబ్బంది,స్థానికులు ర్యాలీలో పాల్గొన్నారు.

## బూడి ముత్యాల నాయుడుని కలిసిన ఎల్లేటి

నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత అనకా పల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు నక్కపల్లి మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కలసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.




## రైతులకు అండగా చలో కలెక్టరేట్‌కి చేరుకున్న వైసీపీ శ్రేణులు..

నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



రైతులకు అండగా వైఎస్సార్ పార్టీ అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేట నియో జకవర్గం నుంచి పాయకరావుపేట నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. పాయకరావుపేట నియోజకవర్గం అడ్డరోడ్డు నుంచి రైతులకు అండగా వైఎస్ఆర్సీపీ అంటూ నినాదాలు చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, చిక్కాల రామారావులతోపాటు పార్టీ నాయకులు నాయకత్వంలో తరలి వెళ్లారు కంబాల జోగులు ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగత శ్రీనువాస్ దేవవరపు రాజేష్ ఖన్నా, లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, సాయి వరహాలు, పెట్టు గొల్లపల్లి శ్రీను, పళ్ళ చిన్నబ్బాయి, లతోపాటు నాలుగు మండలాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల సభ్యులు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆందోళన.. ఇది దారుణం వీసం




నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థులకు నీటి తీరువ పన్ను కట్టించకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపణలతో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు రామకృష్ణ మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు నీటి పన్ను కట్టే విషయంలో ఎందుకు ఇబ్బందులు గురిచేస్తున్నారు. అర్థం కావడం లేదని ఈ విధంగా చేయడం వలన అధికారులపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకుంటారని అన్నారు. ఇదే పద్ధతి కొనసాగిస్తే రానున్న కాలంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విఆర్వోలు ఈ విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని చెప్పారు. ప్రధానంగా సాగునీటి సంఘాలు ఎన్నికల్లో పోటీ చేసే



వైఎస్ఆర్ అభ్యర్థులకు మాత్రమే ఈ విధంగా ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదని ఇది ఏకపక్ష ద్వారనని రామకృష్ణ ఆరోపించారు. ఆందోళన అనంతరం తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహశీల్దార్ గుర్తిస్తాయిలో పరిశీలన చేసి విఆర్వోలు నీటి తీరువ పన్ను కట్టించుకోవడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఎంపీటీసీ బచ్చుల రాజు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, రైతులు రాఘవ తదితరులు ఉన్నారు.

## శ్రీ పరదేశమ్మ దేవాలయ భూమిని కాపాడండి...



ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ పరదేశమ్మ గ్రామ దేవత ఆలయం భూమిని కొందరు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తారుమారు చేసి సదురు భూమిని కబ్జా చేసి యత్నా లలో ఉన్నట్లు తెలిసిందని, ఈ భూమిని కాపాడాలంటూ రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో వరహాల కు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబరు 171-2 రెండులో నాలుగు పాయింట్ 27 బైపాస్ రోడ్డు ఆనుకుని పూర్వం నుండిఈ భూమి ఉన్నదని ఈ భూమి బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్నందున ఈ భూమిపై కొందరు మార్పులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అలా మార్పు చేయకుండా గ్రామ దేవత పరదేశమ్మకు చెందిన ఉత్తర్వులు జారీ చేసి కబ్జాల నుండి గురి కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరదేశమ్మ గ్రామ దేవత ఆలయం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నర్సీపట్నం వాసికి జ్యోతిష్య వాస్తులో డాక్టరేట్ పట్ల హర్షం

నర్సీపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త




మండల కేంద్రం నర్సీపట్నం చెందిన అరుణ్ మహేష్ పసుపుల (జెసిబి మహేష్ కాంట్రాక్టర్)కి టీటీడీ మహతి ఆడిటోరియం విభాగంలో న్యుమరాలజీ, జ్యోతిష్య వాస్తు లో డాక్టరేట్ అందుకోవడం పట్ల పట్టణ వాసులు అభినందనలు తెలియజేస్తున్నారు. టీటీడీ మహతి ఆడిటో రియం విభాగంలో టీటీడీ 26వ తరం వంశీయులు రంగాచారి, ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రాలజీ వ్యవస్థాపకులు డాక్టర్ నరసింహస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిష్య పురస్కార అవార్డు వేడుకలలో భాగంగా మన నర్సీపట్నంకు అరుణ్ మహేష్ పసుపుల( జెసిబి మహేష్ కాంట్రాక్టర్) న్యూమరాలజీ రంగంలో సేవానందిస్తున్న ఆయనకి జ్యోతిష్య వాస్తులో డాక్టరేట్ అందు కోవడం పట్ల శ్రేయోభిలాషులు. మిత్రులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నారు. రాష్ట్రంలో నర్సీపట్నంకి చెందిన జెసిబి మహేష్‌కు డాక్టరేట్ అందజేయడం అభినందనీయమని ఈ ప్రాంతానికే గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు.

## అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వండి..





నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మనలోని పెద్దదొడ్డిగళ్ళు సర్వేనెంబర్1లో ఉన్న 324 ఎకరాలు అర్హులైన పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని ఆ గ్రామ సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త నాగప్పల రాజు, ఎంపీటీసీ గొర్లదుర్గ, గోవిందు, ఎల్ఐసి గొర్ల గోవిందు, గుడారి లతోపాటు పలువురు గ్రామ పెద్దలు తహశీల్దార్ నరసింహులు వినతి పత్రం అందజేశారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం పెద్దదొడ్డిగళ్ళు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని సర్వే నెంబరు ఒకటి విషయంలో జరుగుతున్న ఇబ్బందులు పేదలకు జరుగుతున్న అన్యాయంపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం పోలవరం కాలువకు సంబంధించిన భూములు విషయమై తప్పులు తడకలు ఉన్నాయని, తక్షణమే వాటిని సరిచేసి ప్రభుత్వానికి ఇచ్చిన భూమి కాకుండా మిగతా భూమి మాకు ఎంత ఉందో రికార్డుల్లో చూపించాలని ఈ సదస్సులో డిమాండ్ చేశారు. ఈ మేరకు తాసిల్దార్ నరసింహులు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రెవెన్యూ సదస్సులో పలు రెవిన్యూ పరమైన సమస్యలపై రైతులు వినతి పత్రాలు అందజేశారు. సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు వీఆర్వో తదితరులు ఉన్నారు.

## గ్రామ పరిపాలన విధానంపై అధికారులకు శిక్షణ..

నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



గ్రామ పంచాయితీలు నందు స్థిరమైన అభివృద్ధి వాటి లక్ష్యాలు అనే అంశంపై ఏపీ ఎస్ప్రె ఆర్డి ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం రెండు రోజులు పాటు ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జె.రామనాథం ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ పంచాయతీల నందు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు గురించి ఉద్యోగుల కు మార్గ దర్శకాలు తెలియజేశారు. 16, 17 తేదీలలో సర్పంచ్ లకు ఎంపీటీసీ లకు శిక్షణ కార్యమాలు నిర్వహిస్తున్నామని ఇంచార్జ్ ఎంపిడిఓ వర్మ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు, కార్యదర్శి పివిపి రాజశేఖర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## జల్లివారిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళు చేపట్టాలి

వి.ఆర్.పురం, డిశంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల ప్రాంతంలోగల గిరిజన రైతుల సౌకర్యార్థం జల్లివారిగూడెం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో, వెంటనే ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని ఎంపిపి కారం. లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపిపి లక్ష్మి స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులతో కలిసి జల్లివారిగూడెం ధాన్యాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ధాన్యాన్ని తెచ్చి విక్రయించేందుకు ఎదురు చూస్తున్న రైతులు ఎంపిపి బృందానికి తమ గోడు చెప్పుకున్నారు. గడిచిన 15 రోజులుగా ఖాళీ బస్తాలు లేవని ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని వారు వాపోయారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. రైతుల ధాన్యం రాసులపై కప్పటానికి కనీసం వారి వద్ద బరకాలు సైతం లేవని, ఇటువంటప్పుడు వర్షం పడితే, రైతుల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. వెంటనే అధికారులు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం.ప్రదీప్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యాదర్శి పులి సంతోష్ కుమార్, ఆ పార్టీ మండల నాయకులు సోయం చినబాబు, పోడియం శ్రీరాంమూర్తి, గుండెపూడి లక్ష్మణరావు, జల్లి సత్యనారాయణ, జల్లి రాజు, తమ్మయ్య, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీకోసంలో 57 వినతులు స్వీకరణ

పాడేరు, డిసెంబరు 13, ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 57 ఫిర్యాదులు అందాయి. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డి.ఆర్.ఓ కె.పద్మలత, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకరరావు వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ, జి.కొత్తూరు గ్రామానికి చెందిన ఆర్.వసంత ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండల కేంద్రం కె.జి.మాడుగుల గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. జి.మాడుగుల మండల వంజరి పంచాయతీ బలియపేట గ్రామానికి చెందిన పొంగి గౌరి రేషన్ కార్డు, ఒంటరి మహిళా పింఛను మంజూరు చేయాలని కోరారు. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ రావిడిపుట్టు గ్రామస్తులు జి.దామోదరం, కె.కేశవరావు, కె.సురేష్ బి.టి. రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ వనుకొండ గ్రామంలో ఎంపిపి పాఠశాలకు భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, ఎల్ డి ఎం మాతునాయుడు, సిపి ఓ ఎస్ ఎస్ ఆర్ పట్నాయక్, డిఎస్డి ఓ రోహిణి పాల్గొన్నారు.

## నేటి నుండి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త



నేటి నుండి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారం రోజులు అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యుత్ శాఖ (ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) ఆధ్వర్యములో నిర్వహించబడునని ఎపిఇపిడిసిఎల్ ఎస్.ఇ.జి.ఎన్. ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రం, డివిజన్ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తముగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల మహిళ బృందాలతో ముగ్గల పోటీలు నిర్వహించి వారికి ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించుట జరుగుతుందన్నారు. 'విద్యుత్ పొదుపు ఆవశ్యకత, నూతన సాంకేతిక విజ్ఞానము' అనే అంశముపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కాలేజీల్లో వర్క్ షాపులు నిర్వహిస్తారనన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయాల యందు అవగాహన సదస్సులు, విద్యుత్ పొదుపుపై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు డిసెంబర్ 20వ తేదీన బహుమతుల ప్రధానం చేయనున్నామన్నారు.

## భక్తులకు అన్న సమారాధన

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి దర్శించుకున్న భక్తులకు ఆలయంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, సభ్యులు బోనంగి వెంకటరావు, కిల్లు చంద్రమోహన్,దన్నిధి పలాస రాము,కారం దేవుడు, గబలంగి శంకర్రావు, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, పిట్ట నవీన్ కుమార్, ఎమ్మెస్ ట్రైలర్, ఆలయ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన

అనంతగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త



విశాఖపట్నం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సచివాలయం ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై రాష్ట్ర సచివాలయం ఉద్యోగులు సంఘం పిలుపుమేరకు మండల కేంద్రంలోని సచివాలయం ఉద్యోగులు శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కాకి గోవిందరెడ్డి వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చర్యలు తీసుకోవాలని, ఎంపీడీఓ వివి.కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు.

## భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు 108 అర్జీలు స్వీకరణ

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త



భూ సమస్యలను పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. తహసీల్దార్ వి.త్రినాధరావు అధ్యక్షతన పాత పాడేరు గ్రామ సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ పరమైన సమస్యలకు దరఖాస్తులు అందజేస్తే పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలు ముట్టేషన్లు, ధృవ పత్రాలు జారీ చేయడానికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. భూ సరిహద్దులు సమస్యలు భూముల ఆక్రమణ లు, కుల ధృవీకరణ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికేట్లు జారీ చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని యంత్రాంగం సర్వేవిభాగం అధికారులకు సూచించారు. రెవెన్యూ అందరూ అందుబాటు లో ఉండాలని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

### రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం..ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్

పాడేరు ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం మీ వద్దకే వచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. 80శాతం భూ సమస్యలే గ్రీవెన్సుకు వస్తున్నాయన్నారు. పాడేరు ఐటిడిఏకు తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లకుండా మీ వద్దకే వచ్చి అర్జీలు తీసుకుని పరిష్కరిస్తారని అన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించే అధికారం ఏజెన్సీలో సబ్ కలెక్టర్కు అధికారం ఉందన్నారు. సబ్కలెక్టర్ తీర్పులో న్యాయం జరగలేదనుకుంటే ఐటిడిఏ పి.ఓకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఏజెన్సీ జడ్జి కలెక్టర్ జిల్లా కలెక్టర్, అడిషనల్ జడ్జి ఐటిడిఏ పి.ఓ, సబ్జడ్జిగా సబ్ కలెక్టర్లు రెవెన్యూ భూ సమస్యలు పరిష్కరించడానికి అధికారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని తహసీల్దార్ చదివి వినిపించారు. రెవెన్యూసదస్సులో 108అర్జీలను స్వీకరించడం జరిగిందని వెల్లడించారు.

### రెవెన్యూ సదస్సులో స్వీకరించిన అర్జీలు

లి గుడివాడ కాలనీకి చెందిన గూడెపు కొండబాబు, కొత్త పాడేరుకు చెందిన అల్లంగి కృష్ణారావు, సెందుపుట్టు కాలనీ వాసి డి.పి. అన్నపూర్ణ ముటేషన్ కోసం దరఖాస్తు చేసారు. లోచలిపుట్టు కాలనీకి చెందిన చెట్టి లోకేశ్వరరావు, ఎం.సూరిబాబు ఈ పాస్ బుక్ కోసం అర్జీని అందజేసారు. గుడివాడ కాలనీకి చెందిన గంగపూజారి శివ కుమార్ భూఆక్రమణలపై ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి డి.ఆర్.డి. ఏ.పి.డి.వి.మురళి, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, డి.ఐ. వెంకటరావు, వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్, పాడేరు సర్పంచ్ కె.ఉషారాణి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కేంద్ర కాఫీ బోర్డు మెంబరు కురుసా ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 13ప్రభాతవార్త



పేదరికాన్ని కారణమైన వ్యక్తిగత సామాజిక అభివృద్ధికి నిరోధకాలను గుర్తించి వాటిని పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ఉంటుందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండల స్థాయి అధికారులకు, 16 గ్రామ సచివాలయాల ఉద్యోగులకు రెండు రోజులు శిక్షణ తరగతులను నిర్వహించారు. శుక్రవారం శిక్షణ తరగతులను ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పేదరిక నిర్మూలించేందుకుగాను అభివృద్ధిని సాధించేందుకు కుల, వివక్ష, అక్షరస్యత, మూఢనమ్మకాలు తగు ముఖం పడతాయి అన్నారు, విద్యాతో పాటు పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన గురుకులం.. అంతా అతలాకుతలం

కొయ్యూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



గురుకుల కళాశాల, పాఠశాలల్లోని అవుట్సోర్సింగ్ గురువులు గత నెల రోజులుగా సమ్మె బాట పట్టడంతో, విద్యాబోధన లేక విద్యార్థులు రోడ్డు ఎక్కారు. శుక్రవారం కొయ్యూరు గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థులు తమ ఉపాధ్యాయులను, అధ్యాపకులను విద్యాలయాలకు రప్పించాలంటూ, తమకు విద్యాబోధన పునరుద్ధరించాలంటూ ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో రోడ్డుపై బైఠాయించి నిరసనగళం వినిపించారు. తమ టీచర్స్ సమస్యను పరిష్కారం చేసి, వెంటనే తమ టీచర్స్ ను పంపించాలంటూ రోడ్డెక్కిన విద్యార్థులు, ఒక అడుగు ముందుకేసి ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కళాశాల, పాఠశాలలను విడిచిపెట్టి తమ స్వ గ్రామాలకు వెళ్ళిపోతామని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఎస్ఎఫ్ఐ నేతలతో కలిసి డిమాండ్ చేసారు. గురుకుల కళాశాల, పాఠశాలలో సుమారుగా టీచర్స్ లేకుండా 28 రోజులు కావస్తున్నా,గురుకుల విద్యాసంస్థల్లో టీచర్ సమస్యలను తీర్చలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే విద్యార్థులకు టీచర్స్ ను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పాంగి జీవన్ కృష్ణ డిమాండ్ చేశారు.గురుకుల కళాశాలలో పాఠశాలల్లో 15 సంవత్సరాలు సర్వీస్ ఉన్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులను సిఆర్టి లు గా మార్చి వెంటనే కళాశాల, పాఠశాలల్లోనికి ఉపాధ్యాయులను ఐటిడిఏ అధికారులు పంపించాలంటూ, లేకపోతే విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు మీదకి ఎక్కి ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఐటిడిఏ అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరిబాబు డిమాండ్ చేశారు.లేదంటే గురుకుల విద్యార్థులతో ఉద్యమం ఉధృతం చేస్తామంటూ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు సూరిబాబు అన్నారు. విద్యార్థుల సమస్యలను తీర్చాలంటూ సుమారుగా గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 28 రోజులు రోడ్డు మీద కూర్చొని ఉంటే ఐటీడీఏ అధికారులు కనీస స్పందన లేనట్టు వ్యవహరిస్తున్న అధికారుల వైఖరిని వెనక్కి తీసుకోవాలన్నారు.వెంటనే గురుకుల ఉపాధ్యాయులను సీఆర్టీలుగా విధుల్లోనికి తీసుకోవాలంటూ ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ, శుక్రవారం ఉయ్యూరు గురుకుల పాఠశాల ఎదుట సుమారుగా 500 మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరిబాబు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## క్షమాపణ చెప్పాలి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 13, ప్రభాతవార్త



వార్డు సచివాలయ ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జి.వి.ఎం.సి. కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతూ డుంరిగూడ మండలంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నల్ల బెడ్జిలతో క్షమాపణ చెప్పాలని నిరాశన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తుల ఆత్మ గౌరవాన్ని భంగం వాటిల్లే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామ సచివాలయ అధ్యక్షులు త్రినాథ్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమం గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## గిరిజనులు సాగుచేస్తున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి..

వి.ఆర్.పురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



గిరిజనులు దశాబ్దాలుగా సాగుచేస్తున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, సిపిఎం అనుబంధ రైతు సంఘం నాయకులు తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం అందించారు. శుక్రవారం మండలంలోని ములకనపల్లి పంచాయతీ పరిధిలోని వీరపాపన్నకుంట, గొల్లగూడెం, ముల్కనపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి. రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ తమ భూములకు సంభందించి, హక్కుపత్రాల కొరకు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. పై గ్రామాలకు చెందిన గిరిజన రైతులు రైతు సంఘం నాయకులు వడ్లాది.రమేష్, కుంజా. నాగిరెడ్డిల ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పాత్రలను సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నేతలు రమేష్, నాగిరెడ్డిలు మాట్లాడారు. సంభందిత గ్రామాల గిరిజనులు పూర్వకాలం నుండి భూమి సాగు చేసుకుంటున్న వారి భూములకు, అధికారుల నిర్లక్ష్యానికి వారి వద్ద నేటి ఎలాంటి హక్కుపత్రాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైనా వారి భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో కారం.సునీత, రాంబాబు, తిరుమల, సుక్కమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా వైఎస్ఆర్సీపీ కార్యక్రమం దిగ్విజయం

పాడేరు,డిసెంబర్13, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ధగ చేస్తున్న కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటూ అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పాడేరు ఎమ్మెల్యే, వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా కలెక్టరేట్ వరకూ వెళ్లి అక్కడ కొంత సేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,ఎమ్మెల్సీ డా.కుంభ రవిబాబు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు మాజీ పార్ల మెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు, అరకు నియోజక వర్గాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు సీనియర్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా లింగ సమానత్వం వారోత్సవాలు

అరకులోయ, డిసెంబర్ 13, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో శుక్రవారం కమిషనర్ కాలేజియేట్ ఆఫ్ ఎడ్యుకేషన్, కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాలమేరకు ఉమెన్ ఎంపార్మెంట్ సెల్ అధ్వర్యంలో లింగ సమానత్వం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కంబిడి కృష్ణ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మనం చూసే చూపు, నడక మనిషి యొక్క ప్రవర్తనను తెలియజేస్తుందన్నారు. ఆడపిల్లలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండా లని, ప్రతి గృహంలోనూ తల్లి తన పిల్లలకు ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా పెంచాలని, సమాజంలో ఎలా మెలగాలో ఆడపిల్లకు మాత్రమే చెప్పడం కాకుండా మగ పిల్లలను కూడా ఆడపిల్లలతో ఎలా ప్రవర్తించాలో చిన్న వయస్సు నుంచే చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు మాట్లాడుతూ ఆడపిల్లలు, మగ పిల్లల కంటే తెలివైన వారిని, బలవంతులని కాబట్టి బుద్ధి, బలం ఉపయోగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థునులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిపై దాడులు అరికట్టాలి..

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.భూలోకమ్మా అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లంకొండ ప్రభావతి మహిళా సిబ్బందిపై బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేశాడని, కింద పడేసి తీవ్రంగా కొట్టడంతో మహిళా ఎంపీ హెచ్ఎకు గాయాలయ్యాయన్నారు. దీనిపై ఆమె పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నారని దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొన్నారు. ప్రతి ఆసుపత్రిలో మహిళా సిబ్బందిపై ఇటువంటి సంఘటనలు పదేపదే జరుగుతున్నాయని వైద్య సిబ్బందికి రక్షణలేకుండా పోయిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇటువంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాలని వైద్య సిబ్బందిపై రక్షణ కల్పించాలని దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఆ మహిళలకు సంఘీభావంగా నేటి నుండిఅల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య సిబ్బంది మొత్తం విధుల్లో ఉంటూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేస్తామని అన్నారు.




## సి.పి.ఎం. జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



16,17తేదీలలో రంపచోడవరంలో జరిగే రంపచోడవరం జిల్లా సీపీఎం మొదటి మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ శుక్రవారం పిలుపు నిచ్చారు. శుక్రవారం దుర్గానగరం గ్రామంలో సిపిఎం 6వ మండల మహాసభ పార్టీ మండల కమిటీ సభ్యులు రామరాజు, పొత్తూరి సత్యనారాయణ, కె.రమణ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలంలో రూ.634 వేల కోట్ల రూపాయల అక్రమ దందా వ్యాపారం జరిగిందని, రూ.9.8 కోట్లమేర విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై మోయలేని భారం వేసిందని జిల్లా కార్యవర్గ సభ్యులు లోతా రామారావు ఆరోపించారు. కిరణ్ మాట్లాడుతూ రూ.27 వేల కోట్ల కరెంటు చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం రూ.2.40 పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసి రూ.5లకు పెంచి విద్యుత్ కొనుగోలు చేసి జగన్ ప్రభుత్వం రూ.1,750 కోట్ల కమిషన్ దండుకొందని ఆరోపించారు. చంద్రబాబు ఎన్నికల ముందు అరకులో జీవో నెంబర్ మూడు అమలు చేసి ప్రత్యేక డిఎస్సీని అమలు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు నోరు మెదపడం లేదని ఆరోపించారు. అనంతరం జరిగిన సభలో భవిష్యత్తులో జరిగే ఉద్యమ కర్తవ్యాలపై చర్చించారు. అనంతరం 11 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పార్టీ సభ్యులు కొండ్ల సూరిబాబు, సింగిరెడ్డి అచ్చారావు, రామరాజు, పాండవుల సత్యనారాయణ, ఎం.రమేష్, తెడ్ల అబ్బాయి, టి శ్రీను, కె జగన్నాథం.కె అప్పలరాజు, సుబ్బారావు, శ్రీను. పెయ్యల పాపారావు పాల్గొన్నారు. సీపీఎం 11మందితో నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. నూతన మండల కార్యదర్శిగా కొండ్ల సూరిబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా పెయ్యల పాపారావు, కుంజం జగన్నాథం, టి.శ్రీను, మేలిన రమేష్, ఏ మంగ, కె ప్రవీణ్, పి.సత్యనారాయణ, సింగిరెడ్డి అచ్చారావు, పి రామరాజు, తదితరులను సభ్యులుగా మహాసభలో ఎన్నుకోవడం జరిగింది.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామసభలు..

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



రెవెన్యూ సమస్యలు పరిస్కారం కోసం నిర్వహించే గ్రామసభలు వినియోగించు కోవాలని డిప్యూటీ తహసీల్దారు ఎస్.కె.కరీముల్లా అన్నారు. వాతంగి గ్రామసచివాలయం వద్ద సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. వాతంగి గ్రామంలో 15 అర్జీలు స్వీకరించారు. వాటిలో మ్యుటేషన్లు 11 అర్జీలు, సర్వే మూడు, మరొ అర్జీ వచ్చిందని డిప్యూటీ తహశీల్దారు కరీముల్లా అన్నారు పెదరెల్లంగిపాడు గ్రామంలో కూడా సభ జరిగింది. గ్రామంలో జరిగిన రీసర్వే ప్రకారం పట్టాలు వచ్చేలా చూడాలని గిరిజనులు అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి వైస్ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్లయ్యమ్మ, విఆర్వో చదల వెంకటరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు. పెద రెల్లంగిపాడు గ్రామంలో కూడా రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. గడుఓకుర్తి పంచాయితీ దోనెల పాలెం, గొబ్బిలమడుగు గ్రామాల్లో రెవిన్యూ గ్రామసభలు సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన జరిగాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, యంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, తహశీల్దారు సత్యనారాయణ, విఆర్వో సరస్వతి, సర్వేయర్ శ్రీధర్, బీట్ ఆఫీసర్ నరేష్, స్థానికులు పాల్గొన్నారు. రెవెన్యూ గ్రామసభలు నిర్వహించే తేదీలు వివరాలు ఇలా ఉన్నాయి. 16న జి.కొత్తపల్లి, వంచంగి, లాగరాయి, 17న ఓగిపాలెం, ఓకుర్తి, అనంతగిరి, ముంజవరప్పాడు గ్రామాలు, 18తేదీన అమినాబాద్, కరుదేవపాలెం, కొండలింగంపర్తి, 19న బలిజిపాడు, మారేడుబాక, బోనంగిపాలెం, గడుఓకుర్తి, 20న రెవటిపాలెం, గింజర్తి, సింగంపల్లి, 21న అప్పన్నపాలెం, వనకరాయి, జడ్డంగి, 23న కింద్ర, జీలుగులు పాడు, చికిలింత గ్రామాలు, 24న శరభవరం, దూసరపాము, 26న సుబ్బంపాడు, ఎర్రంపాడు, బోర్నగూడెం, చెరుకుంపాలెం, 27న దాకరాయి, కొండపల్లి, మర్రిపాలెం, వెలగలపాలెం, 28న కేశవరం, లోదొడ్డి, 30న ధమనపాలెం, సూరంపాలెం గ్రామాలు, 31న జి.శరభవరం, ఉర్లాకుల పాడు, జనవరి 2న లబ్బర్తి, నెల్లిమెట్ల, 3న పాకవేల్తీ, పూదేడు, 4న డి.మల్లవరం, 6న అమ్మిరేకుల, కిమ్మలగెడ్డ, 7న ముర్లవానిపాలెం, 8న బడదనాంపల్లి, 9న రాజవొమ్మంగి, 10న బొడ్లగొంది, తాళ్లపాలెం, బోయపాడు గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయి.

## జీతంతో ముడిపెట్టిన ఫేషియల్ హాజరును మినహాయించాలి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 13, ప్రభాతవార్త



ఫేసియల్ హాజరుతో గ్రామ సచివాలయం ఉద్యోగులకు జీతలతో ముడిపెట్టిన హాజరు మినహాయించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవో ప్రేమ్ సాగర్కు 16 గ్రామ సచివాలయం ఉద్యోగులు వినతిపత్రం ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు త్రినాధరావు మాట్లాడుతూ జీతల ముడిపెట్టిన హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని, మండల కేంద్రం నుంచి సచివాలయాలు 20 నుంచి 25 కిలోమీటర్లు ఉందని సాయంత్రం ఐదు గంటలకు హాజరు వేసుకొని వచ్చేటప్పటికి రాత్రి 8గంటలవుతుందని ఆయన అన్నారు. ఈ ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని జీతలతో ముడిపెట్టిన హాజరును వెంటనే మినహాయింపు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 16గ్రామ సచివాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై త్రిసభ్యకమిటీ

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



మండలంలో పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను మండల విద్యాధికారి పర్యవేక్షణలో త్రిసభ్య కమిటీ సభ్యులు శుక్రవారం తనిఖీలను నిర్వహించారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల, రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫర్నీచర్, గదులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను చూసారు. ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఓలు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వారాతి శైలజ, ఎస్.రమేష్ బాబు, సుబ్రమణ్యేశ్వరి, దినకర్, గోపాలకృష్ణ, సి.ఆర్పీలు సి.హెచ్.సతీష్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారానికే సదస్సులు..!

కొయ్యూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా పేరుకుపోయి ఉన్న భూ సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులు ప్రజలకు చక్కటి వేదిక అన్నారు. మండలం కేంద్రమైన రాజేంద్రపాలెంలో తహసీల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్, స్థానిక సర్పంచ్ పిటాసింహాచలం, కూటమి నాయకుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలు వచ్చిన వివిధ సమస్యలను విన్నవించి, పరిష్కారం చేయాలంటూ కోరారు. అనంతరం సదస్సులో ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తుందని వీటి ద్వారా శాశ్వత పరిష్కారం అయ్యేందుకు ఏదోఒక సదవకాశంగా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రసాద్ అన్నారు. తహశీల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి, ఆర్ఎస్డి టి.అప్పన్న, ఆర్ఐ దొర, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మాజీ ఎంపీపీ గొలుసింగి సత్యనారాయణ, వై.వరహాలబాబు. ఎస్కెబి ఖాన్, మేడిబోయిన చిన్న, సచివాలయం సిబ్బంది, విఆర్ఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి..



నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మార్చినెలలో జరుగనున్న పదవతరగతి పరీక్షల లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని స్థానిక మండల విద్యాశాఖాధికారులు వేమగిరి నూకరాజు, కె.నరేష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌ను వారు ఆకస్మికంగా సందర్శించారు. వివిధ అంశాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. ముందుగా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి స్ఫూర్తిదాయకమైన విషయాలను వారికి తెలియజేశారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టించారు. సెలవు రోజులలో నిర్వహించే తరగతులకు అందరు విద్యార్థులు తప్పనిసరిగా వచ్చి ఉపాధ్యాయులు చెప్పే అంశాలను ఆకళింపు చేసుకోవాలన్నారు. పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులు,చోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాల గ్రంథాలయం విద్యార్థులు ఏ మేరకు ఉపయోగిస్తున్నారో విద్యార్థులను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అందరికీ హెూలిస్టిక్ కార్డులను ఇచ్చారో లేదో అడిగి తెలుసుకున్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రిజిష్టర్‌లను పరిశీలించారు. విద్యార్థుల అందరికీ చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సెలవురోజులలో నిర్వహించే పాఠశాలలలో తరగతులకు అధికారులు సందర్శించే అవకాశం ఉందని అందరూ వచ్చేలా చూడాలన్నారు. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వెనుకబడిన విద్యార్థుల ను గుర్తించి అదనపు తరగతులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వీటికి సంబంధించిన రికార్డులను అధికారుల సందర్శనలో చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు పాల్గొన్నారు.

## జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్పం

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి విచ్చేసిన ఏఎస్ఐ వీర రెడ్డి, కానిస్టేబుల్ మట్ట శ్రీనులు సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు విద్యార్థులు మత్తు పదార్థాలకు ఏ విధంగా లోనై బానిసలుగా తయారగుచున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు వినియోగ సంఘటనలు జరిగితే ఈ సెల్ నెంబర్ కు 9392918196 సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు బొడ్డేడ సత్యనారాయణ, కేఆర్ఏ నాయుడు మహిళా పోలీసులు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదవండి.. తల్లిదండ్రులు తలెత్తుకునేటట్లు చేయండి..

నక్కపల్లి /ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడి సమాజంలో తల్లిదండ్రులు తలెత్తుకునేటట్లు చేయాలని స్వేరోస్ సంస్థ మాజీ ఉపాధ్యక్షులు కే.కనకరాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కే.కనకరాజు, జి.రమేష్, లక్ష్మి జి.నిరీక్షణలు కలసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కనకరాజు మాట్లాడుతూ సమాజంలో జరుగు తున్న మోసాలు అరాచకాలు పైన వారు మాట్లాడుతూ ఎటువంటి మోసాలకు గురి కావద్దని ఈరోజు ఆన్లైన్ మోసాలు ఎక్కువై పోయాయని, వాటిపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లు లోను కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సమాజంలో చిన్న



చిన్న ఆకర్షణలకులోనై జీవితాలు నాశనం చేసుకోవద్దని, జీవితాలను బంగారు భవిష్యత్తుగా తీర్చి దిద్దుకోవాలని, అది మన చేతిలోనే ఉందని అన్నారు. 20సం.లు కష్టపడితే 80సంవత్సరాలు మంచి జీవితాన్ని పొందగలుగుతారని చెప్పారు. మాయమాటలకు గురికావద్దని కోరారు అనంతరం గురుకుల పాఠశాలకు పాఠశాల అభివృద్ధికి సహకరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు అవసరమైన వాటర్ ఫిల్టర్స్ ను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెబుతూ సంస్థ ప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆ.. విద్యార్థిని జీవితంలో ఆనందం..

ఎలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



ఎవరూ లేకపోయినా ఆ దేవుడు ఎవరోక్క ఒకర్ని వారికి తోడుగా ఉండేటట్లు వారికి అన్ని విధాలుగా సహకరించేటట్లు ప్రధానంగా ధైర్యం కల్పించినట్లు ఎవరు సిద్ధపడుస్తారో అనడానికి ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న శ్రావణికి సర్వోస్ సంస్థ అండగా నిలబడింది..! ఆ సంస్థ ప్రతినిధులు కే. కనకరాజు, జి.రమేష్, కే.ఎస్. లక్ష్మి, జి.నిరీక్షణ్ 8 సంవత్సరాలుగా దత్తత తీసుకొని ఈ పాఠశాలలో చదివిస్తున్నారు. ఈ మేరకు ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యం ఇతర ఉపాధ్యాయులు కలిసి ఆమె పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## జీవన విధానంలో మార్పే.. పేదరిక నిర్మూలన

గొలుగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త



పేదరిక నిర్మూలనకు జీవన విధానంలో మార్పే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో మేరీ రోజు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆరోగ్యశాఖ, సచివాలయ పంచాయతీరాజ్, ఐకెపి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఎందుకు సిబ్బంది గ్రామాల్లో జీవన విధానంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు వాటిని మెరుగుపరచేందుకు తీసుకోవలసిన చర్యలపై అధ్యయనం చేయాలన్నారు. ప్రభుత్వాలు అలాగే ప్రవేశపెట్టిన పది సూత్రాలు అమలు విధానానికి నాంది పలకాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇల్లు, సురక్షితమైన తాగునీరు, స్వయం ఉపాధి ఉపాధి కల్పన, మెరుగైన నీటి వసతి, విద్యా,వైద్యం తదితర అంశాలను పూర్తిస్థాయిలో పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ఇస్తున్న శిక్షణను ధనంగా వినియోగించుకోవాలన్నారు.ఏపిఎం కరుణనిధి, పిహెచ్‌సి శ్రీనివాసరావు, అంగన్వాడీ సూపర్వైజర్లు సత్యవతి, సత్య శ్రీ శిక్షణ తరగతులు నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు.

## 14 నుంచి 20 వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు


నర్సీపట్నం, డిసెంబర్ 13,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) వివిడి. రామకృష్ణారావు శుక్రవారం తెలిపారు. 14న అనకాపల్లిలో కలెక్టర్ చేతుల మీదుగా ఈ ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభిస్తామన్నారు. 15న ఇంధన పొదుపుపై స్వయం సహాయక బృందాలకు అవగాహన కోసం వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. 16న నర్సీపట్నం మండలం వేములపూడి మోడల్ స్కూల్ విద్యార్థులకు, చోడవరం కస్తూర్బా గాంధీ విద్యార్థులకు ఇంధన పొదుపు అవశ్యకతపై చిత్రలేఖన పోటీలు జరుగుతాయన్నారు. 17న ఇంధన పొదుపు కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే 18న ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలు పంపిణీ, ముఖ్య కూడళ్లలో విద్యుత్ పొదుపు బ్యానర్ల ప్రదర్శన, 19న గ్రామాల్లో కళాజాత ప్రదర్శన, ఉంటుందన్నారు. 20న చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం అయి వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## సచివాలయ ఉద్యోగులపై కాకి గోవింద రెడ్డి వ్యాఖ్యలు సరికావు..

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులపై విశాఖపట్నం జీవీఎంసీ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి వ్యాఖ్యలు సరికావని సచివాలయ ఉద్యోగులు ఖండించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గోవిందరెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న తమపై చులకన భావనతో దూషించడం తగదన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు సులభతరం అవుతున్నాయని సచివాలయ ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి ముందుకు వస్తున్నారని తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలో దేవరపల్లి, లక్కవరపుపేట పంచాయతీలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ గ్రామాలలో భూ సమస్యలు పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయని వాటిని పరిష్కరించుకోవడానికి రైతులు భూ సమస్యలను అర్జీల ద్వారా తెలియజేస్తున్నారన్నారు. దేవరపల్లి పంచాయతీలో మంగలపాలెం గ్రామంలో భూములు కలిగిన రైతులకు ఎన్నో ఏళ్లుగా వెబ్లాండ్‌లో నమోదు కాలేదని అందువల్ల రైతులు ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారని తెలిపారు. రెవెన్యూ సదస్సు మొదటి రోజున భూ సమస్యలు అర్జీల రూపంలో వెల్లువెత్తాయని చెప్పారు.రైతులు తెలిపిన భూ సమస్యలు 30 రోజుల్లో పరిష్కారం చేస్తామని తహశీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో ఎక్కువగా వెబ్లాండ్ నమోదు,మ్యుటేషన్ సమస్యలు గుర్తించామని తెలిపారు.కొడిసింగి, ఎర్ర చెరువులు, తూరు మామిడి, సంపంగి గొంది గ్రామాల రైతులు లక్కవరపేటలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు తెలియజేసారని తెలిపారు. భూ సమస్యలపై దరఖాస్తు ఇచ్చిన వెంటనే సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసి రైతులకు రసీదులు ఇచ్చి భూ సమస్య పరిష్కార చర్యలు చేపడుతున్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుంటున్నారని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలసుందరం బాబు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమ్మంతి సత్యనారాయణ, ఆర్ఐ మహాదేవ్, దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు, టిడిపి పార్టీ నాయకుడు మొట్టడం రామకృష్ణ, వీఆర్వోలు భారతి, మేఘశ్యామ్, వీఆర్ఏ పసుపులేటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఆశ్రమ పాఠశాల పర్యవేక్షణ..

పాడేరు,డిసెంబర్13, ప్రభాతవార్త



: ఐటీడీఏ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వివిధ పాఠశాలలను పర్యవేక్షించి విద్యార్థుల స్టడీ హావర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూం నుండి విద్యార్థుల స్టడీ హావర్‌ను పరిశీలించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్.రజిని ఆదేశించారు.

## విద్యార్థిని మృతికి స్కూల్ హెచ్‌ఎం, వార్డెన్ నిర్లక్ష్యమే కారణం..



పాడేరు, డిసెంబర్13,ప్రభాతవార్త

తాటిపర్తి స్కూల్ 9వ తరగతి చదువుతున్న మర్ల సత్యవతి గత ఐదు రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఈరోజు ఉదయం చోడవరం ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందింది. ఐదు రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ స్కూల్లో దొర్లు దొర్లు ఏడుస్తున్న కనీసం స్కూల్ యాజమాన్యం పట్టించుకోకుండా, విద్యార్థినికి దయ్యం పట్టిందని, కొట్టినటువంటి వార్డెన్, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్‌ఎం ను తక్షణమే సస్పెండ్ చేసి మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ మర్ల సత్యవతి సోమవారం నుండి కడుపునొప్పితో బాధపడుతున్నప్పటికీ కనీసం స్కూల్ యాజమాన్యం పట్టించుకోకుండా, ఆసుపత్రుల్లో చేర్పించ కుండా విద్యార్థినికి దెయ్యం పట్టిందని వార్డెన్ కొట్టడంతో, హెచ్‌ఎం నిర్లక్ష్యంతోనే విద్యార్థిని మృతి చెందిందని, వారన్నారు తమ కూతురు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న తల్లితండ్రులు స్కూలుకి రావడంతో పరిస్థితి విషమించటంతో నిన్న 11గంటల సమయంలో మాడుగుల ఆసుపత్రికి తీసుకువెళ్లాగా మేమేం చేయలేము అని చేతులెత్తయగా, శుక్రవారం ఉదయం చోడవరం ప్రైవేట్ ఆస్పత్రిలో ఉదయం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ తమ కూతురు మృతి చెందిందని, ఇంత జరిగినా కూడా కనీసం ఆసుపత్రిలో కూడా స్కూల్ యాజమాన్యం రాలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. కేవలం పాడేరు ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు రోజురోజుకీ విద్యార్థుల మరణాలు సంఖ్య పెరుగుతుందని, కనీసం ఎందుకు చనిపోయారో విచారణ చేయాలని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని వారన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వార్డెన్, హెచ్‌ఎంలపై తక్షణమే అనకాపల్లి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ, గిరిజన సమాఖ్య నాయకులు పాంగి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. షాడో పరిపాల గురించి.. అక్రమ కలెక్షన్ల గురించి..

## హత్య రాజకీయాల గురించి మాజీలు నీతులు చెప్పడం విడ్డూరం..

చింతూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



గత 10 సం.గా రంపచోడవరం నియోజక వర్గంలో షాడో పరిపాలన చేసింది ఎవరో? అక్రమ కలెక్షన్లు చేసిందో ఎవరో? హత్య రాజకీయాలు చేసిది ఎవరో? నియోజవర్గ ప్రజలకు తెలుసునని, ఏనాడూ నియోజవర్గ సమస్యలు పరిష్కారాల కోసం తాము అధికారంలో ఉన్నప్పుడు శాసన సభలో మాట్లాడిన దాఖలు లేని మాజీ ఎమ్మెల్యే, పని చేస్తున్న అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్‌ని విమర్శ చేయడం దొంగే దొంగ అన్నట్టు ఉందని.మా ఎమ్మెల్యే వెనుక ఎవరు షాడోలు లేరని, గతంలో షాడోల పరిపాలన సాగించి అదే భ్రమలో ఉండి షాడో పరిపాలన సాగుతుందని విమర్శ చేయడం మీకే చెల్లుబాటు అవుతుందని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎల్లా చిన్నారెడ్డి ఒక ప్రకటన విమర్శించారు. నిఖార్సయిన ఆదివాసీ బిడ్డ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ వెనుక షాడో ఎవరు లేరని.. భారతీయ సాంప్రదాయం ప్రకారం భార్య భర్తతో ఉండటం అనాదిగా వస్తున్న ఆచారం. విమర్శలతో అభివృద్ధిని అడ్డుకోవాలి అని చూస్తే నియోజకవర్గ ప్రజలు గుణపాఠం చెప్పుతారు. షాడో పరిపాలన,హత్య రాజకీయాలు, అధికారులను ఇళ్లకు పిలుపించుకొని బెదరుపులకు దిగడంకు కాలం చెల్లిందని గతం కంటే భిన్నంగా పరిపాలన సాగుతుంది. మీ షాడో పరిపాలన, అక్రమ కలెక్షన్, హత్య రాజకీయాల పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడింది అభివృద్ధి కొరకే.. తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు మీ షాడోలు బెదిరిపోవాలి తప్ప నిఖార్సయిన ఆదివాసీ బిడ్డ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ బెదరు, కావున విమర్శ మాని. నియోజకవర్గ అభివృద్ధి అడ్డుకునే కుట్రలు మనలని తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఒక ప్రకటనలో హితవు పలికారు.

## బాల్య వివాహాల నియంత్రణకు కమిటీ సభ్యులు సమర్థంగా పనిచేయాలి..

చింతపల్లి,డిసెంబర్ 13, ప్రభాతవార్త



గ్రామాల్లో బాల్యవివాహాల నియంత్రణకు కమిటీ సభ్యులు సమర్థవంతంగా పనిచేయా లని స్థానిక ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి చైల్డ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను నష్టాలను మండల గ్రామస్థాయి కమిటీ సభ్యులు ప్రజల్లోకి తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల బాలిక ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా మాత శిశు మరణాలు కూడా సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వివాహ వయస్సు నిండిన యువతీ యువకులకు మాత్రమే పెళ్లి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు ఏర్పాటు చేస్తుంటే అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ మరియు మహిళా పోలీసు ద్వారా సమాచారం తెలుసుకునే విధంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు జరుగుతుంటే ముందుగా తెలుసుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయాలని ఎట్టి పరిస్థితు ల్లోనూ బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ జీ.వి.రమణి, ఏటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి, ఏసిడిపి ఓ రామలక్ష్మి పాల్గొన్నారు.

## మూడు నెలల శిశువు మృతిపై ఐసీడీఎస్ అధికారుల విచారణ

చింతపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని మామిడిపల్లి గ్రామంలో మూడు నెలల శిశువు మృతిపై ఐసిడిఎస్ అధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనాలకు స్పందించిన ఐసిడిఎస్ సిడిపిఓ జివి రమణ, స్థానిక సర్పంచ్ సోమరత్నంతో కలిసి మామిడిపల్లి గ్రామాన్ని సందర్శించారు. చిన్నారి మృతిపై శిశువు తల్లి వంజరి ఈశ్వరి, తండ్రి గణపతి కుటుంబ సభ్యులను సిడిపిఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల శిశువుకి ఉదయం వ్యాక్సిన్ వేయడం జరిగిందని సాయంత్రం వరకు శిశు ఉత్సాహంగా ఆడుకుందన్నారు. శిశువుకి జ్వరం వచ్చిందని సాయంత్రం దిష్టి తీసి సాంప్రదాయ వైద్యం చేశారన్నారు ఈ కారణంగానే శిశువు తీవ్ర అస్వస్థకు గురై మరణించినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. శిశువు మృతికి సంబంధించి పూర్తి వివరాలు వైద్యాధికారి విచారణలో తెలుస్తుందన్నారు. గిరిజనులు చిన్నారులకు పసర మందులు వంటివి పట్టడం నాటు వైద్యం చేయడం వంటివి చేయరాదన్నారు. అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకుని వచ్చి మెరుగైన చికిత్స అందించాలన్నారు. చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులు ఉన్నారని ప్రభుత్వ వైద్య సేవలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేగాని మూఢనమ్మకాలతో పసరు మందులు వంటివి వాడి ప్రాణాల మీదకు తెచ్చుకో రాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రామలక్ష్మి సూపర్వైజర్ గౌహర్ ఉన్నిసా బేగం పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలకు జేకె చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం

చింతూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మూడు రాష్ట్రాల స్థాయిలో క్రికెట్ పోటీలకు చింతూరుకు చెందిన జెకే చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ పోటీలను చింతూరు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, జెకె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఏపీ తెలంగాణ ఛత్తీస్గఢ్ ఒరిస్సాలకు చెందిన సుమారు 72 జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేల రూపాయలు నగదు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేల నగదును అందించనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి చింతూరు ఎఎస్పి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ అందరూ గెలవాలని ఆడండి కానీ, ఎలాగైనా గెలవాలని చీటింగ్, గొడవలు చేయవద్దని, టోర్నిలో క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తిని చాటి అందరూ మంచిగా ఆట ఆడాలని, తాను కూడా సమయం దొరికితే కలిసి ఆడటానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. టోర్ని నిర్వాహకులు ఇలాంటి టోర్ని ప్రారంభించి యువత ని ప్రోత్సహించి నందుకు వారిని అభినందించారు. జెకెసిటి చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ చింతూరు డివిజన్, ఒరిస్సా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి పాల్గొంటున్నా క్రీడాకారులు అందరూ మంచిగా ఆట ఆడాలని క్రీడాకారులను ప్రోత్సాహించడానికి ఇలాంటి సీజన్‌లు మును ముందు మరెన్నో నిర్వహిస్తామని క్రీడాకారులకు నా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుంది అని క్రీడలతో పాటు విద్యలో కూడా వారు రాణించి ఉన్నత శిఖరాలు చేరాలని దానికోసం నావంతు సహకారం అందిస్తానని యువత ఎవ్వరు గంజాయి, గుట్కా, నాటుసారా లాంటి చెడు వ్యాసనాల దరిచేరవద్దని, తాగేవారు ఉంటే వ్యసనం దూరం చేయడానికి నేను ఉచితంగా వైద్యం చేస్తానని తెలిపారు.టోర్ని నిర్వహణకు సహకరిస్తున్న చింతూరు యూత్ వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నిర్వహణ మంచిగా జరిపాలని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు చిట్టిబాబు పాయం వెంకయ్య మడివి రాజు జల్లి నరేష్, సురేష్ చౌదరి, సీఐ దుర్గారావు, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..

చింతపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

భూమి సమస్యలపై గిరిజనుల నుంచి వచ్చిన ఆర్జీలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్థానిక తహశీల్దార్ బి.రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లంబసింగి, గొందిపాకలు పంచాయతీ పరిధిలో ఎర్రవరం, దిగువుపాకులు, భీమనపల్లి, ఆసరాడ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నాలుగు గ్రామాల్లో వివిధ భూముల సమస్యలపై 67 ఆర్జీలు వచ్చాయన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రెవిన్యూ సదస్సులు వివిధ సమస్యలపై ప్రజలు నేరుగా ఆర్జీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. గిరిజనులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపదాహసిల్దార్ రాజకుమార్ పాల్గొన్నారు.

## రేపు దుర్గాదేవి ఆలయంలో నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

కూనవరం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



కూనవరంలో ఉన్న దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రోజున నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠంచనున్న ధ్వజస్తంభాన్ని శుక్రవారం రోజున మేళ తాళాలతో నగర ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా రెండు రోజుల పాటు వేద పండితులు హెూమాలను నిర్వహించడం జరుగుతోంది. ఆదివారం ఉదయం 8:30గంటల సమయంలో విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి పుట్టింటి ఆడపడుచులు తరలిరానున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భవానీలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం..

పాడేరు, డిసెంబర్13, ప్రభాతవార్త



జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. జిల్లాలోని 16 మండలాలలో పాడేరు డివిజన్ పరిధిలోని అనంతగిరి, అరుకువ్యాలీ, డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జి.కె. వీధి, కొయ్యూరు, రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం, రాజవొమ్మంగి, వై.రామవరం, మారేడిమిల్లి, అడ్డతీగల మండలాల్లో ఉన్న 84 నీటి వినియోగ దారుల సంఘాలకు అసాధారణ సర్వసభ్య మండలి సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు జిల్లా నిర్దేంచిన గ్రామాలలో నిర్వహిస్తున్న సమావేశ వేదిక వద్దకు ఉదయం 8గం.కు చేరుకోవాలని తెలిపారు. ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులను ఎన్నుకుంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3గంటల నుండి 5గం. వరకు నీటి సంఘాల అధ్యక్షులను ఉపాధ్యా క్షులను ఎన్నుకోవడం జరుగుతుంద న్నారు. నీటి సంఘం ఓటు హక్కు కలిగిన భూ యజమానులు అసాధారణ సర్వ పరిధిలో సభ్య సమావేశంలో పాల్గొనాలని కోరారు.

## ప్రవేటు ఉపాధి అవకాశాల్లో శిక్షణకు అర్జీలు చేసుకోండి..



రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త

నిరుద్యోగులు, ఉపాధిహామీలో 100 రోజులు పూర్తిచేసుకొన్నవారికి ప్రవేటు సంస్థలులో ఉపాధి కల్పనకు నాలుగు నెలలు పాటు ఉచిత శిక్షణ, వసతిని కల్పించడం జరుగుతుందని సీడ్ ఏ.పి ట్రెయినర్ రవికుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం డి.మార్ట్, వంటి వాటిలో నెలసరి వేతనం ద్వారా ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. పదోతరగతి నుండి డిగ్రీ వరకూ చదువుకొన్నవారు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో శనివారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంకు హాజరు కావాలని.తెలిపారు. సాయంత్రం వరకూ అర్జీలు స్వీకరించడం. జరుగుతుందని వెల్లడించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు 6300108185, 9491585971కు మరిన్ని వివరాలను తెలుకోవచ్చునని అన్నారు.

## 'నవనిర్మాణ సమితి' మంచినీటి ట్యాంకుల ప్రారంభం

కొయ్యూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల పంచాయతీలో విశాఖజిల్లా నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో నిర్మించిన మంచినీటి ట్యాంకులను శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ పరిధిలో చౌడుపల్లి, లోయలపాలెం గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంక్స్‌ని స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీమతి కరుణ, ఆర్డబ్ల్యూఎస్ జెయి, సాయి కృష్ణ, నవ నిర్మాణ సమితి ప్రాజెక్ట్ మేనేజర్ సన్యాసిరావు, ఏడ్వాకసి మేనేజర్ రవికుమార్, టెక్నికల్ డైరెక్టర్ వేణు గోపాల్, సిబ్బంది, వార్డ్ సభ్యులు సాగిన సంజీవ్, ఎంపీటీసీ వంతలనారాయణ, రెండు గ్రామాల పెద్దలు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అమరావతిలో రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశం ముగింపు రోజైన శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుతో ఫోటో దిగిన దృశ్యం. ( ప్రభాతవార్త, పాడేరు)


यूनियन बैंक | యూనియన్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్-2 బ్రాంచ్ (06081)
డి.నెం. 26-15-150, గ్రౌండ్ ఫ్లోర్, ఎవిఎన్ కాలేజ్ డౌన్, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం-530001.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 20.12.2024 శుక్రవారం మ।। 3.00 గం।।లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం మెయిన్-II బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియచేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 060816540000514 | అదత్ర నాగరాజు, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, శ్రీ సై రామ్ అవెన్యూ, రామకృష్ణనగర్, విశాఖపట్నం-530016 | 60.20 గ్రాములు |
| 060816540000515 | | 71.0 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 20.12.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "విశాఖపట్నం మెయిన్-II బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 13.12.2024 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 8457809033

పార్వతీపురం మన్యం విజయనగరం 25 Glorious years వార్త

## రాజకీయ నిరుద్యోగంతో వైసిపి ఆకలి కేకలు : ఎమ్మెల్యే

చీపురుపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



రాజకీయ నిరుద్యోగులగా మారిపోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువంటి పని లేక రైతు సమస్యల పేరుతో ఆకలి కేకలు వేస్తున్నారంటూ ఎమె మ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఎద్దేవా చేశారు. శుక్ర వారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. రైతు సమస్యలపై పోరాటం జరుగుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఎన్నడూ రైతుల కష్టాలను పట్టించుకున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి పైల బలరాం, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జియో సంస్థ రామకృష్ణకు ఘనంగా సన్మానం




శృంగవరపుకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఎస్.కోటకు చెందిన జియో, సిమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు న్యాయవాది బొబ్బిలి రామకృష్ణను విశాఖలోని గీతం యూనివర్సిటీలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విశాఖపట్నం గీతం విశ్వ విద్యాలయంలో నిర్వహించిన 16వ జాతీయ గిరిజన సమ్మేళనం ముగింపు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండు దశాబ్దాలుగా పర్యావరణం, ఆరోగ్య రంగాల్లో జియో, సిమ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో చేస్తున్న సేవలకు గుర్తింపుగా రామకృష్ణకు దుశ్శాలువాలు, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు ఆన్సుమన్ ప్రసాద్ దాస్, కేంద్ర హోం మంత్రిత్వశాఖ సెక్షన్ అధికారి దినేష్ కుమార్ మీనా, ఇన్‌స్పెక్టర్ వేరేంద్ర సింగ్, కడప జిల్లా అధికారి కె.మణికంఠ, విశాఖ ఉమ్మడి జిల్లాల అధికారి జి.మహేశ్వరరావు, గీతం విశ్వవిద్యాలయం ఎస్.ఎస్.ఎస్ పొగ్రాం సమన్వయకర్త డాక్టర్ ఎస్. పి.జి.రెడ్డి, పొగ్రాం అధికారి డాక్టర సంసుద్దీన్, రాష్ట్ర విద్యుత్ క్రమబద్దీకరణ కమిటీ సలహాలు కె.వి.రమణ, ఎస్.యు.జి.ఐ జర్నలిజం స్కూల్ వైస్ చైర్మన్ ఎస్.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎలక్రికల్ సబ్ స్టేషన్ ఎఈగా కోటేశ్వరరావు

కురుపాం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



కురుపాం మండల కేంద్ర విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఎలక్ట్రికల్ ఏఈగా వై.కోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం గంలో పని చేసిన ఏఈ నుంచి కోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. సబ్‌స్టేషన్ పరిధిలో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన అన్నారు.

## పేదరికం లేని గ్రామాలుగా తయారు చేయాలి



దత్తిరాజేరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

పేదరికం లేని గ్రామ పంచాయతీలు అభివృద్ధి చేయాలని రాష్ట్ర పరిశీలకుడు కె.నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అబివృద్ధి లక్ష్యాలపై రెండో రోజు శిక్షణా తరగతులు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా తరగతులో నేర్చుకున్న 15వ అంశాలను గ్రామాల్లో అమలు చేసి అభివృద్ధి పరిచే విధంగా సర్పంచ్‌లు కార్యదర్శులు వివిధ శాఖాధికారులు అందరూ గ్రామాల అభివృద్ధి ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు. ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని సామాజిక భద్రత పచ్చదనం పరిశుభ్రత కలిగిన గ్రామాలుగా తయారు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్, ఈవోపిఆర్‌డి వాణిశ్రీ, ఆర్‌డబ్యూఎస్ జెఈ కార్తీక్, సి.హెచ్.ఓ మురళిఎంఎటిలు జగన్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కదంతొక్కిన వైసిపి

పార్వతీపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వై.ఎస్ జగన్ పిలుపునందుకుని గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్నదాతలకు అండగా నిలుస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు శత్రుచర్ల పరిక్షిత్ రాజ్ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా గల వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, రైతన్నలందరితో ఐటిడిఎ పెట్రోల్ బంకు వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకుని కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే తామంతా రైతుల పక్షాన నిలుస్తూ సామరస్యంగా ప్రజాస్వామ్య వాదంగా జిల్లా అధికారులకు రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించేందుకు మాత్రమే వచ్చామని తాము ఎలాంటి దౌర్జన్యాలకు, మరి ఇతర అశాంతి కార్యక్రమాలు చేయడానికి రాలేదని పోలీసు అధికారులకు వైసిపి నేతలు వివరించడంతో కాసేపు పోలీసు వారిని లోపలకు అనుమతించడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీ చేరుకున్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అంతా కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ శోభికకు రైతు సమస్యలను వివరిస్తూ కూటమి ప్రభుత్వం నాడు అధికారంలోకి వస్తే అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద ఏడాది 20 వేల రూపాయలు ఇస్తామని చెప్పారని ఆ సహాయం తక్షణం అమలు చేయాలని, అలాగే రైతులకు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు సభ్యుడు గుమ్మ తనూజారాణి, ఎమ్మెల్సీ సభ్యుడు పాలవలస విక్రాంత్, మాజీ ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి, మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయ కళావతి, అలజంగి జోగారావు, మాజీ టిడ్కో మాజీ చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ వైసిపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడి ముగ్గురు వ్యక్తులు అరెస్టు


రామభద్రపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



మండలంలో కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపడుతూ ఒక లారీ, రెండు బోలెరో వాహనాల్లో గంజాయిని ఒడిశా రాష్ట్రం నుంచి మధ్యప్రదేశ్‌కు తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, 810 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లుగా బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీనివాసరావు శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొట్టక్కి వద్ద గంజాయి నియంత్రణకు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో గురువారం ఉదయం కొట్టక్కి చెక్‌పోస్టు వద్ద బొబ్బిలి రూరల్ సి.ఐ కె.నారాయణరావు రామభద్రపురం ఎస్.ఐ వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీస బృందం వాహన తనిఖీలు చేపడుతుండగా ఒడిశా రాష్ట్రం కోరాపుట్ నుంచి లారీలో, మరో రెండు బొలెరో వ్యాన్లతో గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుబడిన మూడు వాహనాల్లో 810 కిలోల గంజాయి ఉన్నాయన్నారు. బొలేరో వాహనాలకు నిందితులు ఫేక్ నెంబర్లు పెట్టినట్లుగా వాహనానికి ముందు పోలీసు బోర్డు కూడా ఏర్పాటు చేసినట్లుగా విచారణలో వెల్లడైందన్నారు. హుకుం సొలంకి, అనిల్ సొలంకి, జ్యోతి భూషణ్ బెహారా అను వ్యక్తులను అరెస్టు చేశామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి రూరల్ సి.ఐ నారాయణరావు, రామభద్రపురం ఎస్.ఐ వి.ప్రసాదరావు, బూర్జవలస ఎస్.ఐ రాజేష్, కానిస్టేబుళ్లు విమల, ప్రకాశ, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది డిఎస్పీ పి.శ్రీనివాసరావు అభినందించారు.

## తపాలా సేవలను ప్రజలు వినియోగించుకోవాలి : జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన పథకాలను, సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తపాలా శాఖ జిల్లా సూపరింటెండెంట్ కొల్లూరు శ్రీనివాస్ అన్నారు. నెల్లిమర్లలోని సబ్ పోస్టాఫీసును ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పి.ఎల్.ఐ, ఆర్‌పిఎల్ఐ బీమా పాల సీల గురించి ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో అనేక సేవలు ప్రవేశ పెట్టి గ్రామీణ ప్రాంతాల కు అందజేస్తున్నదని అన్నారు. ఎస్‌పిఎంలు, సిబ్బంది ప్రజలకు వివరించి తపాలా శాఖ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తపాలా శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. తపాలా శాఖ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. సబ పోస్టుమాస్టర్ జి.ఎర్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వినతులు అందించిన సమస్యలు పరిష్కరించాలి



గరివిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వినతులు అందించి సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజానీకానికి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మందిరవలసలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. 54 విభాగాల్లో రెవెన్యూ శాఖ కీలకమైందని అధికారులు వినతులపై తక్షణమే పరిష్కారానికి చొరవ చూపుతారన్నారు. గత వైకాపా హయాంలో కాళ్లరిగేలా సమస్యలు పరిష్కారానికి అధికారులు చుట్టూ తిరిగే వారన్నారు. ధాన్యం బియ్యం ఒక్కరోజు వ్యవధిలోనే రైతు ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. గతంలో జమాబందీ ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యేవని, ప్రస్తుతం అనేక పేచీలు వస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులకు ఉద్యోగంతో పాటు బాద్యతలు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైలబలరాం, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సారేపాక సురేష్, ఆర్డీవో వి.సత్యవాణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.రాజేశ్వరి, తహశీల్దార్ చింత బంగార్రాజు, గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు

పాచిపెంట, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రైతులు భూ సమస్యలు పరిష్కరించేందుకై రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ డి.రవి అన్నారు. మండలంలో గల వారం రోజులుగా నిర్వహిస్తునన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా కేరంగి పంచాయతీలో కేరంగి, కొండమోసూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ డి.రవి, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖరరావులు రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు కొండమోసూరు రెవెన్యూ సదస్సులో ఉమ్మడి జిల్లా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహచలం, కేరంగి, తుమరపల్లి, మిలియాకంచూరు, సర్పంచ్‌లు తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు ఆర్జీలు అందజేశారు. దశాబ్దాలుగా కాలంగా ఏజెన్సీ గిరిజన పంచాయతీలో మా తాతదండ్రులు నుంచి దశాబ్దాలు కాలంగా భూమిని సాగు చేస్తున్నామని సంబందిత రెవెన్యూ అదికారులు తమ సాగు చేస్తున్న భూములను పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు విన్నవించారు. భూ సమస్యలు పరిష్కరించాలని ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని ఆయన గిరిజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలో ప్రజాస్వామ్యం కూని

### దొడ్డి వారిన గెలవాలనుకోవడం సిగ్గు చేటు

మక్కువ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశు శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నియోజకవర్గంలోని సొంత మండలంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని పార్వతీపురం మన్యం జిల్లా సీపీఎం కార్యదర్శి కొల్లి గంగునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సంఘాల ఎన్నికలలో టీడీపీకీ తప్ప మిగిలిన వైసిపి, జనసేన, సీపీఎం పార్టీలకు నో డ్యూ సర్టిఫికేట్లు ఇవ్వకపోవడం దారాతి దారుణమని ఆయన విమర్శించారు. ఒక్కరోజు ముందు ఎన్నికలు ఉన్న నేపథ్యంలో శుక్రవారం రారతి ఆరు వరకు వేచి ఉన్నప్పటికీ స్థానిక తహశీల్దార్ షేక్ ఇబ్రహీం తమ కార్యాలయానికి రాకపోవడమే కాక రెవెన్యూ ఉద్యోగులను కూడా రాకుండా చేయడం దారుణమని విమర్శించారు. ఉద్యోగులు రాజకీయ నాయకుల వ్యవహారించి ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు ఇతర ఉన్నతాధికారులకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికలను వాయిదా వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అఅధికారంలో ఉండి అంత భయం ఎందుకు? కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రత్యేక ఎన్నికలలో పోటీ చేయడానికి భయపడుతూ ఉండటం పరోక్షంగా ఓటమిని అంగీకరించినట్టేనని మండల వైసిపి నాయకులు మావుడి రంగునాయుడు అన్నారు. నీటి సంఘం ఎన్నిలక్లో పోటీలో నిలబడితే ఒక్క టీసీని కూడా గెలవలేమన్నది టీడీపీ నాయకత్వానికి ముందు తెలుసునని అందుకే ఈ రకంగా దొడ్డి దారిన ఎంచుకున్నారని విమర్శించారు. శుక్రవారం తమ సానుభూతి పరులకు ఏ విధమైన నోడ్యూ సర్టిఫికేట్లు ఇవ్వకుండా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి వెళ్ళి పోవడం దారుణమన్నారు. ఇలాంటి పరిస్ి_ఉలు గతంలో ఎన్నడూ నెలకొనలేదని ఈ విధమైన ఒరవడికి దారి తీస్తే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలస ఉంటుందని టీడీపీ నాయకత్వానికి ఆయన హెచ్చరించారు. మంలంలోని ఏ ఎన్నికలు జరిగిన వైసిపి ఇదే విజయమని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటిచంఆరు. పార్టీ ఆదేశాల మేరకు తాము ఎన్నికలకు బహిఅస్కరిస్తున్నామని ఈ సందర్భంగా తెలపిఆరు. ఏదిఏమైన ఈ విధమైన చర్యలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### జనసేనాకు ఇవ్వని నోడ డ్యూలు ..

నీటి తీరువా చెల్లింపులకు ఆన్‌లైన్‌లో పేమెంటు చేయాలని చూసినప్పటికీ అవి పోవడంతో స్థానిక తహశీల్దార్‌ను ఆశ్రయించిన ప్రయోజనం లేకుండా పోయిందని కావాలనే దురుద్దేశ్యంతో నో డ్యూలు ఇవ్వకుండా చేశారని జనసేన నాయకులు పెంట తిరుపతిరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరుపై స్థానిక పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విధంగా ఎన్నికలు జరపటం చరిత్రలో లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి

మెరకముడిదాం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రైతులు సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామ సదస్సులు రైతులు లేక వెల వెల బోతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నాడు గర్భాం గ్రామంలో నిర్వహించిన సదస్సు అందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ సమావేశం తహశీల్దార్ అజురఫీజాన్ అధ్యక్షతన జరిగింది. అయితే ఈ సమావేశానికి కనీసం పట్టుమని నలుగురు ఐదురుగు రైతులు హాజరు కాకపోవడం విశేషమని చెప్పవ్చు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన సమావేశానికి రైతులు హాజరు కాకపోవడం అధికారులకే పరిమితమైంది. దీనికి కారణం అధికారులు నిర్లక్ష్యమే కారణంగా చెప్పవచ్చు. ఎందుకంటే ముందుగా రైతులకు సమాచారం లేనందువల్ల ఏ ఒక్కరూ రైతులు హాజరు కాలేకపోయారు. దీనికి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంనకు అధికారులు నిర్లక్ష్యం వహించం వల్ల రైతులకు అనుకోని విధంగా సమస్యలు పరిష్కారం జరగటం లేదు. గర్భాం సచివాలయం పరిదిలో ఆరు గ్రామాలు ఉన్నప్పటికీ కనీసం పది మంది కూడా రైతులు హాజరు కాకపోవడం విశేషమని చెప్పవచ్చు. కాబట్టి అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందని చెపపవచ్చు కాబట్టి రైతులు కష్టాలను దృష్టిలో పెట్టుకుని ముందుగా సమాచారం అందిస్తే ఉపయోగంగా ఉంటుందని పలువురు రైతులు కోరుతున్నారు.

## అపరాలు సాగు ఆదాయం బాగు

గరుగుబిల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాల యంలో జిల్లాలో మోడల మండలంగా ఎంపిక చేసిన గుమ్మ లక్ష్మీపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగం గా పాల్గొనడం జరిగింది. ఈ సంద ర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించు కోవాల్సి న బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందులో ప్రధమస్థానం కార్యకర్తలు పాటిస్తూ తమకు చెందిన రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించడం వల్ల వాతావరణం కాలుష్యం నియంత్రించడం పాటు, ప్రకృతిని పరిరక్షించుకోవడం జరుగుతుందని సకల జీవరాశులకు జీవనానికి ఆమోదయోగ్యంగా ఉంటుందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలు తుచా తప్పకుండా అందరూ పాటించి జిల్లాలో గుమ్మలక్ష్మీపురం మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన శిక్షణలు, సమావేశాలను రైతు సాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారం అందిస్తాయని, రీజనల్ పరిధిలోని అన్ని జిల్లాలోని గ్రామాలలో రబీలో అపరాలు వేయడానికి ప్రణాళిక బద్దంగా కార్యకర్తలు దగ్గరుండి రైతులతో వేయించే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఏడాది పొడవున రైతులు తమ భూములలో పచ్చని పంటలతో పండించుకోవడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బణ శాతం పెరగ డంతో పాటు రైతు మిత్రులు కూడా వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అసోసియేషన్ జి.అన్నపూర్ణ మండలి ఇన్‌చార్జి వి.పోలినాయుడు వెంకట్‌నాయుడు, పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం ఎన్నిక ప్రశాంత నిర్వహణకు సహకరించాలి : ఎన్నికల అధికారి జగన్నాధరావు

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



ఈ నెల 14వ తేదీ శనివారం జరుగునున్న సాగునీటి సంఘాల ఎన్నికను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండలంలోని కొత్తపేట వెదుళ్ల చెరువు సాగు నీటి సంఘం ఎన్నికల అధికారి , డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు సూచించారు. కొత్తపేటలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సాగునీటి సంఘం ఓటర్లతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లా_డారు. ఎన్నికల నిబంధనలను వివరించారు. ఎన్నిక ప్రశాంతంగా జరిగేలా ఓటర్లు సహకరించాలని సూచించారు. సహాయ ఎన్నికల అధికారి, వెలుగు ఎపిఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వేటలో భారీగా గంజాయి స్వాదీనం : ఎఎస్పీ

సాలూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



అక్రమంగా రవానా చేస్తున్న గంజాయి స్వాదీనం చేసుకుని కారును సీజ్ చేశ్యామని జిల్లా ఎఎస్పీ దిలీప్‌కిరణ్ రూరల్ పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. శుక్రవారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం పాచిపెంట పోలీస్టేషన్ పరిధలో ఉన్న వేటగానివలస జంక్షన్‌లో గంజాయి రవాణా జరుగుతుందని సమాచారం మేరకు ఎస్.ఐ సురేష్, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించరాని తెలిపారు. అందులో భాగంగా నెంబర్ ప్లేట్‌లేని కారులో రవాణా చేస్తున్న 328 కేజీల గంజాయి తొమ్మిది బ్యాగులు స్వాదీనం చేసుకున్నారన్నారు. అలాగే ఎస్.కోటకు చెందిన మద్దాల వంశీ ఇంకా సుబ్బారావును అరెస్టు చేశారన్నారు. ప్రాథమిక విచారణ చేయగా పాడేరు, పదబయలు ఏరియాలో గంజాయినికొని సాలూరు రహదారి మీదుగా ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందన్నారు. స్వాదీనం చేసుకున్న గంజాయి విలువ 16 లక్షలు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గంజాయి పట్టుకున్న సిబ్బందిని అభినందించారు. టౌన్ సిఐ అప్పలనాయుడు, రూరల్ సిఐ రామకృష్ణ, ఎఎస్ఐ నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొనా న్నరు.

## సుస్థిర అభివృద్ధిపై నిర్వహిస్తున్న శిక్షణ

లక్కవరపుకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సుస్థిర అభివృద్ధిపై నిర్వహిస్తున్న శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను గ్రామాభివృద్ధికి వినియోగిం చాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సూచించారు. ఎస్.కోట ఎంపిడిఒ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సచివాలయ ఉద్యోగులు సర్పంచ్‌కు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలలో శుక్రవారం ఎమ్మెల్యే లలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఇప్పటికే గ్రామీణ రోడ్ల బాగుపై దృష్టి పెట్టడం జరిగిందని మంచి నీటి కొరత లేకుండా ఇంటింటి కొళాయిల ఏర్పాటుకు పనులు మొదలు పెట్టారన్నారు. మరిన్ని మౌళిక సదుపా యాల కల్పనకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడే వనుల వినియో గం ఎలా చేయాలని అనేది ఈ శిక్షణ ద్వారా అధికారులు ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలని గ్రామాల అభివృద్ధికి ఇలాంటి ట్రైనింగ్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎంపిడిఒ అప్పారావు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, డాక్టర్ అనిల్‌కుమార్ ఈవోపిఆర్‌డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి : ఎంపీడీఓ రామకృష్ణరాజు

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో రెండో రోజు శు క్రవారం ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా ప్రతి ఒక్క లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన ప్రణాళికలు ప్రతి గ్రామ పంచాయితీలో రూపొందించుకోవాలని అన్నారు.బాల్య వివాహాలను నిరోధించడంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ అంశంపై అందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్య క్రమంలో ఈఓపిఆర్‌డి శంకర్ జగన్నాధం,ఏఓ సుదర్శనం, ఎంఇఓ యుఎస్ఎన్ మూర్తి,ఈవు విజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంఘం ఆదర్శంగా ఉండాలి

చీపురుపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త




ప్రతి గ్రామైక్య సంఘం సభ్యులు ఆదర్శంవంగా ఉండాలని చీపురుపల్లి మండల సమైక్య అధకారులు సూచించారు. చీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మొత్తం మూడు రోజులు విజన్ బిల్డింగ్‌పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాడు ముగింది. ఈ శిక్షణకు ప్రతి గ్రామ సంఘం నుంచి ఇద్దరు మహిళా సంఘ సభ్యులు హాజరు కావడం జరిగింది. అదేవిధంగా చీపురుపల్లి మండలంలో గల 35 గ్రామసంఘాల నుంచి 70 మంది సభ్యలకి ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మన సంఘాలను గ్రామ సంఘాలను, అలాగే గ్రామాలను ఆదర్శవంతంగా తయారు చేసుకోవడంపైన శిక్షణ ఇవ్వడం జరిగింది. తద్వారా చీపురుపల్లి మం డల సమాఖ్యను, మండలంను ఆదర్శవంతంగా తయారు చేసుకోవడం పైన శిక్షణ ఇవ్వడం జరింది. ఈ మూడు రోజుల శిక్షణకు నెల్లిమర్ల ఎఫ్‌పిఒ ఏపీఎం ఎల్.పద్మ, గుర్ల ఎఫ్‌బిఒ ఎపిఎం కె.ఉమా మహేష్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఏపి బి.బంగారమ్మ, ఎంపిఎంఎస్ అప్పలనాయుడు, సిసిలు హాజరయ్యారు.


## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన పిడి

దత్తిరాజేరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ పి.డి శాంతి కుమారి శుక్రవారం పరిశీలించారు. ముందుగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులు భూ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారికి పరిష్కారం చూపాలని ఇన్‌చార్జి తహ శీల్దార్ వరప్రసాద్‌కి తెలిపారు. తరువాత అంగనా వ్డీ కేంద్రంలో ఉన్న పిల్లలు హాజరు ఎత్తు బరువులు గర్భిణీ బాలింతలకు ఇస్తున్న సరుకులు రికార్డులను పరిశీలించారు. కేంద్రం చుట్టూ దోమలు ఈగలు చేరకుం డా పరిశు భ్రంగా ఉంచాలని మొక్కలను పెంచాలని ఇన్‌చార్జి తహశీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణరాణి, అంగన్వాడీ కార్యకర్తలు వాణి, రేణుక హెల్పర్లు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి సదస్సులు దోహదం : మండల నోడల్ అధికారి కూర్మినాయుడు




నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులు భూసమస్యల పరిష్కారానికి దోహదపడతాయని మండల నోడల్ అదికారి పి.కూర్మి నాయుడు అన్నారు. మండలంలోని గుషిణి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సు కు ముందు గ్రామంలో విఆర్ఓ రెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. సచివాలయం ఆవరణలో జరిగిన సభలో మండల నోడల్ అధికారి కూర్మినాయుడు మాట్లాడుతూ భూసమస్యలు, సరిహద్దు సమస్యలు,భూవివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, పాస్‌బుక్‌ల జారీ సమస్యలకు సంబందించి వినతిపత్రాలు అందిస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్ బి.సుదర్శన రావు, హెచ్ డిటి రవిశంకర్, ఆర్ఐ వేణు, గ్రామ పెద్దలు జమ్ము సత్తిబాబు జమ్ము అప్పలనాయుడు, జమ్ము సత్యరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. సదస్సు కు గ్రామస్తులు, రైతులు హాజరయ్యారు

శ్రీకాకుళం వార్త



# విద్యార్థులకు భగవద్గీత పోటీలు

సంతకవిటి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో విద్యార్థులకు భగవద్గీత పోటీలు వికాస తరంగిని రాజాం శాఖ వారిచే న్విహించడం జరిగింది. ఈ పోటీలకు వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిటివి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా టీటీడీ రమణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భగవద్గీత అంటే జ్ఞానం అని భగవద్గీత చదవడం వలన విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. భగవద్గీత చదవడం వలన మనలో ఉన్న మన బలాన్ని గుర్తించేలా చేస్తోంది. మన మనసును ఎలా కంట్రోల్ చేయాలో ఒక మార్గాన్ని చూపిస్తోంది. మనలో నిర్ణయాలు తీసుకునే సమర్థతను పెంచుతుంది. మనలో మంచి చెడుల మధ్య తేడాలను తెలియజేస్తుంది. జీవితం యొక్క పరమార్థాన్ని చూపిస్తోంది. ధైర్యం మరియు సాహసాన్ని పెంపొందిస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తుంది. ఇది మనస్సుకు శాంతిని కలగజేస్తోంది. విద్యార్థికి మంచి క్రమశిక్షణ నేర్పుతుంది. మనం ఎలా జీవించాలో తెలియజేస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పిన్నింటి కీర్తన ద్వితీయ బహుమతి పట్నాన పవిత్ర తృతీయ బహుమతి ముద్దాడ లేఖ్య గెలుపొందారు. వీరు ఈ నెల 15వ తేదీ ఆదివారం నియోజకవర్గస్థాయి పోటీలకు వికాస తరంగిణి కార్యాలయం రాజాంలో తుదిపోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్, రాజాం శాఖ వికాస తరంగిణి యువ వికాస్ అధ్యక్షులు గడే అప్పలనాయుడు, వికాస తరంగిణి సభ్యులు అమనాన నీలకంఠం పాల్గొన్నారు.

# ప్రచారమేనా... కొనుగోలు ఉందా?

సీతంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త




గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులను ఈ ధరకు కొనుగోలు చేస్తామని జీసీసీ అధికారులు కార్యాలయం నందు ధరల పట్టిక పెట్టినప్పటికీ ఆ స్థాయిలో ఎక్కడా కొనుగోలు జరగడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ప్రచారానికి మాత్రమే ధరల పట్టికలను ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకుం టున్నారే తప్ప తమకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆదివాసీలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇటీవల సొసైటీ ఎన్నికల ద్వారా ఎన్నికైన సభ్యులతో ఇంత వరకు సొసైటీ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలపై ఎటువంటి సమావేశాలు కూడా ఏర్పాటుచేయని పరిస్థితి ఉందని సభ్యులు ఆరోపిస్తున్నారు. గత 5 సంవత్సరాల క్రితం నిర్ణయించిన కిలో చింతపండు పిక్కతో రూ.32.40పైసలు, నల్ల కిలో జీడి పిక్కలు రూ.18లు, కొండ చీపురు మొదటి రకం రూ.45లు, రెండో రకం రూ.40లు, మూడో రకం రూ.35లు కొనుగోలు చేస్తున్నారు. ఇవి కూడా నామమాత్రంగానే కొనుగోలు చేసి చేతులు దులుపు కున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన జీసీసీ చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించి అటవీ ఉత్పత్తుల మద్ధతు ధర పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు స్పష్టం చేశారు.

# రెవెన్యూ సదస్సులతోనే రైతుల సమస్యల పరిష్కారం

వీరఘట్టం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులతోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రభుత్వం వీటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతుందని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం వీరఘట్టంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతులకు ఏ ఒక్క భూ సమస్య గాని, రెవెన్యూ సమ్య గాని ఉన్నట్లయితే ఈ సదస్సుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ సమస్య పరిష్కార దిశగా రెవెన్యూ అధికాఉలు పరిష్కారం చేసి పెడతారని అన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామాల్లోనే ఈ సదస్సులను ఏర్పాటు చేసిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రసాదరావు, వీఆర్వోలు వంజరాపు రమేష్, శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తూముల రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీలానగరం హైస్కూల్‌కు ఆర్ఓ ప్లాంట్ బహుకరణ

## 'సుడా' చైర్మన్ కొరికాన ఔదార్యం

వీరఘట్టం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సేవ చేయాలనే దృక్పదం ఉండాలే కాని అది ఏ రూపంలోనైనా చేయొచ్చు. అయితే చాలా మంది పెద్దలు చెబుతుంటారు కన్నతల్లిని, కన్న ఊరిని, చదువుకున్న పాఠశాలను మరువకూడదని. అయితే వారు చెపా ్పరో లేదో తెలియదు గాని తాను ఇంత గొప్ప స్థితిలో ఉండడానికి కారణం తాను విద్యను నేర్చుకున్న తన పాఠవాలే గొప్పదని భావించి మండలంలోని నీలానగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు 5లక్షల రూపాయల వ్యయంతో ఆర్ఓ ప్లాంట్‌ను బహుకించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మండలంలోని పనసనందివాడ గ్రామానికి చెందిన ప్రస్తుతం శ్రీకాకుళం సుడా చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొరికాన రవికుమార్ గతంలో తామున్న పరిస్థితులను మర్చిపోయిన ఈ రోజుల్లో తనకు నేడు ఈ స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం తాను చదువుకున్న హైస్కూలేనంటూ తన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ విద్యార్థులకు అవసరమయ్యే స్వచ్ఛమైన నీటిని అందించేందుకు వీలుగా ఆర్ఓ ప్లాంట్‌ను బహుకరించి అందరివాడిగా చిరస్థాయిగా నిలిచిపోయారు రవికుమార్. నీలానగరం హైస్కూల్ యొక్క తీపి గుర్తులను తన సహ విద్యార్థులతో పంచుకునే సమంలో పాఠశాలకు విద్యార్థుల దాహార్తిని తీర్చే ఆర్‌ప్లాంట్లును బహుకరించడం పట్ల ప్రధానోపాధ్యాయులు గుంట్రెడ్డి రవిప్రసాద్‌తో పాటు ఈ ప్రాంత ప్రజలు, విద్యావంతులు, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు రవికుమార్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# స్వర్ణాంధ్ర 2027లో పాల్గొన్న ఉపాధిహామీ సిబ్బంది

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మార్గ దర్శకమైన స్వర్ణఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలానికి చెందిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ సిబ్బంది డివైఎస్ఓ మెట్ట రవి, ఏపీఓ కె.యుగంధర్, శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు కె.వైకుంఠరావు, క్షేత్ర సహాయకులు బి.తేజేశ్వరరావులు పాల్గొన్నారు. రాష్ట్రం యొక్క శాశ్వతమైన అభివృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్తుకు ఈ విప్లవాత్మక ప్రణాళిక దిశా నిర్దేశం అవుతుందని, 2027 నాటికి అభివృద్ధి చెందిన నవ్యఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి మా ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని, ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి మీ మద్ధతు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

# 22వ వార్డులో పెళ్లికానుక పంపిణీ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో పెళ్లికానుకను వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేద మహిళల వివాహానికి 15వేల రూపాయలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా షరాబువీధికి చెందిన పోకలెంక శ్రీను కుమార్తె పోకలెంక మహాలక్ష్మీ వివాహం నిమిత్తం 15వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల దేవ, కాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈదుపురంలో ఒరియా ఫాస్టర్స్ క్రిస్మస్ సంబరాలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలం ఈదుపురం ఒరియా బాపిస్ట్ చర్చిలో ఒరియా ఫాస్టర్స్ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. భీం బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుమారు 35 మంది ఫాస్టర్స్ కుటుంబాలకు దుస్తులను బహుకరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఏలియా, ఫాస్టర్ సుందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 18.5 కిలోల గంజాయిని సీజ్ చేసిన ఎక్సైజ్ మొబైల్ పార్టీ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ బోర్డర్ మొబైల్ పార్టీ నిర్వహించిన దాడుల్లో 18.5 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన చందన కుమార్ మహంతి ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తుండగా ఇన్‌స్పెక్టర్ డి.వి.రమణ, సిబ్బంది సీజ్ చేశారని చెపా ్పరు.

# 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతి

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



16 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న 104 ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్ర కుమార్‌కు శుక్రవారం తన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అరబిందో యాజమాన్యంతో చర్చించి 104 సిబ్బందికి రావల్సిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కూడా సత్వరం ఇప్పించాలని ఈ లేఖను ప్రభుత్వానికి సమర్పిస్తూ 14 రోజులు నిరసన కార్యక్రమాలు చేపడతామని అప్పటికీ మా సమస్యలు పరిష్కరించకుంటే మా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది పాల్గొన్నారు.



# కార్యదర్శుల అధ్యక్షుడుగా బాలకృష్ణ

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ సమక్షంలో జరిగిన కార్యదర్శుల కార్యవర్గం ఎని ్నకకు సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికలో కార్యదర్శులు అధ్యక్షుడుగా బి.బాలకృష్ణ, ఉపాధ్యక్షుడుగా బి.నరేష్, జనరల్ సెక్రటరీగా ఆర్.భాస్కర్, ట్రెజరర్‌గా వి.రమేష్, ముఖ్య సలహాదారులుగా సిహెచ్.లచ్చయ్య, గౌరవ అధ్యక్షులుగా చింతాడ సన్యాసిలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఓంద్రుజోల ప్రకృతి వ్యవసాయ రైతు సేద్యంలో క్రాప్ కటింగ్ నమూనా

కొత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలం లబ్బ యూనిట్ పరిధిలోని ఓంద్రుజోల గ్రామంలో స్థానిక ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నిమ్మగడ్డ కృష్ణమూర్తి (ప్రకృతి రైతు) వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం వరి పంటలో క్రాప్ కటింగ్ నిర్వహణ చేశారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ రైతు నిమ్మగడ్డ కృష్ణమూర్తితో వరిలో క్రాప్ కటింగ్ చేయించారు. ప్రకృతి వ్యవసాయం పంట సీసీ చేయడం వలన రసాయన పంటకు ప్రకృతి వ్యవసాయపంటకు మధ్య గల తేడాలను రైతులకు వివరించడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్థానిక విలేకర్లకు ప్రకటనలో వెల్లడించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పంటలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, ప్రకృతి సేద్యంలో పండించిన పంటలు తినడం వలన మన ఆరోగ్యం బాగుంటుందనాన్నరు. దీంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడిన వారమవుతామని పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రణలో మన భాగస్వామ్యం ఉంటుందని లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ తెలియజేశారు. కార్యక్రమంలో లబ్బ యూనిట్ ఎల్ టు కె.గోవిందరావు, ప్రకృతి వ్యవసాయ రైతు నిమ్మగడ్డ కృష్ణమూర్తి, ఐసిఆర్‌పిలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఏడు తులాల బంగారం చోరీ

రేగిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలం ఉంగరాడమెట్ట వండానపేట రోడ్డులో గల కురిమి పావని ఇంటిలో చోరీ జరిగినట్లు స్థానిక ఎస్సై నీలావతి తెలిపారు. వివరాల్లోకి వెళితే వండాలపేట రోడ్డులో గల కురిమి పావని ఇంటిలో బుధవారం చోరీ జరిగిందని ఈ చోరీలు ఏడు తులాల బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. చోరీకి గురైన విషయం గురువారం తెలుసుకుని కురిమి పావని ఏడు తులాల బంగారం పోయిందని ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే విషయం తెలుసుకుని క్లూస్ టీం ఆధారంగా పావని కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి ఈ చోరీ చేసినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

ఆముదాలవలస, డిసెంబర్ 14 ప్రభాతవార్త



గ్రామాల్లో ఉన్న రైతు సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ రాంబాబు అన్నారు. కురుపాం గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములను సరి చూసుకుని తప్పులు ఉన్నచో సర్వే నెంబర్లును సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం తగిన అవకాశం కల్పించిందని అన్నారు. భూమి యొక్క హక్కుదారులందరూ ఈ యొక్క రెవెన్యూ సదస్సును వినియోగించుకుని వారి యొక్క భూములను భద్రపర్చుకోవాలని తెలిపారు. ఈ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ చేపాన సత్తిరాజు, ఆర్ఐ పప్పల గోవిందరావు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం వేగవంతం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ఆముదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రైతులకు మద్ధతు ధర అందిచేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆముదాలవలస మండలంలో శ్రీనివాసాచార్యులపేట రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు సేకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో కొనుగోలు చేపట్టి మద్ధతుధర దక్కేలా కొనుగోలు కేంద్రాలు నుంచి మిల్లర్లకు వెళ్లే ట్రక్కు షీట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. తేమ శాతం పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు పై గ్రామాల్లో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# కబేళాకు తరలిస్తున్న పశువులు పట్టివేత

ఆముదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణ సమీపంలో పార్వతీసునిపేట జంక్షన్‌లో పట్టుకున్నట్లు ఎస్సై కె.వెంకటేష్ శుక్రవారం తెలిపారు. కొత్తూరు మండలంలోని బలద సంత నుంచి 34 గోవులను అదే మండలానికి చెందిన మల్లేష్, త్రినాధ్, షన్ముఖరావు, కడుము గ్రామానికి చెందిన శంకర్ తీసుకు వస్తుండగా పార్వతీశంపేట వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ అక్రమ గోవుల తరలింపులో సూత్రధారి అయిన చింతాడ గ్రామానికి చెందిన వ్యక్తితో సహా మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న 34 గోవులను విజయనగరం జిల్లా గుర్లలోని గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పశుసంవర్ధక శాఖ ఏడి రోణంకి ఆనందరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**కేశరపద తల్లాసాగరం ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులుగా సాడి జగన్నాధ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కుప్పిలి జానకిరామయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరికి ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ యుగంధర్‌రావు, గరిబుడ్డి మన్మధరావులు అభినందనలు తెలిపారు. (ప్రభాతవార్త-కంచిలి)**

# రూ.15 లక్షల విలువగల నకిలీ నోట్లు స్వాధీనం

## ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన జి.సిగడం పోలీసులు

శ్రీకాకుళం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

తేదీ 12.12.2024 నాడు జి సిగడం పోలీస్ స్టేషన్ ఎస్సై మధుకి రాగలిగిన ఖచ్చితమైన సమాచారం పై తన సిబ్బందితో జి.సిగడం మండలం, పెనసాం గ్రామం జంక్షన్ వద్దకు ఇద్దరు రెవెన్యూ (వీఆర్వోల) సిబ్బందితో పై స్థలం వద్దకు చేరేసరికి ఇద్దరు వ్యక్తులు బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ఏపి 30ఎఎం 2736 పై వస్తూ పోలీసు వారిని చూసి వెనక్కు తిప్పుతున్నటకు ప్రయత్నించగా ఎస్సై, తన సిబ్బంది వారిని ఆపి అనుమానంతో వాళ్ళని మధ్యవర్తులు సమక్షంలో ప్రశ్నించి వారి వద్ద నుండి 15 లక్షల రూపాయలు అనగా రూ.500 30 కట్లు, మూడు కట్ల బ్లాక్ మనీ అందులో గనగల్ల రవి అమ్మోరు, కొత్తదిబ్బలపాలెం గ్రామం, ఎచ్చెర్ల మండలం తెలియజేసి. తను డిగ్రీ వరకు చదువుకున్నట్లు 2014లో ప్రైవేట్ స్కూల్ నడుపుచు నష్టం వాటిల్లి దాని తర్వాత సూపర్ మార్కెట్ ప్రారంభించి దానిలో నష్టం వాటిల్లినందున. ఎన్ని రాజేష్ అను అనువారు కళింగ కలింగ వాయిస్ పేపర్ ఎండిగా పనిచేస్తున్నట్లు, గనగల్ల రవి అనువానితో పరిచయమై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను సంపాదించవలని ఉద్దేశంతో దొంగ నోట్లు వ్యాపారం చేద్దామని అనుకొని దొంగ నోట్లు తెచ్చుట కొరకు ఇదే క్రమంలో పర్లాకిమిడి, గుణుపూర్ ఒరిస్సా ప్రాంతాల తిరిగి దొంగ నోట్లు తయారు చేసే విధానం మరియు రైస్ పుల్లింగ్ బిజినెస్ గురించి తెలుసుకొనుటకు తిరిగి కొన్ని దొంగ నోట్లు టెస్టింగ్ కొరకు అక్కడినుంచి తెచ్చి అది పబ్లిక్‌లో చలామణి చేయగా ఈ విషయం సక్సెస్ కావడం జరిగింది వలన ఈ విధంగా ఈ బిజినెస్‌లో 20 లక్షలు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నాము.ఈ క్రమంలో రాపాక ప్రభాకర్ అలియాస్ ప్రతాపరెడ్డి, కృష్ణమూర్తి పరిచయమై దొంగ నోట్ల వ్యాపారం 1:3 నిష్పత్తిలో ఇస్తామని వాళ్లు చెప్పడం వలన రాపాక ప్రభాకర్ అలియాస్ ప్రతాపరెడ్డి! 5.18 లక్షలు ఇచ్చి బ్లాక్ కరెన్సీ 60 లక్షలు తీసుకొని వచ్చారు. అదేవిధంగా గనగల రవి, ఎన్ని రాజేష్ భద్రాచలం వెళ్లి అక్కడ నుంచి నకిలీ నోట్లు తయారీకి ఉపయోగించే రసాయనాలు కొన్ని రసాయనాలు తీసుకొని వచ్చినారు. తరువాత కృష్ణమూర్తికి ఐదు లక్షలు అమోంట్ ఇవ్వగా అతను 15 లక్షలు దొంగ నోట్లు ఇచ్చినట్లు ఈ నోట్లు రాజంపై నుండి సాలూరు, ఒరిస్సా వివిధ ప్రాంతాలలో చలామణీ చేయడం కొరకు వెళుతున్న సమయంలో ఈ దినము 12.12.2024 పెనసాం గ్రామం జంక్షన్ వద్ద పోలీసులకు పోలీసులకు పట్టి పడినట్లు తెలియజేసినారు.నకిలీ నోట్ల వ్యవహారంలో పాత్ర ఉన్నటువంటి ప్రతాపరెడ్డి కృష్ణమూర్తి, మిగతా వ్యక్తులను అరెస్టు చేయవలసి ఉంది. శ్రీకాకుళం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రీ.జు.మహేశ్వరరెడ్డి, శ్రీకాకుళం ఎస్డీపీన వివేకనంద డిఎస్పి పర్యవేక్షణలో ఈ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసిన సిఐ, ఎస్ఐని, పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

# సంతబొమ్మాళిలో కన్నుల పండువగా లక్ష దీపారాధన

సంతబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో పంచముఖ ఆంజనేయస్వామి, గోదావరి పోలమ్మ తల్లి ఆలయం ఆవరణలో శుక్రవారం లక్ష దీపారాధన కన్నులపండువగా జరిగింది. హనుమాన్ భక్తులు ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంకు గ్రామస్తులు సహకారం అందిస్తున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొన్నారు. హనుమాన్ వ్రతం, వార్షికోత్సవ సందర్భంగా సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు కొనసాగింది. స్థానిక హనుమాన్, దుర్గామాత దీక్ష భక్తులు, గోదావరి పోలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, యువతి యువకులు సేవలు అందించారు.

# జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

రాజాం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



వైఎస్సార్ కడప జిల్లా వేముల తహశీల్దార్ కార్యాలయం వద్ద నీటి సంఘాల ఎన్నికలు కవరేజ్ నిమిత్తం వెళ్లిన సాక్షి మీడియా బృందంపై అల్లరి మూకలు దాడికి పాల్పడ్డాయి. విచక్షణ రహితంగా మీడియా ప్రతినిధులపై దాడులు చేశారు. ఈ దాడుల్లో సాక్షి బృందం ప్రతినిధులు శ్రీనివాస్, రాజారెడ్డి, కెమెరామెన్ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి,రాజాం ఏపీ డబ్ల్యుజెయు పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ సాక్షి మీడియాపై దాడి దిగబడ్డ తెదేపా అల్లరిమూకలను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేయు విజయనగరం జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, దుర్గారావు, జి.మన్మధకుమార్, సతీష్‌కుమార్, కె.శ్రీనివాసరావు, వెంకటరావు, టి.మోహనరావు, కె.అన్నారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బయోమెడికల్ వ్యర్థాల సక్రమంగా అమలు జరగాలి

సీతంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు స్పష్టం చేశారు. శుక్రవారం కుసిమి, దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సి విధుల్లో సిబ్బంది ఉన్నారా లేదా ఆరా తీశారు. పిహెచ్‌సిలో వైద్య సేవలు అందుతున్న తీరును ఆయా విభాగాలు వారీగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కుక్కకాటు, పాముకాటు మందుల లభ్యతను పరిశీలించారు. రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది పిహెచ్‌సి అందుబాటులో ఉంటున్నారా అని పర్యవేక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్య పర్యవేక్షకులు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని, టూర్ డైరీ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నం, సిహెచ్.చాందిని, వి.శివశంకర్, ఆరోగ్య కార్యాలయ డెమో యోగేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వసప కేజీబీవీ విద్యార్థులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆరా తీసిన ఎమ్మెల్యే

కొత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వసప కస్తూ ్ర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగుల సమయ పాలన పాటించాలని తెలిపారు. అలాగే విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రధానంగా పాఠశాల చుట్టుప్రక్కల పరిసరాలను ఆయన పరిశీలించి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో సిబ్బందికి, విద్యార్థులకు పలు సూచనలు అందించారు. వంట గదిలో పరిశుభ్రతలు పాటించాలని ఎమ్మెల్యే ఎంజీఆర్ కేజీబివి ప్రిన్సిపాల్ పల్ల రాధికకు సూచనప్రాయంగా తెలియజేశారు. అలాగే కొద్దిసేపు విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసుకుంటూ ఉపాధ్యాయ అవతారమెత్తి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎమ్మెల్యే ఎంజీఆర్‌తో విద్యార్థినిలు కూడా ఆనందంగా గడుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేజీబీవీ నిర్వహణ, సౌకర్యాల పట్ల ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సానుకూలంగా స్పందిస్తూ సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణలో చిన్న చిన్న లోపాలు ఉంటే వెంటనే సరి చేసుకుని ముందుకు పోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే రానున్న పరీక్షల కాలంలో విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపించి పాఠశాల ప్రతిష్టను పెంచాలని విద్యార్థులకు సూచించారు. మెరుగైన ఫలాతలు కోసం అవసరమైతే ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేయడం విశేషం. అదే సమంలో అక్కడి వసతి, భోజనం ఇతర అంశాల గురించి ఆయన విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ వసప కేజీబీవీ ఆకస్మిక సందర్శన సమయంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ పల్ల రాధికతో పాటు సిబ్బంది కూడా ఉన్నారు.

14- 12 pg 9 cheli.qxd:14- 12 pg 9 cheli.qxd 1/1/02 6:39 AM Page 1



# ఆత్మవిశ్వాసంతో వ్యవస్థాపకురాలుగా..

జీవితంలో ఎదురయ్యే ప్రతి మలుపుని స్వాగతించడం అందరి వల్లకాదు. అందుకు చాలా ధైర్యం కావాలి. కొన్ని చేదు అనుభవాల్ని ఇచ్చినా, మరి కొన్ని విజయతీరాలకు చేరుస్తాయి. 'యాంట్ మస్కట్' వ్యవస్థాపకురాలు ఆభాగుప్తా ప్రయాణం కూడా అలాంటిదే. ఆత్మవిశ్వాసంతో



**ఆమె అందుకున్న విజయమేంటంటే...**

నేను పుట్టి పెరిగింది ఝార్ఖండ్లోని బొకారో స్టీల్ సిటీ. డాక్టర్ అవ్వాలనుకున్నా, డెంటల్ పట్ల సీటూ తెచ్చుకున్నా. ఆర్థిక ఇబ్బందుల వల్ల బీఎస్సీలో చేరాల్సి వచ్చింది. తరవాత ఎలాగో ఎంబీఏ పూర్తిచేశా. బెంగళూరులోని ప్రముఖ ఆసుపత్రిలో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ఉద్యోగమొచ్చింది. ఈలోగా పెళ్లికావడం, వెంటనే బాబు పుట్టడంతో కెరియర్‌కి బ్రేక్ పడింది. బాబా కాస్త పెరిగాక మళ్లీ ఉద్యోగంలో చేరా.. అయితే వ్యాపారంలోకి అడుగు పెడతానని ఎప్పుడూ అనుకోలేదు అంటారు ఆభా.

**ఆలోచన ఎలా వచ్చిందంటే...**

ముందు పనిచేసిన ఆసుపత్రిలోనే హెచ్‌ఎర్ డిగ్రీ చేరా. మా హాస్పిటల్ వార్షికోత్సవం... ఉద్యోగులందరికీ బహుమతులు ఇచ్చే బాధ్యత నాపై పడింది. ఆన్‌లైన్‌లో వెతికితే అన్నీ ఒకేచోట దొరికాయి. చేసేదేమీ లేక స్థానిక సంస్థల్ని ఆశ్రయించా. నా భర్తతో ఇదంతా చెప్పినప్పుడు ఆయనకూ ఇలాంటి ఎదురైంది అన్నారు. మనమే ఒక గిఫ్టింగ్ సంస్థను పెడదామా అన్నా. ఆలోచన బాగుంది కానీ వ్యాపారమంటే కష్టం. చాలా ఒత్తిళ్లు ఎదుర్కోవాలి. వద్దు అన్నారు. పర్వాలేదు నేను అన్నీ చూసుకుంటానని హామీ ఇచ్చాను. నా విశ్వాసం చూసి కాదనలేకపోయారు. అలా మొదలైందే యాంట్ మస్కట్. . ఆ పేరెందుకంటే... చీమలు కష్టజీవులు తమ కన్నా 50 రెట్లు ఎక్కువ బరువును మోస్తాయి. అందుకే వాటినే సంస్థ లోగోగా ఎంపిక చేసుకున్నా.. 2018లో నేను పొదుపు చేసిన రూ. పదిలక్షలతో వ్యాపారం. ఆఫీసు అవసరాలకు సంబందించిన వస్తువులన్నీ మా దగ్గర దొరుకుతాయి. బహుమతులు బట్టిలోనూ మా దగ్గర కొనొచ్చు. ముద్రణ ప్యాకింగ్ లాంటి వాటికి అవసరమైన సంస్థలను సంప్రదించాల్సిన పని లేదు. అన్నీ మేమే సమకూరుస్తాం. ఇప్పటి వరకూ ఏ ఆన్‌లైన్ వేదికలోనూ ఈ సదుపాయం లేదు. అందుకే వ్యాపారం విజయవంతం అవుతుంది. అనుకున్నా కాదీ రెండు నెలలైనా అర్డర్లు రాలేదు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశా. ఒక్కో కుపెనీ తిరిగి. మా సుష్ట గురించి చెప్పే క్రమంగా విక్రయాలు ప్రారంభమయ్యాయి. లాభాల బాట పడుతున్న సమయానికి బాక్స్ ఉత్పత్తులన్నీ మా దగ్గరే ఉండిపోయాయి. భారీ నష్టం. కోలుకోవడానికి ఏడాది పట్టింది. ప్రస్తుతం మా సంస్థ టర్నోవర్ రూ.16కోట్లకు చేరుకుంది. 350 రకాల ఉత్పత్తులను అందిస్తాం. దాన్ని రూ. 25కోట్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. అలా కోరుకున్నది దొరికింది. అనుకున్నది జరగడం లేదంటూ చిన్నవాటికే నిరాశ. నిస్పృహల్లోకి వెళ్తే ఈతరానికి అలా ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ. □

# అందాల రాణి ఆర్మీలో శిక్షణ..



**కశిశ్ మెద్వానీ... ఆర్మీలో చేరబోతోంది అనగానే చాలామంది పాకయ్యారు అందాల కిరీటం దక్కించుకున్న అమ్మాయి... సైన్యంలో చేరుతోందంటే ఆశ్చర్యమేగా మరి అయితే ఆ జాబితాలో ఆమె కుటుంబసభ్యులు కానీ... స్నేహితులు కానీ లేరు. పైగా కలిక్ తీరు అంతే అనుకుంటారు. ఆసక్తిగా ఉంది కదూ... ఈమె గురించి ఇంకా తెలుసుకుదాం ..** చిన్న జీవితం దాన్ని ఏదోలా జీవించేస్తే ఎలా? ఫలానా వ్యక్తి అనగానే అశ్చర్యపడేలా ఎదగాలి! అంటుంది కాశీ అలాగని ఒక్క రంగంలోనే కొనసాగడమూ ఈమెకి ఇష్టం ఉండదు. 'తోచినవన్నీ చేస్తూ వెళ్లాలి... ప్రతిదానిలోనూ గుర్తింపు సాధించాలి' అన్నదీమె పిలాసఫీ పుట్టింది ముంబయిలో తరువాత షిల్లాంగ్ ఢిల్లీ... ఇలా తల్లిదండ్రుల వృత్తిరీత్యా చాలా చోట్ల పెరిగి చివరకు పుణెలో స్థిరపడింది. ఎనిమిదేళ్ల ఉంటాయేమో ఆ వయసులో తొలిసారి అందాల ప్రపంచం పరిచయమైంది. స్కూల్లో సరదాగా పోటీలు నిర్వహించే పాల్గొంది. అందరి మధ్య ర్యాంప్ మీద నడవడం.... మిరుమిట్లు గొలిపే లైట్లు, అడుగడుగునా క్లిక్ మనిపించే కెమెరాలు ఆ వాతావరణం తనకు బాగా నచ్చింది. ఎక్కడ అందాల పోటీలు జరుగుతున్నా యన్నా పాల్గొనేది. చిన్నతనం నుంచి స్కూలు, కాలేజ్, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో బోలెడు కిరీటాలూ గెలుచుకుంది, మోడల్ గానూ రాణించింది. ఇవన్నీ కాదు.. దేశానికి ప్రాబల్యం వహించేలా గెలవాలని లక్ష్యం పెట్టుకుంది అనుకున్నట్టుగానే 2022లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకుంది..చదువు,



**మోడలింగ్ అనుకుంటే...** కశివనతబలా బాగా వాయించగలను భరత నాట్యం చేస్తుంది. జాతీయస్థాయి పిస్తోల్ షూటర్. టేబుల్ టెన్నిస్, బాస్కెటీనాచీ క్రీడల్లోనూ పత్తా చాటి... బహుమతులూ గెలుచుకుంది చర్చల్లోనూ నిపుణురాలే. పోటీలో ఉంటే విజయం తనవే అనేస్తారంతా. 'క్రిటికల్ రాజ్' అనే ఎన్జీఓనీ పురం ప్లాస్మా, అవయవ దానం వాటిపై పనిచేస్తుందీ సంస్థ. పేదలకు విద్య చేరువ అవ్వడానికి ప్రోగ్రామ్ కొనసాగుతోంది. అన్నట్టు తను టెనీ స్పీకర్ కూడా, వీటన్నింటిలోపడే చదువుని పట్టిన పెట్టేసింది అనుకుంటున్నారేమో ఇండియన్ ఇన్ డిగ్రీ ఆఫ్ పెన్స్ వెంగళూరు నుంచి ఎంఎస్సీ న్యూరోసైన్స్ కిసిస్సీ పూర్తిచేసింది. తన ప్రతిభకు గుర్తింపుగా హార్వర్డ్ యూనివర్సిటీలో పీహెచ్డీ చేసే అవకాశాన్నీ పొందింది. మోడల్‌గా కాలగనమా పైచదువులకు హార్వర్డ్ వెళ్లడమో చేస్తుంది. అనుకున్నారంతా. ఎప్పట్లాగే చదువుతూనే మోదలింగి చేస్తుందని భావించారు కొందరు. కానీ రెండూ కాదని ఆర్మీలోకి అనుగు పెడతానంది.

24 ఏళ్ల కశిశ్.

**ఫైటర్ ఫైంట్ అన్నాలని...** చిన్నతనంలో ఆర్మీ స్కూల్లో చదువుకుంది, ఎన్సీపీ క్యాడెట్ కూడా, గణతంత్ర వేడుకల్లో విద్యార్థులకు నాయకత్వం వహించి ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా బెస్ట్ క్యాడెట్ అవార్డులో ప్రతి ఒక్కరికీ కలదు. వాటిని సాధించడానికి వైద్యంతోపాటు క్రమశిక్షణ కూడా కావాలి. నాకు వాటిని అందించింది, నన్ను ప్రతిదశలో ముందుకు తీసుకెళ్లింది అక్కడి శక్తే బందుకే నాకు బాగా దేశసేవ చేయాలనుకున్నాను. నా కోసం నేను బతకదను నలుగురికి సాయపడాలి తోటివారికీ, రాబోయే తరాలకూ స్ఫూర్తిగా నిలవాలి అనుకునేదాన్ని పైగా ఫైటర్ ఫైలట్ అవ్వాలన్నది నా కలల్లో ఒకటి. ఆర్మీలో చేరడం ద్వారా దేశసేవ చేస్తూనే కన్నీ నెరవేర్చుకుంటోందిఖి అంటోంది కలిక్ ఇందు కోసం కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసింది. అఖిల భారత స్థాయిలో రెండో ర్యాంకునీ సాధించి... చెన్నై ఆఫీసర్స్ ట్రేమింగ్ అకాడమీలో శిక్షణ తీసుకుం టోంది. చాలామంది ఈమెని టాలెంట్ ప్యాక్, ఆత్మవిశ్వాసం.. సేవకు ప్రతిరూపం అంటారు. తను శిక్షణ, ప్రణాళికతో సాగడం క్రమంగా. అలవర్చుకుంటే ఎవరైనా, విజేతలేనంటుంది. ఏదేమైనా కశిశ్ ప్రయాణం మాత్రం ఈ తరానికి స్ఫూర్తిదాయకం.

# అజ్రక్ చీరెలు అదరహో

ఫ్యాషన్ ఫ్యాషన్

అజ్రక్ మోడాల్ చీరలు తాజాగా అతివల మనసులను దోచుకుంటున్నాయి. మిలమిల మెరిసిపోతూ, మృదువుగా ఉండే ఈ చీరల ప్రత్యేకత వినూత్నమైన అజ్రక్ డిజైన్లలో దాగి ఉంటుంది. అదరగొట్టేస్తున్న అలాంటి కొన్ని అజ్రక్ చీరలు నవ్య పాఠకుల కోసం... మోడాల్ సిల్క్ మీద అజ్రక్ ప్రింట్లు అద్దుకున్న చీరలే అజ్రక్ మోడాల్ చీరలు. మోడాల్ అనే రయాన్ వస్త్రానికి పట్టును జోడిస్తే తయారయ్యే వస్త్రం మన్నిక ఎక్కువ. సుతిమెత్తగా, సౌకర్యవంతంగా ఉండే ఈ వస్త్రానికి పట్టును జోడించి, విలాసవంతమైన, మెరుపులీనే అందమైన చీరలను రూపొందిస్తూ ఉంటారు. అజ్రక్ అనే ప్రాచీన చేనేత నైపుణ్యం గుజరాత్, రాజస్థాన్‌లలో రూపం పోసుకుని భారతదేశమంతా విస్తరించింది. ఈ చీరల మీద అద్దే కుర్రచ్ అద్దకాలు విభిన్నంగా ఉండి, చీరలకు సరికొత్త హంగులను తెచ్చిపెడతాయి. ఎరుపు మెరుపు అజ్రక్ చీరల్లో ఎరుపు రంగే ఎక్కువగా ఆకట్టుకుంటూ ఉంటుంది. కాబట్టే ఈ రంగు చీరలు ఎక్కువగా రూపొందుతూ ఉంటాయి. ఎరుపుతో పాటు నలుపు, నీలం రంగుల చీరలు, మిశ్రమ రంగులు చీరలు కూడా మహిళలను ఆకట్టుకుంటున్నాయి. చేనేత పనితనం, అందమైన అద్దకాల సమ్మేళనం వల్ల సృజనాత్మకతతో కూడిన అజ్రక్ చీరలు రూపొందుతున్నాయి. కలకాలం చెక్కుచెదరని రంగులు, అద్దకాలు, మెరుపు కోల్పోని జరీ ఈ చీరల ప్రత్యేకతలు. ఇలా సింగారించాలిఅజ్రక్ చీరలతో పాటు కుట్టించే జాకెట్టుతోనే చీర మొత్తానికి ఆకర్షణ చేకూరుతుంది. కాబట్టి సాదాసీదాగా కాకుండా, వినూత్నమైన తరహాలో జాకెట్లను కుట్టించుకోవాలి. జరీ అంచు చేతుల మీదకు వచ్చేలా, వెనకవైపు దోరీలు ఉండేలా కుట్టించుకోవాలి. కుందన్, పోల్కీ హారాలు, సంప్రదాయ ఆభరణాలు ఈ తరహా చీరలకు ఎంతో బాగా నప్పుతాయి.











# కళ్లకింద నలుపా.. తగ్గిద్దామిలా!



సమస్య చిన్నదైనా, పెద్దదైనా పరే.. కాస్త ఆలోచించడం మొదలుపెడితే ఓ పట్టాన నిద్రరాదు. ఇలా ఒకటి రెండు రాత్రులు సరిగా విద్రపోకపోతే చాలు... కళ్ల కింద నల్లటి వలయాలు వస్తాయి. ఇదే కాదు, ఒక్కోసారి పోషకాహార లేమి కూడా దీనికి కారణం కావొచ్చు. కానీ, ఒకసారి వస్తే మాత్రం ఓ పట్టాన తగ్గుముఖం పట్టవు. ఇలాంటప్పుడు సులువుగా పోయే ఈ సహజ చిట్కాలు పాటించండి. మీ సమస్య పరిష్కారం కావొచ్చు.

**బాదం నూనె:** విటమిన్‌క ఎక్కువగా ఉండే బాదం నూనె యాంటిల్ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేసి కళ్లకింద వాపు తగ్గుతుంది. క్రమంగా చర్మ రంగునీ మెరుగుపర స్తుంది. అందుకే రోజూ నిద్రపోయే ముందు.... రెండు చుక్కలు రాసి మృదువుగా రెండు మూడు నిమిషాలైనా మర్దన చేయండి చాలు. ఫలితం కనిపిస్తుంది.

**టొమాటో,** నల్లటి వలయాల్ని తగ్గించే గుణం టొమాటోలకు ఉంది. సమాన పరిమాణంలో నిమ్మరసం, టొమాటో గుజ్జుని తీసుకుని కలుపుకోవాలి. ఈ రసాన్ని కళ్లకింద రాసుకుంటే నల్లటి వలయాలు దూరమవుతాయి. ఇలా రోజుకి రెండు సార్లు చేయగలిగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

**టీ బ్యాగులు:** వాడేసిన టీ బ్యాగులను మరోసారి గోరువెచ్చని నీళ్లలో ముంచి తీసి వాటిని మూసిన కళ్లపై ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాలు దూరమవుతాయి. హాయిగానూ నిద్రపోవచ్చు. ఇలానే కీరదోస ముక్కల్ని ఉంచుకున్నా ఇన్‌స్టంట్‌గా ఉపశమనం లభిస్తుంది. □

# శ్వాసకోశ వ్యాధులు - క్షయ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్షయ అనే పదం లాటిన్ పదం. ఇది ట్యూబర్క్యులా మైకోబాక్టీరియం. ట్యూబర్‌కులోసిస్ అనే బాసిల్లెద్వారా కలిగే ఒక అంటువ్యాధి. ఇది ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేయడమే కాకుండా ఇతర శ్వాసకోశవ్యాధుల్లో కూడా కన్పిస్తుంది. 33% మందిలో గుప్త క్షయవ్యాధిగా ఉండి. శ్వాసకోశవ్యాధులు వచ్చినపుడు అంటువ్యాధిగా మారే ప్రమాదం ఉంది. శ్వాసకోశ వ్యాధులు 10% మందిలో వస్తే ఇన్ఫెక్షన్స్ శ్వాసకోశవ్యవస్థలోని ఏదైనా భాగాన్ని ప్రభావితం చేయడం వల్ల అధిక మరణాలకి కారణమవుతుంది. ఇది దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధిగా కూడా మారవచ్చు. ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశవ్యాధిగా అనేక వ్యాధుల్లో ఇది ఒక సాధారణ మరియు ముఖ్యమైన కారణంగా పరిణమిస్తుంది. ఇది గాలి ద్వారా రోగులతో సన్నిహితంగా ఉన్నప్పుడు తుమ్మడం, దగ్గడం ద్వారా, ఉమ్మివేయడం ద్వారా కఫం ద్వారా వ్యాప్తిస్తుంది. ఇది స్త్రీలలో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా కన్పిస్తుంది. ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో క్షయ ఏవిధంగా పరిణమిస్తుందో తెలుసుకుందాం.



**క్రానిక్ బ్రాంకైటిస్ :** ఇది పిల్లల్లో మరియు పెద్దల్లో కన్పించే సాధారణమైన వ్యాధి. బ్రాంకియల్ ట్యూబ్స్ యొక్క జిగురుపొరల వాపుని బ్రాంకైటిస్ అంటారు. దీన్నే ఛాతీ జలుబు అని అంటారు. దీనివల్ల శ్వాసనాళాల్లో అబ్‌స్ట్రక్షన్ ఏర్పడుతుంది. ఇది ఎక్కువగా పల్మోనరీ టి.బి.తో కలిసివస్తుంది. ఇది ధదూపపానం చేసేవారిలో వాతావరణ కాలుష్యంలో నివశించేవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. దీని వల్ల ఎంఫైసిమా, సెకండరీ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశముంది.

**ఎంఫైసిమా :** వీరిలో ఆల్వియోలై ఓవర్ ఇన్‌ఫ్లేట్ అయి ఉంటుంది. అల్వియోలై గోడల్లో డిస్ట్రక్టివ్ ఛేంజ్స్ ఉంటాయి. బ్రాంకోస్టెనోసిస్ వల్ల బ్రాంకస్‌లో అబ్‌స్ట్రక్షన్: ఏర్పడినపుడు టి.బి. వల్ల లోకలైజ్డ్ అబ్‌స్ట్రక్టివ్ ఎంఫైసిమా వస్తుంది. దీనివల్ల లంగ్ కొలాప్స్, ఫైబ్రోసిస్, నాన్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరీ ఓవర్ ఇన్‌ఫ్లమేషన్ వంటి విషమ పరిస్థితులు ఏర్పడతాయి.

**బ్రాంకైక్టసిస్ :** ఇన్ఫెక్షన్ వల్ల బ్రాంఖియల్ వాల్స్ వీక్ కావడం వల్ల ప్లైరల్ ప్రెషర్ పెరిగి బ్రాంకియల్ వాల్స్ సాగినట్లవుతుంది. ఇది కోలప్స్, ఫైబ్రోసిస్ వల్ల జరిగే అవకాశముంది అంతేగాకుండా నరబాంభీయల్ స్ట్రిక్టర్, పారెన్‌కైమల్ డిసీజ్, ఎండో నరబాంబి.యల్ డిసీజ్ వచ్చినప్పుడు నరబాంక్టైక్టసిస్‌తో క్షయవ్యాధి ఉన్న ప్పుడు వస్తుంది. ఇది ఎక్కువగా ఊపిరితిత్తుల పైభాగంలో కన్పిస్తుంది.

**క్రానిక్ కార్‌పల్మోనెల్ :** పరైన్‌కైమల్ (ఊపియిఇతిత్తుల కణజాలం) వచ్చిన్నం వల్ల పల్మోనరీ వాస్కులారిటీ (రక్త సరఫరా తగ్గుతుంది. దీనివల్ల కుడి వెంట్రికిల్‌పై వత్తిడి ఏర్పడి పల్మోనరీ హైపర్‌టెన్షన్ వస్తుంది.

**బ్రాంకోజెనిక్ కార్సినోమా:** పల్మోనరీ ట్యూమర్స్ టి.బితో కలిసి వస్తాయి.

**న్యూమోనియా:** న్యూమోనియా రావడానికిదాదాపు 30 కారణం దీనివల్ల లంగ్‌అబ్సెస్ రెస్పిరేటరీ ఫెయిల్యూర్, సెప్సిస్ వంటి విషమ పిరిసనతులు ఏర్పడతాయి.

**సార్కొయడోసిస్:** ఇది క్రానిక్ ఎపిథిలియాడ్ సెల్ గ్రాన్యులోనూ ఇది ఊపరిరితిత్తులు, లింఫ్‌నోడ్స్, లివర్ స్లీఎన్, ఎముకలు, చర్మంలో వస్తుంది. □

# ఆరోగ్యానికి అశ్వగంధ-టీ

టీ అంటే తేయాకుతో చేసేదే అనే రోజులు పోయాయి. ఆరోగ్య స్పృహ పెరగడంతో హెర్బల్ చాయ్‌లకు ప్రాధాన్యత పెరిగింది. వాటిలో ఈ అశ్వగంధ టీ ఒకటి. చిటికెడు అశ్వగంధ పొడి, రెండు తులసి ఆకులు, కాసిన్ని నీళ్లు తీసుకుని వేడి చేసి బాగా మరిగించాలి. అది కప్పు అయ్యాక వడకట్టి కాస్త తేనె కలిపి గోరువెచ్చగా తాగితే సరి. ఈ టీలో ఉండే ఔషధగుణాలు రోగనిరోధక శక్తిని పెంచి మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని ఆయుర్వేదశాస్త్రం చెబుతోంది. ముఖ్యంగా ఒత్తిడినీ, వాపుల్ని తగ్గించగలదట. జలుబు, శ్వాసకోస ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనమూ కలిగిస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ అధ్యయ నం రుమ టాయిడ్ ఆర్థరైట్స్ తో బాధ పడేవారికి చక్కటి



పరిష్కారమని తెలియజేస్తోంది. మరో పరిశోధన... దీన్ని తీసుకున్నవారిలో రక్తంలో గ్లూకోజ్ నిల్వలు తగరాన్ని గుర్తించింది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరు మెరుగుపరిచి హార్మోన్ల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచగలదని చెబుతోంది. ఫైటో మెడిసిన్ జర్నల్లో ప్రచురితమైన మరో రిసెర్చ్... అశ్వగంధ టీని రోజూ తీసు కుంటూ ఉంటే.. ఆందోళన, డిప్రెషన్ అదుపులోకి వస్తుందని అంటోంది. ఇక, దీన్ని రాత్రిపూట తీసుకుంటే.. మంచి నిద్ర పడుతుందట. ఈ టీలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తహీనత నివారణకూ సాయపడు తుందట. □

# తెలుసుకుందాం..

గర్భ ధారణ సమయం లో పిండ కణాల (ఫేటల్ సెల్స్) తల్లి రక్తప్రవాహంలోకి, కణజాలాల్లోకి ప్రవేశిస్తా యట. అవే స్టెమ్ సెల్స్ పనిచేసి, పాడైపోయిన కోల్పోయినను బాగు చేస్తాయట. మెదడు, రక్తం, చర్మం, కాలేయం... వంటివాటిల్లో ఈ కణాలు ఏళ్లతరబడి ఉండగలవట. దీన్నే 'ఫేటల్ మైక్రోచిమిరిజం' అంటారు.

# ఆత్మస్తుతి..పరనింద

శ్రీమహావిష్ణువు అంశతో పృథువు, లక్ష్మీ మ్దేవి అంశతో ఆయన అర్ధాంగిగా అర్చి ఆవిర్భవించారు.. పురోహితులు పృథువుకు చక్రవర్తిగా రాజ్యాభిషేకం చేశారు. ఆ రాజదంపతులకు శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని, పరమేశ్వరుడు అర్ధచంద్రాకార ఒరతో కూడినఖడ్గాన్ని, బ్రహ్మదేవుడు వేదమయ కవచాన్ని, సరస్వతీదేవి ముత్యాల హారాన్ని, వాయుదేవుడు స్వచ్ఛమైన తెల్లని వింజామరలను, ఇంద్రుడు కిరీటాన్ని, యముడు రాజదండాన్ని.. ఇలా దేవతలందరూ విశేష కానుకగా నిలిచారు. ఆ వైభోగాలతో పృథు చక్రవర్తి, ఆయన ధర్మపత్ని సింహాసనంపై రాజఠీవితో భాసిస్తున్నారు. ఇంతలో నందిమాగధులు సభలో ప్రవేశించారు. పొగడ్తలే పనిగా పెట్టుకొని పృథుచక్రవర్తిని అనేక విధాలుగా ప్రస్తుతించారు. స్థితప్రజ్ఞుడైన ఆ చక్రవర్తి ఆ స్తోత్రాలను అలకించి చిరునవ్వు నవ్వుతూ వందిమాగధుల్లారా! నాలో సద్గుణాలు ఉంటే మీరు పొగడవచ్చు. కానీ అటువంటివి ఏవీ నాలో లేవు. మీ స్తుతులకు నేను అర్హుడిని కాను. ఇకముందు నాలో సద్గుణాలు కనిపిస్తే అప్పుడు కీర్తించండి అయితే భగవంతుడైన శ్రీమహావిష్ణువు సుగుణాలు అన్ని లోకాల్లో సుప్రసిద్ధాలు. మొదట ఆయన గుణాలను గానం చేయండి. సర్వ స్తోత్రాలకు అర్హుడు ఆయనే! పైస్థానంలో ఉన్నవారు సామాన్యులే అయినప్పటికీ.. వారికి మహాత్ములు ఆపాదించి పొగుడుతారు మీలాంటి వారు కానీ లేని గుణాలను చూపించడం ఎలా అనిపిస్తుందో? ఎదుటివారి మాటలు విని ఏ వ్యక్తి అయినా తనలో లేని గొప్పతనాన్ని గుర్తించి భ్రమపడితే, గర్వపడితే, అలాంటి మందమతిని చూసి అందరూ లోలోన నవ్వుకుంటారు. ఆ విధంగా అభాసుపాలవుతారు ఎప్పుడు కూడా నిర్మల మనసుతో ఉంటారు. అందరి పట్ల అభిమానం చూపిస్తారు. ఉదాత్తచిత్తులైన వారు ఆత్మస్తుతి, పరనింద దోషమని గుర్తించి వాటికి దూరంగా ఉంటారు. ఈ రెండు భగవంతుణ్ణి మనకు దూరం చేస్తుంది అంటూ వివరించాడు. శ్రీమద్భాగవతంలో సాక్షాత్తు పరమాత్ముడు పృథుచక్రవర్తి రూపంలో పలికిన హితవచనాలు ఇవి. □

ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

14-12-TERA PAGE 8.qxd:14-12-TERA PAGE 8.qxd 1/1/02 6:38 AM Page 1



# 'సంక్రాంతికి వస్తున్నాం' స్పెషల్ పోస్టర్ రిలీజ్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. విక్టరీ వెంకటేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ మేకర్స్ మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వెంకటేష్ డైనమిక్ అండ్ స్టైలిష్ అవతార్‌లో కనిపించిన ఈ బ్రాండ్ న్యూ పోస్టర్ అదిరిపోయింది. వెంకటేష్ బర్త్ డే సందర్భంగా రేపు సంక్రాంతికి వస్తున్నాం సెకండ్ సింగిల్ ప్రోమోని అభిమానులకు కానుకగా ఇవ్వబోతోంది టీం. ఈ చిత్రం ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో
డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్
ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ,
యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా
పీఆర్వో: వంశీ శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా
మార్కెటింగ్: నాని.

# 'సంబరాల ఏటిగట్టు' కార్నేజ్ లాంచ్ ఈవెంట్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18లో కంప్లీట్ న్యూ, యాక్షన్‌ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కార్నేజ్ టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్‌కు స్నీక్ పీక్ అందిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్నేజ్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రానికి ఎస్‌వైజి (సంబరాల ఏటిగట్టు) అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్‌ని కార్నేజ్ వీడియో ద్వారా రివిల్ చేశారు. ఇది శక్తివంతమైన, విభిన్నమైన వాయిస్ ఓవర్స్‌తో ఓపెన్ అయ్యింది. పవర్ ఫుల్ వాయిస్ సాయిదుర్గ తేజ్ మ్యాసీవ్ ఇంట్రడక్షన్‌కి స్టేజ్‌ని సెట్ చేసింది. ఒక అద్భుతమైన సీక్వెన్స్‌లో అతను రక్తం కారుతున్న తన వీపులో ఉన్న కత్తిని తీసి శత్రువులని ఊచకోత కోశారు. టీజర్ ఎస్‌డిటి పవర్ ఫుల్ డైలాగ్‌తో ముగుస్తుంది, అతని ఫెరోషియస్, లార్జర్ దెన్ లైఫ్ క్యారెక్టర్ పై మరింత ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ఈ పాత్ర కోసం ఎస్‌డిటి ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. ఇది ఒక వారియర్ లాంటి ఫిజిక్‌ని సాధించడానికి అతని అంకితభావం, కృషిని సూచిస్తోంది. రాయలసీమ యాసలో డైలాగ్స్ క్యారెక్టర్ కి మరింత కంప్లీట్ నెస్‌ని తీసుకొచ్చాయి. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో ఎస్‌డిటి పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. డైలాగ్‌లు పవర్ ఫుల్‌గా వున్నాయి. ప్రతి ఫ్రేమ్ ప్రొడక్షన్ గ్రేట్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామి బ్రెత్ టేకింగ్ విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో వున్నాయి. సంగీత దర్శకుడు బి అజ నీష్ లోక్‌నాథ్ పల్సటింగ్ స్కోర్ కథనాన్ని సరికొత్త స్థాయికి తీసుకువెళ తుంది. నవీన్ కట్స్ ఎడిటింగ్ క్రిస్ప్‌గా ఉంది. కార్నేజ్ వీడియో ఎస్‌వైజి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తూ సినిమా పైభారీ అంచనాలని పెంచింది. ఈ చిత్రం పాన్ ఇండియా సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. కార్నేజ్ లాంచ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వేదికపై ఉన్న డైరెక్టర్స్, యాక్టర్స్, ప్రొడ్యూసర్స్‌కి, అలాగే మేము ఎంతగానో గుండెల్లో పెట్టుకొని ప్రేమించే మా అభిమానులందరికీ పేరుపేరునా నమస్కారం. ముందుగా తేజ్‌కి కంగ్రాచ్యు లేషన్స్. ఒక ఫైటర్ లా ఈ టెన్ ఇయర్స్‌ని పూర్తి చేశాడు. ఇది బ్యూటిఫుల్ జర్నీ. తను ప్రతి క్యారెక్టర్‌కి తపన పడతాడు. కష్టపడతాడు. మీ అందరి సపోర్ట్ వల్లే తను ఇక్కడ ఉన్నాడు. తేజు ఈరోజు ఇక్కడ ఎలా నిలిచి ఉండటానికి కారణం అభిమానుల బ్లెస్సింగ్స్. ఇది తనకి పునర్జన్మ. ఈ జన్మ అభిమానులే ఇచ్చారు. ఆ సమయాన్ని మళ్లీ గుర్తు చేసుకోవాలని నాకు లేదు. కానీ ఆ మూడు నెలలు మాకు చాలా కష్టమైన సమయం. అంత పెద్ద యాక్సిడెంట్ తర్వాత తేజు మళ్లీ ఇక్కడ నిల్చున్నాడు అంటే తిను మా తేజ్ కాదు మీ తేజు. మీ అందరికీ తేజ్ తరపున, మా విజయ అక్క తరపున పేరుపేరునా ధన్యవాదాలు. ఇది తేజుకి 18 ఫిల్మ్. సంబరాల ఏటిగట్టు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు. ఔట్ స్టాండింగ్ విజువల్స్. రోహిత్ గారికి ప్రత్యేకంగా థాంక్స్ చెప్తున్నాను. తను ఫస్ట్ సినిమా చేస్తున్నట్టుగా లేదు. చాలా అద్భుతంగా ఉంది. తేజ్ మీద ఇంత పెద్ద బడ్జెట్ పెడుతున్నందుకు నిర్మాతలు నిరంజన్, చైతన్యకి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది సినిమా పట్ల వారికి ఉన్న ప్యాషన్‌ని తెలియజేస్తుంది. ఐశ్వర్యకి, ఈ సినిమాలో పని చేస్తున్న టెక్నీషియన్స్‌కి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది ఇది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తేజు ప్రేమ చాలా బండ ప్రేమ. ఒక్కసారి పట్టుకుంటే ఊపిరి కూడా ఆడదు. అంత గట్టిగా ప్రేమిస్తాడు. ఈ సినిమాతో చాలా పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి మంచి న్యూస్ కూడా వినిపించాలని కోరుకుంటున్నాను.



# 'పుష్ప-2' ప్రెస్‌మీట్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప 2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియా లో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు.. నాలుగవ రోజు.. ఐదవ రోజు.. ఆరవ రోజు, ఏడవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ఆరు రోజుల్లో రూ.1000 కోట్లు వసూలు ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1000 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. తాజాగా ఈ చిత్రం థాంక్యూ ఇండియా ప్రెస్‌మీట్ ఢీల్లీలో జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అల్లు అర్జున్ మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారతీయులందరికి నా కృతజ్ఞతలు. ముఖ్యంగా అన్ని రాష్ట్రాల ప్రజలకు నా థాంక్స్. భారతీయులందరూ ఈ సినిమాను ఆదరిస్తున్నారు. గ్లోబల్‌గా ఉన్న సినీ ప్రేమికులందరూ ఇండియా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇది నా విక్టరీ కాదు. ఇండియా విక్టరీ. ఒక సినిమాను అన్ని రాష్ట్రాల ప్రజలు సెలబ్రేట్ చేశాయి. ఇదనే నా దేశం గొప్పతనం. ఇక ఈ సినిమాను ఆదరిస్తున్న అన్నిరాష్ట్రాల సినీ పరిశ్రమలకు, అక్కడికి సినీ ప్రముఖులకు, ప్రభుత్వాలకు, పోలీసులకు, మీడియా వాళ్లకు నా థాంక్స్. ముఖ్యంగా పుష్ప 2 సినిమాను మరింత ప్రేమతో, అత్యధిక వసూళ్లతో ఆదరిస్తున్న హిందీ సినీ ప్రేక్షకులకు నా మనస్ఫూర్తిగా థాంక్స్, ఇక ఈ సినిమా సక్సెస్‌కు ప్రధాన కారణం.. ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న దర్శకుడు బండ్రెడ్డి సుకుమార్‌దే. ఆయన విజన్, ఆయన కష్టానికి ప్రతిఫలం ఈ చిత్రం. ఇక ఈ చిత్రం రూ.1000 కోట్లు కలెక్ట్ చేయడం, భవిష్యత్‌లో మరింత వసూళ్లు సాధించడం ఒకెత్తు అయితే నంబర్స్ అనేవి వాళ్ల ప్రేమకు నిదర్శనం.




# యష్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 'మర్దానీ3'

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం మర్దానీ. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్ ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. నేటికి మర్దానీ2 రిలీజ్ యానివర్సరీ సందర్భంగా మర్దానీ3కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్‌ఫిల్మ్స్ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో నటించారు. రాణి ముఖర్జీ గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న మర్దానీ ఫ్రాంచైజీలను ప్రేక్షకులకు ఎంతో గొప్పగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాణి ముఖర్జీ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుంచి మర్దానీ3 చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించబోతున్నామని తెలియజేయటానికి ఎంతో సంతోషంగాఉంది. పోలీస్ డ్రెస్ వేసుకుని ఓ అద్భుతమైన పాత్రను చేయటం నాకెప్పుడూ ప్రత్యేకమనే చెప్పాలి. ఈ పాత్రను చేయటం ద్వారా మీ నుంచి నాకు అపరిమితమైన ప్రేమాభిమానాలు లభించాయి. మర్దానీ3 సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎంతో గర్వంగా ఉంది. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూ, డ్యూటీలో ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని ధైర్యవంతులైన పోలీస్ ఆఫీసర్స్‌కి ఈ సినిమా అంకితం. గత ఫ్రాంచైజీలను మించేలా మర్దానీ3లో గూజ్ బమ్స్ తెప్పించే గొప్ప సన్నివేశాలున్నాయి అన్నారు.మర్దానీ గత ఫ్రాంచైజీలు ఎంతో పెద్దహిట్స్‌గా నిలిచాయో అందరికీ తెలిసిందే. వాటిని మించేలా స్క్రిప్ట్ ఉండాలని వెయిట్ చేసి మర్దానీ3ని స్టార్ట్ చేస్తున్నాం. అది మా బాధ్యత. ఈ ఫ్రాంచైజీపై అంచనాలుంటాయి. వాటిని అందుకునేలా సినిమా ఉండాలి. అలాగే డార్క్, ప్రేక్షకులు ఆశ్చర్యపోయే అంశాలతో మర్దానీ ఉంటుంది. నాకు ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఆడియెన్స్ కూడా సినిమాను థియేటర్స్‌లో చూసి అంతే ఎగ్జయిట్‌మెంట్ ఫీల్ అవుతారని భావిస్తున్నాను. మర్దానీ3 కోసం ఆదిత్య చోప్రా రెండు ప్రతిభావంతులైన టీమ్స్‌ను ఒక్కటిగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అవే డైరెక్షన్ టీమ్, రైటింగ్‌టీమ్. ఈ ఫ్రాంచైజీ వారసత్వాన్ని వీరు ముందుకు తీసుకెళతారని ఆయన భావిస్తున్నారు. రైల్వే మెన్ ఫేమ్ ఆయుష్ గుప్తా మర్దానీ3 స్క్రిప్ట్‌ను అందించారు. రైల్వే మెన్‌తో పరిచయం అయిన ఆయుష్.. స్క్రీన్ ప్లే, స్టోరీ రైటింగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాకు ఘన విజయాన్ని దక్కించుకుంది. ఇండియాలో బెస్ట్ సిరీస్‌గా ఇది పేరు తెచ్చుకుంది. యష్ రాజ్ ఫిల్మ్స్‌కు సంబంధించిన అభిరాజ్ మినవాలా, మర్దానీ3 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బ్యాండ్ బాజా భారత్, గూండే, సుల్తాన్, జబ్ తక్ హై జాన్, టైగర్3 చిత్రాలకు అభిరాజ్ అసిస్టెంట్‌గా వర్క్ చేశారు. ప్రస్తుతం ఇదే బ్యానర్‌లో రూపొందుతోన్న వార్2 చిత్రానికి ఆయన అసోసియేట్ డైరెక్టర్‌గానూ వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు మర్దానీ3ని తెరకెక్కించబోతున్నారు.



# 'డ్రింకర్ సాయి' లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈచిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు.. లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే, లక్ష్మీ ్మ వైన్సు, దుర్గ వైన్సు, సాయి బాబ వైన్సు, శ్రీనివాస వైన్సు, బాలాజీ వైన్సు, భార్గవి వైన్సు, శ్రీకృష్ణ వైన్సు, శివగణేశ వైన్సు, దేవుళ్లే చెబుతుంటే వెల్‌కమ్సు, మీరెందుకు పెడతారు టోల్ గేట్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..స్వర్గానికి మనకు లింక్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..మన బాడీకి పెట్రోల్ బంక్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..కనిపెట్టిన వాడికి థ్యాంక్సు.. అంటూ సాగుతుందీ పాట. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్ రాజు వైజాగ్,
వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్
ఆర్ట్: లావణ్య వేములపల్లి
కొరియోగ్రఫీ: భాను, మోయిన్
డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి
ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్
లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ ్మ మురారి
మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).



# 'హరికథ' స్ట్రీమింగ్

సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ హరికథ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొచ్చింది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. హరికథ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ హరికథ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మైథాలజీ టచ్‌తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన హరికథ వెబ్ సిరీస్‌లో వైవిధ్యమైన కథా కథనాలు, యాక్షన్ ఎపిసోడ్స్, సీజీ వర్క్, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్ వంటి మెయిన్ లీడ్ యాక్టర్స్ ఫర్ ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తున్నాయి. హాట్ స్టార్‌కు మరో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్‌ను అందిస్తూ హరికథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నటీనటులు:దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిఖీ, డీవోపీ: విజయ్ ఉలగనాథ్, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, రైటర్: సురేష్ జై, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: రామ్మోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ చౌదరి కొల్లి, శశికిరణ్ నారాయణ, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్: వివేక్ కూఛిబొట్ల, ప్రొడ్యూసర్: టీజీ విశ్వప్రసాద్. డైరెక్షన్: మ్యాగీ.



# ఫ్యామిలీ ఎమోషనల్ మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథ ఎప్పుడు విన్నారు? ఈ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

ఇట్లు మారేడుమిల్లి సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు బచ్చలపల్లి కథ విన్నాను. కథ వినగానే బాడీలో ఒక ఎనర్జీ క్రియేట్ అయింది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా. నా మైండ్‌లో ఈ కథ ఉండిపోయింది. ఎక్కడికి వెళ్లినా ఈ కథే గుర్తుకొచ్చేది. నరేస్‌కి కథ చాలా నచ్చింది. అయితే అప్పటికి నరేష్ వేరే సినిమాలు కమిట్ అవ్వడం వల్ల ఆయన కోసం రెండేళ్లు వెయిట్ చేసి ఈ సినిమా చేశాం. బచ్చలమల్లి క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ.

**ఇది రియల్ లైఫ్ స్టోరీనా?**

మా డైరెక్టర్‌ది తుని. అదే ఊర్లో బచ్చలపల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది ఫిక్షనల్ స్టోరీ.

**బచ్చలపల్లి ఎలాంటి క?**


లైఫ్‌లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో బచ్చలపల్లి చూపించాం. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్ ఇది. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు.

**మీ సినిమాలన్నిటికీ చాలా మంచి పేరు వచ్చింది. కథల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

నేనొక ఆడియన్‌గానే కథ వింటాను. ఫస్ట్ అఫ్ ఎక్సయిట్ చేస్తేనే సెకండ్ హాఫ్ వింటాను. ఒకే తరహాలో కాకుండా డిఫరెంట్ డిఫరెంట్ సబ్జెక్టులు చేయాలని భావిస్తాను. నా సినిమాలు మీరు గమనిస్తే ఒక దానికి ఒకటి పోలిక లేకుండా అన్ని డిఫరెంట్ జోనర్స్ లో ఉంటాయి.

**విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?**

ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా చేశారు. ఆర్‌ఆర్‌తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. డిఓపి రిచర్డ్ ఎం నాథన్ కూడా చాలా అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించారు.





# వణికించే పేస్ బౌలర్లు


బుమ్రా


రబడా


హార్షల్


దీపక్ చాహార్

## టైటిల్‌పైనే ఫ్రాంచైజీల లుక్
## ఐపిఎల్ కోసం పేస్ బౌలింగ్ బలోపేతం

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 టైటిల్ సాధించే దిశగా ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పేస్ బౌలింగ్‌పైనే దృష్టిసారించాయి. 2025 సీజన్‌కు సిద్ధమైన జట్లు తమ బలహీనతలను తగ్గించుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయి. అయితే, కొన్ని జట్లు ప్రత్యేకంగా పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో సఫలమయ్యాయి. పేస్ బౌలర్లు భాగస్వామ్యాలను విడదీయడం, డెత్ ఓవర్లలో నియంత్రణను కల్పించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ కారణంగా పేస్ అటాక్ పటిష్ఠత ఐపీఎల్ విజయానికి ఎంతో కీలకం కానుంది. ఐపీఎల్-2025 సీజన్‌కు గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను గణనీయంగా బలోపేతం చేశాయి. గుజరాత్ సిరాజ్, రబడా, కృష్ణలతో ముందడుగు వేసింది. ముంబై, బుమ్రా, బౌల్ట్, చాహార్‌లతో పటిష్ఠతను అందుకుంది. హైదరాబాద్ కమిన్స్, షమీ, హార్షల్‌లతో తమ దాడిని సమతుల్యంగా ఉంచింది. వచ్చే ఐపీఎల్ టోర్నమెంట్‌లో వీరి ప్రదర్శన కీలకంగా మారనుంది. గుజరాత్ ఈ సీజన్‌లో పేస్ విభాగాన్ని గణనీయంగా మెరుగు పరిచింది. గత సీజన్‌లో వారి పేస్ బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపించగా, ఈసారి మహ్మద్ సిరాజ్, కగిసో రబడా, ప్రసిద్ధ్ కృష్ణల చేరికతో దాన్ని బలపరిచింది. అదనంగా గెరాల్డ్ కోయెట్జీ, ఇషాంత్ శర్మ, అర్షద్ ఖాన్‌లను బ్యాకప్‌లుగా తీసుకుని మరింత దృఢంగా కనిపిస్తోంది. సిరాజ్, రబడా పవర్‌ప్లేలో ముమ్మర దాడిని ప్రారంభిస్తే, కృష్ణ మద్దతుగా నిలుస్తారు. డెత్ ఓవర్లలో కూడా ఈత్రయం బాగా రాణించగలదు, అందువల్ల గుజరాత్ పేస్ దాడి సమతుల్యంగా ఉంటుంది. అలాగే గతంలో జస్ప్రీత్ బుమ్రాపై ఎక్కువగా ఆధారపడ్డ ముంబై, ఈసారి ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహార్‌లను జట్టులో చేర్చింది.

హార్దిక్ పాండ్యా కూడా పేస్ విభాగానికి సమతుల్యతను అందించి, బలాన్ని పెంచాడు. రీస్ టోప్లీ, లిజాద్ విలియమ్స్ వంటి బ్యాకప్‌లతో జట్టు మరింత పటిష్ఠంగా ఉంది. బుమ్రా, బౌల్ట్, చాహార్ పవర్‌ప్లేలో అద్భుతంగా రాణించగలరు, ఇక డెత్ ఓవర్లలోకూడా వారి ప్రదర్శన విశ్వసనీయంగా ఉంటుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ఐపిఎల్‌లో బౌలింగ్ ఎటాక్ అనగానే గుర్తొచ్చే మొదటి పేరు హైదరాబాద్. ఈ సీజన్‌లో దూకుడు బ్యాటింగ్ లైనప్‌తో పాటు గట్టి పేస్ అటాక్‌ను రూపొందించింది. పాట్ కమిన్స్‌ను నిలుపుకుని, మహ్మద్ షమీ, హార్షల్ పటేల్‌లను జట్టులో చేర్చింది. షమీ, కమ్మిన్స్ పవర్‌ప్లేలో కీలక పాత్ర పోషిస్తే, డెత్ ఓవర్లలో హార్షల్ పటేల్ కీలకంగా వ్యవహరిస్తారు. షమీ, హార్షల్ ఇద్దరూ గతంలో పర్పుల్ క్యాప్ విజేతలు కావడం, జట్టుకు గొప్ప అనుభవాన్ని తెచ్చిపెట్టింది.

బ్రైడాన్ కార్సే, జయదేవ్ ఉనద్కట్, సిమర్‌జీత్ సింగ్ వంటి బ్యాకప్‌లతో సన్‌రైజర్స్ పేస్ అటాక్ మరింత బలంగా కనిపిస్తోంది. ఈ మూడు జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను పటిష్ఠం చేయడం ద్వారా ఐపీఎల్ 2025లో విజయవంతమైన ప్రదర్శన కోసం సిద్ధంగా ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఈజట్ల పేస్ బౌలింగ్ ఎలా ప్రభావం చూపుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.



## జూనియర్ మహిళల ఆసియా కప్
# భారత్ జట్టు ఖరారు
### తెలంగాణ, ఆంధ్ర అమ్మాయిలకు చోటు
### 15న తొలి పోరులో పాకిస్థాన్‌తో ఢీ

**న్యూ ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్‌లో పాల్గొననున్న భారత అండర్-19 జట్టును ఖరారు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. కౌలాలంపూర్ వేదికగా ఈ నెల 15 నుంచి 22 వరకు జూనియర్ మహిళల ఆసియా కప్ జరగనుంది. ఈ జట్టులో తెలంగాణకు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతి, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి షబ్నమ్ చోటు దక్కించుకున్నారు. సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. నికీప్రసాద్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా, తసనికా చాల్కె వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న త్రిషతో పాటు మహిళల ఐపిఎల్లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షబ్నమ్ ఇందులో చోటు దక్కించుకున్నారు. కాగా బంగ్లాదేశ్, శ్రీలంక, మలేసియా గ్రూప్-బిలో ఉన్నాయి. టోర్నీ ఆరంభ పోరులో ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత జట్టు తలపడుతుంది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన రెండేసి జట్లు సూపర్-4కు అర్హత సాధించనున్నాయి. అందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ నెల 22 జరగనున్న ఫైనల్లో తలపడనున్నాయి. ఇక భారత జట్టులో నికీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కె (వైస్ కెపెన్ట్), గొంగడి త్రిష, కమలిని, భావిక అహిరె, ఈశ్వరి అవాసరె, మిథిలా వినోద్, జోషిత, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, అనందిత కిషోర్, షబ్నమ్, నందన. స్టాండ్‌బైలుగా హర్లీగాలా, హ్యాపీ కుమారి, గగులోత్ కావ్యశ్రీ, గాయత్రి ఉన్నారు.



## గెలిచి నిలిచిన గాయత్రి-ట్రెసా జోడీ

**న్యూ ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి విజయం నమోదు చేసుకుంది. మొదటిసారి ఈ టోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట తొలి లీగ్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ జోడీ చేతిలో ఓడినా, రెండో మ్యాచ్‌లో తిరిగి పుంజుకుంది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన పోరులో గాయత్రి-ట్రెసా ట్రె ద్వయం 21-19, 21-19తో ప్రపంచ ఆరో ర్యాంకర్, మలేసియాకు చెందిన పియర్లీటాన్-థీనా మరళీధరన్ జంటపై గెలుపొందిందింది. 46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో మలేసియా జోడీ ఒకదశలో వరుసగా 6 పాయింట్లు సాధించి ఆధిక్యం కనపర్చే ప్రయత్నం చేయగా, భారత్ జంట కీలక సమయాల్లో విజృంభించి గేమును సొంతం చేసుకుంది. అలాగే రెండో గేమ్‌లోనూ ఆధిక్యం చేతులు మారుతూ సాగినా, చివరకు గాయత్రి-ట్రెసా జంటనే విజయం వరించింది

## ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ ఓటమి



### 27-33 తేడాతో దబంగ్ ఢిల్లీ గెలుపు

**న్యూ ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో మరో పరాజయం చేరింది. పూణేలో జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 27-33 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. టైటాన్స్ తరఫున విజయ్ మలిక్ 10 పాయింట్లు, ఆశిష్ నర్వాల్ 8 పాయింట్లు సాధించారు. దబంగ్ ఢిల్లీ తరఫున స్టార్ రెయిడర్ నవీన్ కుమార్ 11 పాయింట్లతో రాణించగా, ఆశు మలిక్ 9 పాయింట్లతో అతడికి సహకరించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లోన ఢిల్లీ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, టైటాన్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించింది.

అయితే టైటాన్స్ రెండుసార్లు ఆలౌటై ప్రత్యర్థికి 4 పాయింట్లు సమర్పించుకోగా ఢిల్లీ జట్టు ఒకేసారి ఆలౌటైంది. తాజా సీజన్లో 19 మ్యాచ్ ఆడిన టైటాన్స్ 10 విజయాలు, 9 పరాజయాలతో 55 పాయింట్లు ఖాతా లో వేసుకొని ఆరో స్థానంలో నిలిచింది. ఇక దబంగ్ ఢిల్లీ 18 మ్యాచ్‌లు ఆడగా, 9 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో 61 పాయింట్లు సాధించి రెండో స్థానానికి ఎగబాకింది.

కాగా యూపీయోధాస్, బెంగాల్ వారియర్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 31-31 పాయింట్లతో టైగా ముగిసింది. యూపీ యోధాస్ తరఫున గగన్ గౌడ 11 పాయింట్లతో రాణించగా, బెంగాల్ వారియర్స్ తరఫున ప్రణయ్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. పాయింట్ల పట్టికలో యూపీ యోధాస్ 59 పాయింట్లుతో నాలుగో స్థానానికి చేరగా, బెంగాల్ వారియర్స్ 40 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది.

## జనవరిలో ఐఎస్‌పిఎల్ సీజన్ 2
### వేలంలో 20.50 లక్షలతో అభిషేక్ ముంబై సొంతం



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పిఎల్)-2025, రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది. వచ్చే జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జరిగే టోర్నీ కోసం ముంబైలో ఆటగాళ్ల వేలంపాట నిర్వహించారు. ఇందులో లుధియానాకు చెందిన అభిషేక్ కుమార్ దాల్హోర్‌ను రికార్డు స్థాయిలో 20.50 లక్షల రూపాయలకు ముంబై మాజీ జట్టు సొంతం చేసుకుంది. లీగ్‌కు ఎంపికైన అతి పిన్న వయసు (15 ఏండ్లు) ప్లేయర్‌గా శ్రీనగర్‌కు చెందిన షరిక్ యాసిర్ నిలిచాడు. దేశంలోని 55 నగరాల నుంచి దాదాపు 30 లక్షలకు పైగా ప్లేయర్లు దరఖాస్తు చేసుకోగా, 350 మందికి వేలంలో అవవకాశం లభించింది. ఇందులో నుంచి 96 మంది ప్లేయర్లను ఆయా ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రముఖ సినీ నటుడు రామ్‌చరణ్ యాజ మాన్యంలో ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ పోటీపడుతున్నది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.